ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 44 సంచిక : 7 అభివృద్ధి మాసపత్రిక మే 2016 ₹ 22

## దివ్యాంగులు

ప్రత్యేక వ్యాసం

**జాతీయ విద్యా విధానం ప్రత్యేక అవసరార్థులకు తగినదేనా?**

ఇందుమతి రావు

**దివ్యాంగులకు ఉపాధి, నైపుణ్య అవకాశాలు**

శాంతి రాఘవన్

**వైకల్యం గల వ్యక్తులకు ఆర్థిక భాగస్వామ్యం**

పి.సి.దాస్

**ప్రత్యేక అవసరార్థులకు సామాజిక హోదా - వ్యూహాలు**

డాక్టర్ సంధ్యా లిమాయే



విశిష్ట వ్యాసం

**సంక్షేమంకన్నా సౌకర్యం ముఖ్యం**

శివానీ గుప్తా



## ఉడాన్ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యం

జమ్మూ-కాశ్మీర్‌లోని యువతను జాతీయ జనజీవన స్రవంతిలోకి తేవడానికి జాతీయ సమైక్యతా లక్ష్యంతో రూపొందించిన కార్యక్రమం ఉడాన్. నిజానికి 2015-16తో పూర్తవ్వాల్సిన ఈ కార్యక్రమాన్ని, 2019-20 వరకూ ప్రత్యేక పరిశ్రమ హోదానిస్తూ పొడిగించారు. ఈ కార్యక్రమం ఆ రాష్ట్ర యువతకు నైపుణ్యాన్ని వృద్ధిపరచి మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిచడమే కాక, ఉగ్రవాద కార్యకలాపాలనుండి దృష్టి మళ్ళేటట్లు కృషిచేస్తుంది. ఈ కార్యక్రమంలో ఇంతవరకూ 67 పేరొందిన వాణిజ్య సంస్థలు పాల్గొని, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో చిల్లర వర్తకం, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, సమాచార-సాంకేతిక పరిజ్ఞానం, అతిథ్యం, ప్రాథమీక సౌకర్యాలు వంటి శాలలో శిక్షణ నిస్తున్నారు. ఇంతవరకూ, 15 వేలమంది శిక్షణకోసం చేరగా, 8700 మంది విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. వారిలో 6,838 మందికి ఉపాధి లభించింది. కాగా, ఈ కార్యక్రమంలో 40 వేలమంది స్నాతక, స్నాతకోత్తర, మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులను చేసినవారికి 2019-20 నాటికి తగిన శిక్షణ, నైపుణ్యాలను అందచేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ప్రపంచస్థాయి నైపుణ్య ప్రమాణాలు:

భారతీయ ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి, ఇటీవల కేంద్రం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను రూపొందించింది. ఈ ప్రమాణాలలో 82 అంశాలను బ్రిటన్ ప్రామాణికంగా తీసుకున్నది. గల్ఫ్ సహకార సంస్థ (Gulf Co-operation Council) ఈ బ్రిటీష్ ప్రమాణాలను గుర్తిస్తుంది. దీనితో మన శిక్షణ పొందిన కార్మికులకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు మరింత మెరుగౌతాయి.

■

మే 2016 సంపుటి : 44 సంచిక : 7

ISSN : 0971-8729

# యోజన

ముఖ్య సంపాదకులు : దీపికా కచ్చల్
వరిష్ఠ సంపాదకుడు : విజయకుమార్ వేదగిరి
సంపాదకుడు : మహమ్మద్ సిరాజుద్దీన్

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా

e-mail : yojana_telugu@yahoo.co.in
e-mail : yojana.telugu@nic.in

*ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...


1. జాతీయ విద్యా విధానం ప్రత్యేక అవసరార్థులకు తగినదేనా? – ఇందుమతి రావు 5
2. అసహాయత–భిన్న సామర్థ్యాలు – అర్చన సింగ్ 8
3. దివ్యాంగులకు ఉపాధి, నైపుణ్య అవకాశాలు – శాంతిరాఘవన్ 11
4. దివ్యాంగులకు అందుబాటులో రవాణా సౌకర్యం – డాక్టర్ దేవర్షి చౌరాసియా 13
5. వైకల్యం గల వ్యక్తులకు ఆర్థిక భాగస్వామ్యం – పి.సి.దాస్ 16
6. ప్రత్యేక అవసరార్థులకు సామాజిక హోదా – వ్యూహాలు – డాక్టర్ సంధ్యా లిమాయే 19
7. సంక్షేమంకన్నా సౌకర్యం ముఖ్యం – శివానీ గుప్తా 21
8. ఎక్కడా పొగ త్రాగరాదు! – నాగశశాంక, 24
9. విజ్ఞాన విపంచి – ప్రాతూరి పోతయ్య శర్మ 26
10. దర్పణం 29
11. దీనత్వం నుండి ధీరత్వానికి – దత్తాత్రేయ 31
12. సుగమ్యం అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి బాట – డా॥ గౌరవ్ రహేజా, 34
13. సాంకేతిక పరిజ్ఞానంతో వైకల్యం నుంచి వెలుగు పథంలోకి – అమిత్ సింగ్ 37
14. 'సహిత విద్య'తో దివ్యాంగ పిల్లల జీవితాల్లో వెలుగులు – షేక్ మహమ్మద్ షరీఫ్ 41
15. కిశోరబాలల ఆరోగ్యం – డా. సుష్మా దురేజా 43
16. అభివృద్ధికి సోపానాలు: హెచ్ఐవీ కార్యక్రమం నుంచి కొన్ని పాఠాలు – అల్కా నారంగ్, ఎంజెలా చౌదరి 47
17. మీకు తెలుసా? 50


**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

### యోజన (తెలుగు) చందా వివరాలు

**1 సంవత్సరానికి - రూ. 230/- 2 సంవత్సరాలకు - రూ. 430/- 3 సంవత్సరాలకు - రూ. 610/-**

**మరిన్ని వివరాల కోసం : 040-27546312 /13 / 14 ఈ ఫోన్ నంబర్లకు సంప్రదించండి.**

**చందాను Bharatkosh.gov.in సైట్‌లో Publications Division లింకును క్లిక్ చేసి ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు :**

ఎడిటర్, **యోజన (తెలుగు),** 205, 2వ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.


యోజన ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరిచిన భావాలు ఆయా రచయితలవే, వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు, వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం / సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు.

ISSN : 0971-8729

# యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం:




### బంధనాలు తెంచుకుంటూ...

ప్రముఖ శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్ స్టీన్‌కు విషయగ్రహణలోపం ఉండేది. అంటే learning disability అన్నమాట! కానీ ఆయన రూపొందించిన సాపేక్ష సిద్ధాంతం మనందరికీ, ప్రపంచాన్ని చూసే సరైనదృక్కోణాన్ని నేర్పింది. అదేవిధంగా, థామస్ అల్వా ఎడిసన్‌కు వినికిడి లోపం. అయినప్పటికీ, ఆయన కనుగొన్న విద్యుత్తే నేటి ఆధునిక అభివృద్ధికి కీలకం. అలాగే, లూయిస్ బ్రైలీ, పుట్టుకతో అంధుడు. కానీ, కోట్లాదిమంది అంధులు చదవటం, రాయడం నేర్చుకోవడం ఆయన పుణ్యమే! వీరందరూ కూడ, శారీరక వైకల్యాన్ని కాదు, మనం చూడాల్సింది మానసిక సామర్థ్యాన్ని అని నిరూపించారు. కొంతకాలం క్రితం వరకూ, శారీరక, మానసిక వైకల్యాన్ని, ఆ వ్యక్తికీ, అతని కుటుంబానికీ కూడ శాపంగా పరిగణించేవారు. క్రితం జన్మలో చేసిన పాపాలకు దేవుడు విధించిన శిక్ష అని భావించేవారు. ఆధునిక విజ్ఞానం ఈ దురభిప్రాయాన్ని తొలగించడానికి తోడ్పడింది. నేడు అంగవైకల్యం అనేది, ఒక నివారించదగ్గ లోపం మాత్రమే! వికలాంగులంటే సమాజంలో వేరుగా ఉండాల్సిన పనిలేదు. ఈ వైకల్యాలను అధిగమించేందుకు, శాస్త్రీయ విజ్ఞానము, సృజనాత్మకత కలసి ప్రత్యామ్నాయ ఉపకరణాలను సిద్ధంచేశాయి. బ్రైలీ లిపి, జైపూర్ కాలు, వంటివి ఈ కోవలోకి వస్తాయి. మానసిక వికలాంగులకు కూడ, సమాజంలో తగిన గుర్తింపు వచ్చి, వారి ప్రతిభను నిరూపించుకోగలుగుతున్నారు. వారి ప్రత్యేక విద్యా అవసరాలపై అవగాహనకూడ నేడు ఎంతో పెరిగింది. నిజానికి నేడు వికలాంగులు, లేదా దివ్యాంగులు ప్రత్యేక స్కూళ్ళకు కాదు వెళ్ళవలసింది, అందరితో కలసి మామూలు స్కూలుకే అనే వాదనకూడ బలపడుతున్నది. వారిని సామాజిక, సాంస్కృతిక ప్రధాన స్రవంతిలోకి తేవడం ఇప్పటికీ ఒక ప్రధానాంశమే!

సమాచార-సాంకేతిక పరిజ్ఞానం దివ్యాంగులు జాతి నిర్మాణంలో చురుకుగా పాల్గొనడంలో విశేష తోడ్పాటునిచ్చింది. అవకాశాలు వారికి ఇబ్బడి, ముబ్బడిగా అందివచ్చాయి. ఇందుకు తనవంతు తోడ్పాటుగా కేంద్ర ప్రభుత్వం Accessible India కార్యక్రమాన్ని ప్రారంభించింది. దివ్యాంగులకు కూడ మిగిలిన వారితో సమంగా అవకాశాలు, సౌకర్యాల లభ్యత సమానంగా ఉండాలనేది ఈ కార్యక్రమ లక్ష్యం. దీనివల్ల వారు కూడ గౌరవనీయమైన, ఫలవంతమైన జీవనం గడపడానికి వీలవుతుంది. దివ్యాంగులకు ఉపాధిని కల్పించే సంస్థలు కూడ నేడు బాగా పెరిగాయి. మెరుగైన ప్రమాణాలు మరింత నాణ్యమైన శ్రామిక శక్తినీ, తద్వారా యజమానికి వీరిపై మరింత నమ్మకాన్నీ కల్పిస్తున్నాయి. అంతేకాదు, దివ్యాంగుల సృజనాత్మకతను మరింత మెరుగు పరచడానికి కూడ ఉపకారవేతనాలు వంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. నేడు వారు ప్రభుత్వోద్యోగాలు, వినోద రంగం, క్రీడలు వంటి ఎన్నో రంగాలలో రాణిస్తున్నారు.

ఏ వయసు వారైనా, ఏ ప్రాంతం వారైనా, ఆడైనా, మగైనా లేదా దివ్యాంగులైనా, ప్రతి జీవితానికీ ఒక లక్ష్యం, ప్రణాళిక ఉంటాయి. మనం చేయవలసిందల్లా, వారి ప్రతిభను సరిగా గుర్తించడమే! వారికొక అవకాశం ఇచ్చిచూడు, వారు మిగతా ఆరోగ్యవంతమైన వారికన్నా మెరుగని నిరూపించుకుంటారు. ఈ నిజాన్ని అంగీకరించే ధైర్యం మనకుంటే తప్పకుండా మనం సమాజంలో మార్పును చూడగలం. ■

ప్రత్యేక వ్యాసం

# జాతీయ విద్యా విధానం ప్రత్యేక అవసరార్థులకు తగినదేనా?



**జాతీయ విద్యా విధానం 2015 ద్వారా ఒక సమగ్ర నూతన విద్యా విధానం అమల్లోకి వచ్చే అవకాశం కలిగింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, దుర్భర దారిద్ర్యంలో జీవిస్తున్న పేదలు అందరూ జాతీయ విద్యా విధానం క్రిందకు వచ్చారు. ఈ నూతన విద్యా విధానం అటు దేశీయ విలువలు కలిగి ఉంటేనే అంతర్జాతీయ లక్ష్యాలను సైతం సాధించేలా రూపొందించబడింది.**

దేశంలో మానసిక వికలాంగుల శాతం 2001 నుంచి 2011 మధ్య దశాబ్ద కాలంలో 22.4 శాతం పెరిగింది. 2001 జనాభా లెక్కల ప్రకారం మానసిక వికలాంగులు మొత్తం 2.19 కోట్ల మంది ఉంటే, ఆ సంఖ్య 2011 నాటికి 2.68 కోట్లుగా పెరిగింది. ఇందులో 1.5 కోట్ల మంది పురుషులు ఉండగా, 1.18 కోట్ల మంది స్త్రీలు ఉన్నారు. కాగా ఈ వృద్ధి రేటు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. అలాగే గత దశాబ్దంలో మానసిక వికలాంగుల శాతం 48.2 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. కాగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీల్లో వీరి శాతం 2.45 శాతంగా ఉంది.

**మన స్థానం ఎక్కడ..**

దేశంలో అమలవుతున్న విద్యాహక్కుల విషయంలో మానసిక వికలాంగులకు (ప్రత్యేక అవసరాల విద్యార్థులు) అందాల్సిన ఫలాలు సుదూర లక్ష్యాలుగా ఉన్నాయి. 2011 జనాభా గణాంకాల ప్రకారం సాధారణ విద్యార్థులతో పోల్చితే ప్రత్యేక విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు అటు ప్రాథమిక ఉన్నత విద్యాలయాల్లో అందడంలేదు. ప్రత్యేక విద్యార్థులకు సంబంధించి ఎంతమంది ఉన్నత విద్య అభ్యసిస్తున్నారో గణాంకాలు సైతం లేకపోవడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లోనే సరైన గణాంకాలు లేకపోవడంతో వీరి పట్ల ప్రణాళిక రూపొందించడంలో పలు అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

1. సర్వశిక్ష అభియాన్ కింద మొత్తం 10.71 లక్షల మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను భాగస్వాములను చేశారు. (ఆధారం.. సమీకృత జిల్లా విద్యా సమాచార వ్యవస్థ 2013-14)
2. సెకండరీ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను సుమారు 2 లక్షల మందిని చేర్చారు
3. సుమారు ఒక లక్ష మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు 977 ప్రత్యేక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. (ఒక ఎన్జీవో అధ్యయనం ప్రకారం)

మరోవైపు దేశవ్యాప్తంగా 2011 జనాభా లెక్కల ప్రకారం 0-29 వయస్సు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సుమారు 1.23 కోట్ల మంది ఉన్నారు. వీరంతా విద్యకు దూరంగా ఉన్నారు. వీరిలో 53.4 లక్షల మంది మహిళలు ఉన్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం సుమారు 20 లక్షల మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు

**ఇందుమతి రావు,** దక్షిణాసియా ప్రాంతీయ సలహాదారు, సి.బి.ఆర్ నెట్‌వర్క్.
E-mail: ideasianetwork2013@gmail.com

మాత్రమే ప్రాథమిక, మాధ్యమిక విద్యారంగాల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఇప్పటికీ విద్య చేరువ కానటువంటి వారి సంఖ్యే చాలా ఉంది. వారికి విద్య నందించడం సైతం సుదూర లక్ష్యంగా కనిపిస్తోంది. ఇవే మనముందరున్న అసలైన సవాళ్లు.

దేశంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో సుమారు 20 శాతం మందికి కూడా విద్య అందడం లేదు. 2005 నుంచి విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ ఇంత పెద్ద సంఖ్యలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను విద్యకు దూరంగా నిలవడం నిజంగానే దురదృష్టకరం. భారత్ పలు అంతర్జాతీయ వేదికల్లోనూ, ఒడంబడికల్లోనూ ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల హక్కుల సంరక్షణకు కట్టుబడిఉంటామని ఒప్పందాలు చేసుకుంది. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి 2006 లో నిర్ణయించిన ప్రత్యేక అవసరాల గల వ్యక్తుల హక్కులపై భారత్ తన అంగీకారం తెలిపింది. ఇందులోని ఆర్టికల్ 24 ప్రకారం రెండు అంశాలపై భారత్ తన ఏకీ భావాన్ని ప్రకటించింది. వాటిలో ప్రధానమైనవి.

1. విద్యార్థులంతా ఒక్కటేనని, అందరితో పాటు సమానంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సైతం విద్యను అందించాలని తీర్మానించింది.
2. ఇక వీరందికీ సమ్మిళిత విద్యను అందించాలని కూడా యూఎన్ తీర్మానించింది.

భారత్‌లో నిర్బంధ విద్య అమలులో ఉంది. ప్రభుత్వం విద్యపై ఎక్కువగా దృష్టి సారించింది. ముఖ్యంగా విద్యార్థులందరికీ సమాన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగుతోంది. అయినప్పటికీ దేశంలో విద్య రంగం ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొంటూనే ఉంది. ముఖ్యంగా బాలికల విషయంలో కానీ, మౌలిక వసతుల విషయంలో విద్యారంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ సమ్మిళిత విద్యావిధానం వల్ల అందరినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి విద్యను అందించడం లాంటి లక్ష్యాలను అందుకోవడం నేటికీ అందని ద్రాక్షగానే మిగిలి ఉన్నాయి.

### జాతీయ విద్యా విధానం 2015 ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మార్పు తెస్తుందా ?

జాతీయ విద్యా విధానంతో ముఖ్యంగా సమాజంలోని అనేక వర్గాలను విద్యతో అనుసంధానింపచేసే అవకాశ కలిగింది. ఇలా విద్యలో భాగస్వామ్యం చేయడం ద్వారా మరెన్నో అసమానతల బారి నుంచి విద్యార్థులను కాపాడే వీలు కలిగింది. జాతీయ విద్యా విధానం 2015 ద్వారా ఒక సమగ్ర నూతన విద్యా విధానం అమల్లోకి వచ్చే అవకాశం కలిగింది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, దుర్భర దారిద్ర్యంలో జీవిస్తున్న పేదలు అందరూ జాతీయ విద్యా విధానం క్రిందకు వచ్చారు. ఈ నూతన విద్యా విధానం అటు దేశీయ విలువలు కలిగి ఉంటేనే అంతర్జాతీయ లక్ష్యాలను సైతం సాధించేలా రూపొందించబడింది.

### ఏ ప్రధాన కారణాలే చేత ప్రత్యేక అవసరాల గల విద్యార్థుల విద్యను ప్రధాన స్రవంతి విద్య అయిన సమ్మిళిత విద్యావిధానంలో కలపాల్సిన అవసరం ఉంది ?

1. అందరికీ విద్య నినాదం సాకారం కావాలంటే అందరితో పాటు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సైతం విద్యను అందించే ఏర్పాటు చేయాలి.
2. ఈ సమగ్ర విధానం ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యా సంబంధిత అంశాలు నేరవేరుతాయి.
3. అలాగే అందరికీ విద్యను అమలు చేయడంలో గల విధానపరమైన లోపాలతో పాటు సంస్థాగత, పాలనా పరమైన లోపాలను సరిదిద్దుకునేందుకు సమ్మిళిత విద్యా విధానంలో సాధ్యమవుతుంది.
4.. మరెన్నో గుర్తించే వీలులేని అంశాలను సైతం సమ్మిళిత విద్యా విధానం ద్వారా తెలుసుకోవచ్చు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యలోనూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ , స్త్రీల పరంగా వెనుకబాటు తనం ఉంది. అయితే ఈ విద్యావిధానం ద్వారా ఈ అసమానతలను తొలగించే వీలున్నది.
5. ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు, అలాగే ప్రధాన స్రవంతిలోని విద్యా వ్యవస్థ ఈ రెండింటి మధ్య మరెన్నో వ్యత్యాసాలు ఉండేవి. వీటి మధ్య కూడా అంతరాలను రూపుమాపేందుకు ప్రయత్నం జరిగే అవకాశం ఉంది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు విద్య అనేది రెండు మంత్రి వర్గాల బాధ్యతగా మారింది. సమ్మిళిత విద్యను అందించడం అనేది మానవవనరుల అభివృద్ధి శాఖది కాగా, ప్రత్యేక విద్య అందించడం అనేది సామాజిక న్యాయ, ఉపాధికల్పన శాఖ విభాగానికి చెందిన బాధ్యత. సరిగ్గా ఇలాంటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ విభాగాలకు కూడా సమానంగా కలిగి ఉంది.
6. గతంలో ఇలాంటి విధానం లేకపోయినప్పటికీ సమగ్ర విద్యా విధానంతో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మాత్రం విద్య లభించనుంది.
7. సమ్మిళిత విద్య ద్వారా మొత్తం విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వీలుంది. దీని ద్వారా విద్యను అభ్యసించే వారందరికీ ఈ విధానం ఇతోధికంగా సహాయపడుతుంది.
8. అలాగే ప్రత్యేక అవసరాలు గల మహిళల

పట్ల కూడా మరింత శ్రద్ధ చూపించే వీలు కలుగుతుంది. వీరి రక్షణ చర్యలు చేపట్టే వీలుంది.

### దేశంలో ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులను గుర్తించే డేటాబేస్ సర్వీస్ ఉందా ?

దీనికి సమాధానం చెప్పాలంటే మాత్రం జనాభా లెక్కల విషయం ప్రస్తావనకు వస్తుంది. అందుబాటులో ఉన్న 2001 జనాభా లెక్కల ప్రకారం ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల్లో 75 శాతం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కాగా 25 శాతం పట్టణ ప్రాంతాలకు చెందినవారు. మొత్తం జనాభాలో మానసిక వైకల్యంతో బాధపడుతున్న వారి సంఖ్య 2.13 శాతంగా ఉంది. కాగా మొత్తం దేశంలోని మొత్తం గ్రామీణ జనాభాలో మానసిక వైకల్యంతో బాధ పడుతున్న వారి సంఖ్య 2.21 శాతంగా ఉంది. అదే మొత్తం పట్టణ జనాభా లో 1.93 శాతం మానసిక వైకల్యంతో బాధపడు తున్నవారు ఉన్నారు. కాగా మొత్తం పురుషుల జనాభాలో 2.23 శాతం మందికి మానసిక వైకల్యం ఉండగా, మొత్తం స్త్రీల జనాభాలో ఈ సంఖ్య 1.87 శాతంగా ఉంది. మొత్తం ఎస్సీ జనభాలో వీరి శాతం 2.23 శాతం ఉండగా, ఎస్టీల్లో 1.92 శాతంగా ఉంది.

2001లో ప్రత్యేక అవసరాలున్నవారు 2.19 కోట్లుగా ఉంటే, ఈ సంఖ్య పదేళ్లలో 2.68 కోట్లకు చేరింది. అంటే 2.13 శాతం నుంచి 2.21 శాతానికి పెరిగింది. తాజాగా అందుబాటులో ఉన్న జనాభా లెక్కల ప్రకారం ఈ గణాంకాల్లో మార్పులు వచ్చాయి. దేశంలో మానసిక వైకల్యం కలిగిన వారి సంఖ్య పదేళ్ల వ్యవధిలో 2.19 కోట్ల నుంచి 2.68 కోట్లకు చేరింది. ఇవి రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన వివరాల ఆధారంగా పేర్కొనబడినవి.

ఇదిలా ఉంటే మొత్తం జనాభాలో స్త్రీల కన్నా పురుషులే మానసిక వైకల్యం కలిగిన వారు అత్యధికంగా ఉన్నారు. అంతేకాదు పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ భారతంలోనే మానసిక వైకల్యం కల వారు ఎక్కువగా ఉన్నారు.

2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం దేశ జనాభాలో 68శాతం ప్రజలు గ్రామీణ భారతంలోనే జీవిస్తున్నారు. కాగా మొత్తం జనాభాలో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఈ వైకల్యం ఉన్న వారి సంఖ్య అధికంగా ఉంది. జనాభా లెక్కల ప్రకారం ప్రత్యేక అవసరాలు గల వ్యక్తుల్లో అక్షరాస్యత చాలా తక్కువగా ఉంది. ముఖ్యంగా 51 శాతానికి పైగా ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులు నిరక్షరాస్యులు. వీరిలో 26 శాతం మంది ప్రాథమిక విద్యతో పరిచయం ఉంటే, 6శాతం మంది మాధ్యమిక, 13 శాతం మంది సెకండరీ గ్రేడ్ వరకు చదివినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

మనదేశంలో బుద్ధి మాంద్యత గలవారి డేటాను సమీకరించడానికి ప్రత్యేక పద్ధతులను పాటించే వ్యవస్థ కావాల్సి ఉంది. అప్పుడే వారి పట్ల అనుసరించాల్సిన విధానాలపై ఒక అంచనా వేయవచ్చు. అలాగే ఫలానా వైకల్యంతో పాటు వారి సాంఘిక, భౌగోళిక స్థితిగతులను కూడా మనం అంచనా వేస్తే ప్రయోజనం ఉంటుంది. తద్వారా వారి అవసరాలకు అనుగుణంగా విద్య, ఉపాధి మార్గాలను వెతకవచ్చు.

దేశ వ్యాప్తంగా ఇలాంటి బుద్ధి మాంద్యత గలవారిని ఖచ్చితంగా సమీప పాఠశాలలో కానీ అంగన్‌వాడీ కేంద్రంలో కానీ వారి వివరాలను నమోదు చేయించేలా వ్యవస్థను నెలకొల్పాలి. ప్రతీ గ్రామంలోనూ ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులను గుర్తించే వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా వార్డు స్థాయి నుంచి సైతం వీరిని గుర్తించి సరైన గణాంకాలు నమోదు చేస్తేనే వీరి పట్ల సరైన సంరక్షణ ఇవ్వగలము.

### ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులను గుర్తించడంలో గల అడ్డంకులు...

1. బుద్ధి మాంద్యం గల వ్యక్తులను మన విద్యావ్యవస్థ గుర్తించకపోవడం
2. కుటుంబాల నుంచి ఎక్కువగా మద్దతు లభించకపోవడం
3. ఉపాధ్యాయులకు శిక్షణ లేమి.
4. విద్యావ్యవస్థలో లోపాలు
5. తల్లిదండ్రుల, ఉపాధ్యాయులకు విద్యార్థి పట్ల అవగాహన లేకపోవడం
6. ప్రణాళిక, నిధులు, అంకితభావం గల ఉపాధ్యాయుల లేమి
7. ప్రజల మద్దతు కూడగట్టడంలో వైఫల్యం
8. వ్యవస్థలు ఇందులో భాగస్వామ్యం కాకపోవడం

### జాతీయ విద్యావిధానం 2015 సామాజిక అంతరాలను తొలగిస్తుందా?

సమ్మిళిత విద్య అనేది ఈ విద్యావిధానం ద్వారా అమల్లోకి వచ్చింది. ఈ విధానం విజయవంతం అయ్యింది. జాతీయ విద్యావిధానం ద్వారా పలు శాఖల మధ్య సమన్వయం ఏర్పడింది. తద్వారా అన్ని వర్గాల విద్యార్థులను ఈ విధానంలోకి తెచ్చారు. పలు ఎన్జీవోలను సైతం ఇందులో భాగస్వామ్యం చేశారు. ముఖ్యంగా ఈ విధానం ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఒక సమర్థవంతమైన విధానం అందుబాటులోకి వచ్చింది.

ఈ లెర్నింగ్, టీచర్ ట్రెయినింగ్ ప్రోగ్రాం, స్వయం పేరిట ఆన్‌లైన్ ప్రోగ్రాం అందుబాటులోకి వచ్చాయి. ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రత్యేక తరహా విద్యార్థులకు సైతం ఉత్తమ శిక్షణ అందించే వీలు కలిగింది. అందరికీ సమాన విద్య అందిన రోజే దేశ పురోభివృద్ధికి తొలి అడుగు పడుతుంది. ■

# అసహాయత-భిన్న సామర్థ్యాలు



**'వైకల్యం' అనేది సమాజంలోని వ్యక్తుల ఆలోచనా ధోరణికి దర్పణం పట్టే పదం తప్పితే ప్రత్యేకించి చెప్పుకోదగిన ఒక లక్షణం కాదని తెలియచేసే ఎన్నో స్ఫూర్తిదాయకమైన ఆవిష్కరణలు వచ్చాయి. అది దివ్యాంగులు తమంత తాముగా అనుభవించే ఒక అసహాయత కానే కాదు. వారికి అందాల్సిన ప్రయోజనాలు అందకుండా చేసేందుకు సమాజంలో అన్ని అవయవాలు చక్కగా పని చేస్తున్న వారు కల్పించే అవరోధమేననడంలో ఎలాంటి సందేహం లేదు.**

దేశంలో భిన్న సామర్థ్యాలు గల వారిని (దివ్యాంగులు) కూడా జనజీవన స్రవంతిలో భాగం చేసేందుకు తీవ్ర స్థాయిలో జరిగిన కృషి అనంతరం దేశ రాజధానిలోని అత్యంత ప్రధాన సమావేశ స్థలి విజ్ఞాన్ భవన్‌లో ప్రభుత్వం 'యాక్సెసిబుల్ ఇండియా' ప్రచారోద్యమం ప్రారంభించింది. కాని ఈ ఉద్యమాన్ని ప్రారంభించిన వేదికే ఎవరికీ అందుబాటులో లేకపోవడం అత్యంత విచారకరమైన అంశం. ఇది ఒక విచిత్రంగానే కనిపించవచ్చు...కాని భిన్న కోణంలో నుంచి దాన్ని చూస్తే ఆ సమస్య ఎంత లోతైనదో, సంక్లిష్టమైనదో కూడా అర్థం అవుతుంది.

ఇలాంటి సందర్భాలు కోకొల్లలు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో 15 శాతం మంది అంటే వంద కోట్లకు పైబడి ఏదోఒక రకమైన శారీరక, మానసిక లోపంతో జీవనం గడుపుతున్నారు. మన దేశంలో 2011 సంవత్సరంలో జరిగిన జనగణన ప్రకారం 2.6 కోట్ల మంది వరకు ఇలాంటి లోపాలతో బాధపడుతున్న వారు ఉన్నారు. ఆస్ట్రేలియా జనాభా కన్నా వీరి సంఖ్య అధికం అంటే ఆశ్చర్యం వేస్తుంది. ప్రధాని నరేంద్రమోదీ వీరిని 'దివ్యాంగులు'గా అభివర్ణించారు.

భారత్ త్వరిత గతిన పురోగమిస్తున్న ఆర్థిక వ్యవస్థ. ఈ క్రమంలో ఎంతో అభివృద్ధి ఇప్పటికే చోటు చేసుకుంది...చోటు చేసుకుంటోంది. ఇంత పురోగతిలో కూడా కొన్ని సవాళ్ళు, లోటుపాట్లున్నాయి. భిన్నమైన శారీరక, మానసిక వైకల్యాలతో బాధ పడుతున్న వారు 'అంగవైకల్యంతో బాధ పడుతున్న వారు'గా (పిడబ్ల్యుడి లేదా దివ్యాంగులు) ధ్రువీకరణ పొందడం అలాంటి వాటిలో ఒకటి. దివ్యాంగుల భౌతిక స్వరూపాన్ని బట్టి సమాజం వారిని చిన్నచూపు చూడడం ఒకటైతే వారు తమను తాము దివ్యాంగులుగా నిరూపించుకునేందుకు ప్రత్యేక అధికారాలున్న అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం పొందడం మరొక ఇబ్బందికరమైన అంశం.

**ఎవరు ఈ వర్గీకరణలోకి వస్తారు...?**

భారతదేశంలో ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన వైద్యనిపుణుల బృందం ఇలాంటి వారిని సమగ్రంగా పరీక్షించిన అనంతరం వారు దివ్యాంగుల కోవలోకి వస్తారా లేదా అన్నది నిర్ధారిస్తుంది. తమ ముందు పరీక్షకు వచ్చిన వారిలో 40 శాతానికి పైబడి వైకల్యం ఉన్నట్టయితే ఆ బృందం వారికి 'దివ్యాంగులు'గా సర్టిఫికెట్

**అర్చన సింగ్,** స్టాండర్డ్ & ఎస్యూరెన్సెస్ విభాగం, రిసెర్చ్ & పబ్లికేషన్స్ స్కిల్ కౌన్సిల్ ఫర్ పర్సన్స్ విత్ డిజెబిలిటి.
E-mail: archana.singh@scpwd.in

(డిసి) ఇస్తుంది. చట్టం వైకల్యాలుగా గుర్తించిన శారీరక, మానసిక లోపాలను మాత్రమే వారు సర్టిఫికెట్ జారీ చేసేందుకు పరిగణనలోకి తీసుకుంటారు. ఆ సర్టిఫికెట్ ఉన్న వారు మాత్రమే దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందేందుకు అర్హులవుతారు. ఈ సర్టిఫికెట్ పొందే విధివిధానాలు ప్రస్తుతం సంక్లిష్టంగా ఉన్నాయి. సర్టిఫికెట్ పొందేందుకు పట్టే కాలవ్యవధి కూడా ఎక్కువే. ఈ ప్రయోజనం దుర్వినియోగం కావడాన్ని నిరోధించగల విధంగా ఆ విధివిధానాలను డిజైన్ చేశారు. కాని మనం సాంకేతిక పరిజ్ఞానమే ప్రధాన వాహికగా ఉన్న 21వ శతాబ్దిలో మనుగడ సాగిస్తున్నందు వల్ల ఈ సర్టిఫికెట్ పొందడానికి అవసరమైన విధివిధానాల్లో కూడా మార్పు అవసరం.

## సర్టిఫికెట్ పొందే విధానం

సర్టిఫికెట్ మంజూరు చేయమని కోరుతూ దరఖాస్తు చేసుకోవడం ఇందులోతొలి మెట్టు. 2009 సంవత్సరంలో 'దివ్యాంగుల నిబంధనలు' సడలించారు. ఆ నిబంధన ప్రకారం దివ్యాంగులుగా ధ్రువీకరణ పత్రం పొందాలనుకునే వారు నిర్దిష్ట ఫారంలో దరఖాస్తు చేయాలి. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో ఈ దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుంది. ఆ దరఖాస్తుకు నివాస ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోగ్రాఫ్‌లు జత చేయాలి. అలా నింపిన దరఖాస్తును దరఖాస్తుదారు నివాసం ఉంటున్న జిల్లాలో సర్టిఫికెట్‌జారీ అధికారం ఉన్న వైద్యాధికారి లేదా లబ్ధిదారు ఏ వైద్యచికిత్సా కేంద్రంలో వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారో ఆ ఆస్పత్రి వైద్యాధికారికి దరఖాస్తు అందించాల్సి ఉంటుంది. ఇలాంటి దరఖాస్తు వ్యక్తిగతంగా చేయగల సామర్థ్యం లేని వారు లేదా మేథోపరమైన వైకల్యం ఎదుర్కొంటున్న వారి తరఫున వారి సంరక్షకులు దరఖాస్తు చేయవచ్చు.

దివ్యాంగులే అని నిర్ధారిస్తూ సర్టిఫికెట్ జారీ రెండోమెట్టు. దివ్యాంగులుగా తమను వర్గీకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారు లేదా వారి సంరక్షకులు అందించిన దరఖాస్తు ఆధారంగా సంబంధిత వైద్యాధికారి ఈ సర్టిఫికెట్ జారీ చేస్తారు. అయితే 'దివ్యాంగులు (సమానావకాశాలు, హక్కుల పరిరక్షణ, పూర్తి భాగస్వామ్యం) చట్టం-1995'లోని నిబంధనలకు అనుగుణంగా వారు సర్టిఫికెట్ పొందేందుకు అర్హులేనని ఆ వైద్యాధికారి నిర్ణయానికి రావలసి ఉంటుంది. అప్పుడు ఆయన దరఖాస్తు అందుకున్న తేదీ నుంచి వారం రోజుల లోపు కొన్ని కేసుల్లో నెల దాటకుండా సర్టిఫికెట్ జారీ చేస్తారు.

సంబంధిత వ్యక్తి ఎదుర్కొంటున్న వైకల్యం నిర్దిష్ట కాలపరిమితిలో నయం అయ్యేది కాదన్న నిర్ధారణకు వస్తే దివ్యాంగునిగా ధ్రువీకరించే సర్టిఫికెట్ శాశ్వత ప్రాతిపదికపై కూడా జారీ చేయవచ్చు. అలాగే నిర్దిష్ట కాలపరిమితిలో ఆ వైకల్యం తీవ్రతలో తేడాలుంటాయని భావించిన పక్షంలో ఆ సర్టిఫికెట్‌కు చెల్లుబాటు గడువు కూడా నిర్దేశించవచ్చు.

దరఖాస్తుదారు అలాంటి సర్టిఫికెట్ పొందేందుకు అనర్హుడుగా భావిస్తే తాను ఆ దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నది తెలియచేస్తూ లిఖితపూర్వకంగా తెలియ చేయాల్సి ఉంటుంది.

దరఖాస్తులు తిరస్కరణకు గురైన కేసుల్లో ఆ నిర్ణయాన్ని సమీక్షించే అవకాశం కూడా ఉంది. తనకు అందించిన సర్టిఫికెట్‌లో వైకల్యం తీవ్రతపై అసంతృప్తి ఏర్పడినా, దరఖాస్తు తిరస్కరణ పట్ల అసంతృప్తి చెందినా ఆ అంశాన్ని తెలియచేస్తూ సంబంధిత వైద్యాధికారికి తిరిగి నివేదించవచ్చును. మానసికమైన వైకల్యాలున్న వారు లేదా తమంత తాముగా దరఖాస్తు చేసుకోలేని వారికి వారి చట్టబద్ధమైన సంరక్షకులు దరఖాస్తు తిరస్కరణ పట్ల అసంతృప్తి తెలియచేస్తూ సమీక్షను కోరే వెసులుబాటు ఉంది.

## ఒక వ్యక్తి దివ్యాంగుల కోవలోకి వస్తారని నిర్ణయించేదెవరు?

రాష్ట్ర స్థాయిలో లేదా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ బోర్డులు ఇలాంటి సర్టిఫికెట్ జారీ చేసే అధికారం కలిగి ఉంటారు. ఆ బోర్డులో జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్/సబ్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్, దివ్యాంగులను గుర్తించగల సమర్థత ఉన్న ప్రత్యేక నిపుణుడు సభ్యులుగా ఉంటారు. అలాంటి ప్రత్యేక నిపుణుల్లో కంటి వైద్యుడు (అంధత్వానికి), ఇఎన్‌టి నిపుణుడు లేదా ఆడియాలజిస్ట్ (మాట, వినికిడి లోపాలకు), ఆర్థోపెడిక్ సర్జన్ లేదా ఫిజికల్ మెడిసిన్ స్పెషలిస్ట్ లేదా రీహాబిలిటేషన్ వైద్యనిపుణుడు (శరీర అవయవాలకు సంబంధించిన వైకల్యాలకు), మానసిక వైద్యనిపుణుడు లేదా క్లినికల్ సైకాలజిస్ట్ (మానసిక వైకల్యాలకు) ఉంటారు.

## సవాళ్ళు

ప్రతీ సమాజంలోను వివిధ రకాల శారీరక, మానసిక వైకల్యాలతో బాధపడుతున్న వారు సంతృప్తికరమైన జీవనం సాగించే వీలుండాలి. వారి వ్యక్తిగత స్వేచ్ఛ, మానవ హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి. వారివారి బలాలు, శక్తియుక్తుల ఆధారంగా దివ్యాంగులు ఎదుర్కొనే సవాలును పరిష్కరించవలసిన బాధ్యత ప్రతీ ఒక్క దేశానికి ఉంది. అయితే సాంస్కృతిక, స్థానిక జీవనశైలి ఆధారంగా ఆయా సమాజాల్లో దివ్యాంగునిగా పరిగణించే స్థాయిలో మార్పులుండవచ్చు (ఉదాహరణకి నగర/పట్టణ ప్రాంతాల్లో శారీరక వైకల్యం తీవ్రత గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న వనరులను బట్టి ఒక వైకల్యం కాకపోవచ్చు).

అలాగే భిన్న సమాజాల్లో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా వైకల్యాలతో బాధపడే వారికి అందించే సహాయంలో తేడాలుండవచ్చు.

వైకల్యాలకు సంబంధించిన సర్టిఫికెట్ జారీ చేసిన తర్వాత ఆయా వ్యక్తుల వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూసే ప్రయత్నం చేయకూడదు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల ప్రయోజనాలు, రాయితీలకు సంబంధించిన సర్టిఫికెట్‌లు అందుకునేందుకు దివ్యాంగులు ఈ సర్టిఫికెట్‌ను చూపించాల్సి ఉంటుంది. రాయితీ సర్టిఫికెట్‌ను చూపించడం ద్వారా ఆయా ప్రయోజనాలు పొందేందుకు వారు అర్హులవుతారు. డిస్కౌంట్ ధరలకు రైల్వే టికెట్ పొందడానికి లేదా నెలవారీ పాస్ అందుకోవడానికి ఏ రైల్వే స్టేషన్‌లో అయినా రైల్వే గుమాస్తాకు ఈ సర్టిఫికెట్ అందించాలి. ఆయా వ్యక్తుల వైకల్యం స్థాయి ప్రతీ ఒక్క దశలోను రిజిస్టర్ అయినా నైతిక నియమావళికి అనుగుణంగా ఎవరైనా ఆ వ్యక్తి ఆరోగ్య రహస్యాన్ని ఎలాంటి సందర్భంలోనూ బయటపెట్టకూడదు. ఇలాంటి చర్య ఆయా వ్యక్తులకు ఆగ్రహం తెప్పించే ఆస్కారం ఉంటుంది.

**దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్లో కొన్ని...**

- ఆరోగ్య గోప్యతపై ప్రభావం
- దయాగ్నసిస్ తప్పనిసరి కావడం
- 40 శాతం వైకల్యానికి సంబంధించి స్పష్టత కొరవడడం
- దీర్ఘకాల ప్రాసెసింగ్
- ప్రమాణాల లోపం
- వైఖరిలో తేడాలు
- ముద్రవేసే ధోరణి
- సమాన హక్కుల ఉల్లంఘన

**ప్రయోజనాలు**

ప్రతీ ఒక్క నాణానికి రెండు కోణాలుంటాయి. రెండింటిలోనూ ఏ వేపైనా దానికి విలువ ఉంటుంది. వైకల్యం సర్టిఫికెట్ కొందరు ఇరకాటంగా భావించవచ్చు, కాని దాని వల్ల ప్రయోజనం పొందుతున్న వారు కూడా ఉన్నారు. ఆ సర్టిఫికెట్ ఒక వ్యక్తిలోని వైకల్యాన్ని నిర్ధారించే పత్రమే కాదు. వారికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వివిధ చట్టాల కింద అందిస్తున్న ప్రయోజనాలు ఉపయోగించు కునేందుకు సహాయపడే పత్రం.

- ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు అందించే ప్రత్యేక ప్రయోజనాలు
- రైల్వేల్లో 75 శాతం రాయితీ
- విమానయానంలో 50 శాతం వరకు రాయితీ
- 5 శాతం వరకు ప్రయాణ భత్యం
- 40 వేల రూపాయల వరకు ఆదాయపు పన్ను రాయితీ
- ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం
- 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తులకు ఆర్థిక సహాయం
- అల్పాదాయ కుటుంబాలకు ఆర్థిక సహాయం
- ప్రధాన సంపాదనాపరులు దివ్యాంగులైతే అలాంటి కుటుంబాలకు అందించే ప్రయోజనాలు
- కుష్టువాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం
- ఢిల్లీలో నివసించే ప్రజలకు ఆర్థిక సహాయం
- ప్రభుత్వ పథకాల ప్రయోజనం

**మార్పు దిశగా...**

దేశం ఎట్టకేలకు దివ్యాంగుల గురించి ఆలోచించి వారికి కూడా సమాజంలో సముచిత స్థానం కల్పించే దిశగా అడుగేసింది. దివ్యాంగుల చట్టం-1995 అమలులోకి తెచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ఎట్టకేలకు విధానాలు రూపు దిద్దుకున్నాయి. దివ్యాంగులు తమ సామర్థ్యాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోగల, సమాజంలోని భిన్న వర్గాల వారితో సమానంగా జీవించగల, సమాన భాగస్వాములు కాగల అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. సమాచార-ప్రసారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించే పత్రికలోనే ఈ వ్యాసానికి స్థానం లభించడమే ఇప్పుడు ఏర్పడిన పరివర్తనకు సజీవ నిదర్శనం. 'వైకల్యం' అనేది సమాజంలోని వ్యక్తుల ఆలోచనా ధోరణికి దర్పణం పట్టే పదం తప్పితే ప్రత్యేకించి చెప్పుకోదగిన ఒక లక్షణం కాదని తెలియచేసే ఎన్నో స్ఫూర్తిదాయకమైన ఆవిష్కరణలు వచ్చాయి. అది దివ్యాంగులు తమంత తాముగా అనుభవించే ఒక అసహాయత కానే కాదు. వారికి అందాల్సిన ప్రయోజనాలు అందకుండా చేసేందుకు సమాజంలో అన్ని అవయవాలు చక్కగా పని చేస్తున్న వారు కల్పించే అవరోధమేననడంలో ఎలాంటి సందేహం లేదు.

అందరికీ సమానావకాశాలు గల సమ్మిళిత సమాజం ఆవిష్కరణకు ఇప్పుడు నాంది ఏర్పడింది... ■


**యోజన**

**యోజన** జూన్, 2016 సంచిక **"ప్రగతి పథంలో భారతదేశం"** అనే అంశంతో వెలువడుతుంది.

**యోజన** (తెలుగు) మాసపత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెం. 040-27546313కు నేరుగా సంప్రదించవచ్చు. **యోజన** పత్రికకు ఆన్‌లైన్‌లో చందా చెల్లించడానికి bharatkosh.gov.in సైట్‌లోకి వెళ్ళి Publications Division లింక్‌ను క్లిక్‌చేసి చెల్లించవచ్చు.

**- సీనియర్ ఎడిటర్**

# దివ్యాంగులకు ఉపాధి, నైపుణ్య అవకాశాలు



**మానసిక, శారీకర వైకల్యం ఉన్నవారికి శిక్షణనివ్వడానికి సరైన నమూనాలను తయారు చేయాల్సి ఉంది. వీరికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రాముఖ్యతనివ్వాలి. ప్రస్తుతం 600లకు పైగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలకు పెట్టుబడులు అందించి, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి. వికలాంగులకోసం ప్రత్యేక పాఠ్య ప్రణాళికను రూపొందించాలి. వైకల్యం గల శిక్షకులను తక్షణమే నియమించడంద్వారా వికలాంగులకు స్ఫూర్తిని కలిగించాల్సిన అవసరం ఉంది.**

వస్త్ర పరిశ్రమకు కావాల్సిన యంత్రాల విడిభాగాలు తయారు చేసే చిన్న కంపెనీలో 15 మంది గల బృందానికి పర్యవేక్షకుడిగా మంజునాథ్ పనిచేస్తున్నారు. నాణ్యత అనేది చాలా క్లిష్టమైనది, కొనుగోలుదారులు వస్తువును తిరస్కరిస్తే వ్యాపారంలో నష్టపోవాల్సిందే. ప్రధానమంత్రి మోదీ గారి 'మేక్ ఇన్ ఇండియా' మంజునాథ్ లాంటి దృష్టిలోపం ఉన్న వారు తమలాంటి ఇతర ప్రత్యేక ప్రతిభావంతులు (వికలాంగులు) కూడా నైపుణ్యమైన పనిచేయడానికి తోడ్పడుతోంది. అలాగే సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న స్టాన్లీ కూడా ఫినాయిల్ వ్యాపారం చేస్తున్నారు. అంగవైకల్యం ఉన్న తబస్సుమ్ ఆఫ్‌షోర్ సపోర్టు సెంటర్ ద్వారా ఇంగ్లాండ్‌లోని వినియోగదారులకు సేవలందిస్తోంది. మానసిక రుగ్మత, దృష్టిలోపం, బధిరుడైన ప్రదీప్ ఒక మాల్‌లో పని చేస్తున్నారు. అలాగే మరో బధిరుడైన రాజీవ్ ఒక బ్యాంకులో విశ్లేషకుడిగా సేవలందిస్తున్నారు. అంధుడైన ప్రశాంత్ పంచాయతీ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్నారు. ఇతనికి దృష్టిలోపం వల్ల మొదట ఏ పనీ అప్పగించనప్పటికీ మౌఖికంగా నడిచే సాఫ్ట్‌వేర్ సహాయంతో టైపింగ్ సహాయంతో తన వైకల్యాన్ని అధిగమించి గ్రామస్తుల మన్ననలు పొందాడు. సరిగ్గా నడవలేని గౌషియా అన్‌లైన్ ద్వారా సేవలందిస్తోంది. ఆమె గొంతును పోల్చే సాఫ్ట్‌వేర్ ద్వారా ఇంటర్నెట్ వినియోగిస్తూ సంపాదిస్తోంది. పైన చెప్పినటువంటి మంజునాథ్, ప్రదీప్, తబస్సుమ్, ప్రశాంత్, గౌషియా, స్టాన్లీలు దేశంలోని 'చేంజ్ ఇండియా'లోని భాగస్వాములు. నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా వీరు సామాన్యులవలే సంపాదిస్తున్నారు, పన్నులు కడుతున్నారు, మరియు తమ కుటుంబాలను పోషిస్తున్నారు. భారతదేశంలోని వికలాంగత, పేదరికం, వివక్షత లాంటి సమస్యలను అధిగమించి దేశాన్ని పటిష్ఠం చేయడానికి ఇలాంటి వ్యక్తుల అవసరం ఉంది.

### ప్రస్తుత ఉద్యోగిత మరియు నైపుణ్య చిత్రం

వైకల్యంతో ఉన్న వ్యక్తులకు ప్రైవేటు రంగంలో కూడా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. గతపదేళ్లుగా వ్యాపార

**శాంతిరాఘవన్,** ఎనెబల్ ఇండియా వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ ట్రస్టీ.
E-mail: shanti@enable_india.org

విలువలను బట్టి ప్రైవేటు పరిశ్రమలు కూడా వికలాంగులను పెద్ద సంఖ్యలో తీసుకుంటున్నాయి. వారిని నైపుణ్యులుగా తీర్చిదిద్దడం ద్వారా కంపెనీలు తమ ఉత్పత్తి, నాణ్యత సమస్యలను అధిగమిస్తున్నాయి. 2008 మరియు 2014లోని మాంద్యం సమయంలో కూడా కంపెనీలు వికలాంగులకు అవకాశాలు కల్పించాయి. మంచి వస్తువులకు మంచి మార్కెట్ ఉంటుందనే నానుడికి అవి కట్టుబడి ఉన్నాయి. గత ఐదేళ్లలో కంపెనీలు పెద్ద ఎత్తున పెరగడంతో వచ్చిన ఖాళీని పూడ్చడానికి వికలాంగులకూ అవకాశాలు ఇవ్వసాగాయి. ద్వితియ శ్రేణి నగరాలు, జిల్లాల్లో వైకల్యం గలవారిని నైపుణ్యవంతులుగా చేయడంలో స్వచ్ఛంద సంస్థలు, శిక్షణ సంస్థలు, సామాజిక సంస్థలు తమ వంతు కృషి చేస్తున్నాయి. ఇవి పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకుని శిక్షణనిస్తున్నాయి. దీంతో పరిశ్రమలు నైపుణ్యమైన వారికి ఉపాధినిచ్చి అదుకుంటున్నాయి. వృత్తి విద్య ద్వారా నైపుణ్యాభివృద్ధి జరగడంతో ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. నైపుణ్యం ఉన్న కార్మికులు దొరకడంతో కంపెనీలు కూడా వీరిపై ఆసక్తి చూపుతున్నాయి. సుస్థిరమైన నైపుణ్యాభివృద్ధి సాధించే దిశగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వైకల్యంతో ఉన్న తమ పిల్లలు ఉపాధి బాటపట్టడం తల్లిదండ్రులకు ఆశ్చర్యంకలిగిస్తోంది. పేదరికంలో కష్టతరమైన వికలాంగ పిల్లలకు తల్లిదండ్రులు రక్షణకల్పిస్తున్నారు. మానసిక వికలాంగులకు మంచి శిక్షణను ఇప్పించడం ద్వారా ఉపాధి కల్పిస్తున్నారు. ఐక్యూ 65 పాయింట్లు కన్నా తక్కువ ఉన్న వికలాంగులకు ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. సంప్రదాయ శిక్షణ నమూనాల కంటే మానసిక వికలాంగులకు శిక్షణనివ్వడానికి ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నారు. మానసిక వికలాంగులకు శిక్షణకు కౌన్సెలర్, మానసిక వైద్యుల అందుబాటు ఉంటుంది. ప్రాథమికంగా రిటైల్, సేవా, ఐటి, వస్త్ర మరియు బ్యాంకింగ్ రంగాల్లో నైపుణ్యం అవసరం ఉంది. సౌందర్య పోషణ, ఆరోగ్యం, మొబైల్ రిపేరు మరియు భౌగోళికంగా అభివృద్ధి ప్రాంతాల్లో స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ విజయాలు సాధించింది.

## భవిష్య చిత్రం

ప్రధానమంత్రి ప్రారంభించిన జాతీయ నైపుణ్య పాలసీ రానున్న ఏడేళ్లలో 38 లక్షల వైకల్యం గల వారికి నైపుణ్య శిక్షణనివ్వాలని లక్షించింది. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీ ఏర్పాటు చేయడం ద్వారా నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ పర్సన్స్ విత్ డిసెబిలిటీ మరియు అస్సెసబల్ ఇండియా క్యాంపయిన్ పై దృష్టి కేంద్రీకరించే అవకాశం కలిగింది. అలాగే స్కిల్ కౌన్సిల్ ఫర్ పర్సన్స్ విత్ డిసెబిలిటీని ఏర్పాటు ద్వారా నైపుణ్య ప్రణాళికను ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. దేశంలో వికలాంగులను ఆర్థిక పని వ్యవస్థలో చేర్చడానికి సరైన తరుణం ఆసన్నమైంది. మానసిక, శారీకర వైకల్యం ఉన్నవారికి శిక్షణనివ్వడానికి సరైన నమూనాలను తయారు చేయాల్సి ఉంది. వీరికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రాముఖ్యమివ్వాల్సి ఉంది. ప్రస్తుతం 600లకు పైగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలకు పెట్టుబడులు అందించి, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి. వికలాంగులకోసం ప్రత్యేక పాఠ్య ప్రణాళికను రూపొందించాలి. వైకల్యం గల శిక్షకులను తక్షణమే నియమించడంద్వారా వికలాంగులకు స్ఫూర్తిని కలిగించాల్సిన అవసరం ఉంది. వైకల్యం గల వారికి ఉపాధిని కల్పించి, వారిని ఉద్యోగితవైపు మరల్చడానికి గత పదేళ్లలో 26 రంగాల్లో 273 రకాల ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయి. పూర్తిస్థాయిలో వైకల్యం గల వారికి ప్రయోజనం చేకూరేలా పరిష్కారం చేయాలి. వైకల్యంతో ఉన్న వారిని ఆదుకునే దిశగా శిక్షణ నాయకులు ఉండేలా ఒక వ్యవస్థను తయారు రూపొందించాలి. ఉద్యోగ విశ్లేషణ, వర్క్‌ప్లేస్ సొల్యూషన్స్, సమ్మిళిత సేవలు, అవగాహన, నాయకత్వ లక్షణాల వృద్ధి లాంటి విషయాల్లో చేయూతనిచ్చే వ్యవస్థ రూపొందాలి. సమాజంలో వికలాంగుల ఉపాధికి కృషి చేస్తున్న సంస్థలను ఒక వేదిక మీదకు తీసుకురావడానికి ఎనేబుల్ అకాడమీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేదిక ద్వారా అవసరార్థులు వనరులను పంచుకోవడం, వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం చేయవచ్చు. కర్నాటకలో నామ్‌వాణి పేరిట నిర్వహిస్తున్న మిస్స్‌డ్ కాల్ పరస్పర దూరవాణి సేవతో వికలాంగులు తమ విజయగాథలను తెలియజేయగలుగుతున్నారు. ఈ విర్చువల్ నెట్‌వర్క్ ద్వారా కర్నాటకలోని గ్రామీణ ప్రాంతాల్లోని వికలాంగులు తమ గాథలు, సమస్యలు, ఇతరుల సమస్యలు తెలుసుకోని పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇటువంటి సాంకేతికతతో కూడిన వేదికల వైకల్యంతో ఉన్న వారికి బంగారు భవిష్యత్తుకు మార్గం కాగలవు. సమాజంలోని అన్ని రంగాలు సమ్మిళితంగా చేంజ్ ఇన్ ఇండియాలో భాగం పంచుకుంటే మేక్ ఇన్ ఇండియా విజయవంతమవ్వగలదు. విజయవంతంగా పనిచేస్తున్న వైకల్యం గల వారు ఈ మార్పుకు దూతలుగా ఉన్నారు. ■

# దివ్యాంగులకు అందుబాటులో రవాణా సౌకర్యం



**దివ్యాంగులకు అనువైన బహిరంగ స్థలాలు, వాహనాలు, రవాణా సౌకర్యాలు నిర్మితం కాలేదు. కొన్ని ప్రజా రవాణా వ్యవస్థల్లో దివ్యాంగుల కోసం ఉన్న సదుపాయాలు నిరుపయోగంగా పడిఉన్నాయి. ప్రజా రవాణాలో మరో లోపం ఎక్కడుందంటే రవాణా నియమాలు, సిగ్నలింగ్ వ్యవస్థ దివ్యాంగులకు ఏ మాత్రం అనువుగా లేదు. మన ప్రజా రవాణా వ్యవస్థ మెరుగు పడుతున్నప్పటికీ ఇప్పటికైనా వాటిని దివ్యాంగులకు అనువైనవిగా మార్చాల్సిన అవసరం ఉంది.**

### దివ్యాంగుల సమస్యలను అధిగమించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు:

అన్ని సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉండాలి. అలా అమలులో ఉన్న సేవలు, సౌకర్యాలు దివ్యాంగులకు అందుబాటులో లేని దేశాలను మనం ఎప్పటికీ సమర్థించరాదు (ఐక్యరాజ్యసమితి 2007). దివ్యాంగుల హక్కుల ఐక్యరాజ్యసమితి సమావేశం (యుఎన్‌సిఆర్‌పిడి)లో భారతదేశానికీ భాగస్వామ్యం ఉంది. ఐక్యరాజ్యసమితి దివ్యాంగుల సమావేశం ప్రకటించిన అధికరణ 9లో ప్రభుత్వాలు కొన్నింటిని పరిపూర్తి చేయాలని సూచించింది. దివ్యాంగులకు 1. సమాచారం, 2.రవాణ, 3. భౌతిక అనుకూల ఆవరణ, 4.సమాచార సాంకేతికత, 5. అత్యవసర సేవలతో పాటు అన్ని సేవలు అందుబాటులో ఉండాలి.

ఒక సమ్మిళిత సమాజంలో అన్ని జీవన రంగాల్లో దివ్యాంగులు పూర్తిస్థాయి భాగస్వామ్యంతో స్వేచ్ఛగా జీవించడానికి, సమాన అవకాశాలను పొందడానికి అనువైన సార్వత్రిక సామీప్యత సంక్లిష్టమైన అంశం. 'దివ్యాంగుల (సమాన అవకాశాలు, రక్షిత హక్కులు, సంపూర్ణ భాగస్వామ్యం) చట్టం, 1995లోని 44, 45, 46 సెక్షన్లు వారికి రవాణా, రహదారులు, నిర్మిత ఆవరణల్లో వివక్షారహిత సదుపాయాలను కల్పిస్తున్నాయి.

### భారత్‌లో పరిస్థితి:

భారతీయ నగరాల్లో వినోదం, విద్య, ఉపాధి వంటి సహజమైన ప్రయోజనాల కోసం బహుళ సంఖ్యాకులు వారి గమ్యస్థానాలను చేరుకోవడానికి అనుదినం ప్రజా రవాణా వ్యవస్థను ఆశ్రయిస్తుంటారు. వ్యక్తిగత వాహనాలు తక్కువగా ఉండి, ఎక్కువ దూరాలు ప్రయాణం చేయాల్సి రావడం, ఇంధన వ్యయం ఎక్కువ కావడంతో పాటు రహదారుల్లో ప్రయాణాలు అంత సురక్షితంగా కాకపోవడంతో ఎక్కువ మంది బస్సు, రైలు వంటి ప్రయాణ సాధనాలపై ఆధారపడుతున్నారు. అందుకని భారతీయ సమాజంలో బస్సు, రైలు కీలక భూమిక పోషిస్తున్నాయి. నగరాల అవసరాల మేరకు దేశవ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థపై భారీగా పెట్టుబడులు పెట్టడం జరుగుతోంది. అయినా అవన్నీ దివ్యాంగుల అవసరాలకు సరిపడా లేవు. అంతేకాకుండా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, తాత్కాలిక వైకల్యంతో బాధపడేవారి అవసరాలకు తగ్గట్టుగా కూడా

**డాక్టర్ దేవర్షి చౌరాసియా,** అసిస్టెంట్ ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ & ఆర్కిటెక్చర్, భోపాల్.
E-mail: dchaurasia@spabhopal.ac.in

మన ప్రజా రవాణా వ్యవస్థ లేదు. రహదారులపై నడవలేని వారు, రవాణ వ్యవస్థల వద్దకు చేరుకోలేని వారు, మెట్లు ఎక్కలేని వారు, రహదారి నియమాలను చదవి అర్థం చేసుకోలేని వారు తమకు అనుకూలం కాని వాహనాల్లో సర్దుబాటు చేసుకోవాల్సి వస్తోంది.

భారతీయ నగరాల్లో భారీ పరిమాణంలో ప్రయాణీకులు పెరుగుతున్నారు. అయితే రవాణా మౌలిక సౌకర్యాలు, సేవలు సాధారణం స్థితిలో ఉన్నవారిని దృష్టిలో పెట్టుకొని రూపొందించినవే. అతి తక్కువ సంఖ్యలో ఉన్న దివ్యాంగుల మాటేంటి? వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు, తాత్కాలిక వైకల్యం ఉన్నవారిని కూడా కలుపుకుంటే ఈ దివ్యాంగుల సంఖ్య ఎన్నో రెట్లు పెరుగుతుంది. అవగాహన పెంచడం ద్వారా, సాంఘిక చర్చ ద్వారా ప్రతి రవాణా వ్యవస్థ నిర్మాణం కూడానూ ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చే విధంగా ఉండేలా సాధించాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలోని రవాణా వ్యవస్థలో సాంఘిక సమానత్వం సాధించి వినియోగదారుల అందరి అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దడానికి కృషి జరగాలి.

**దివ్యాంగుల రవాణాలో సవాళ్లు:**

అయితే భారతదేశంలో ప్రజా రవాణా వ్యవస్థని వినియోగించే అందరికీ కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. దివ్యాంగులకు అనువైన బహిరంగ స్థలాలు, వాహనాలు, రవాణా సౌకర్యాలు నిర్మితం కాలేదు. జాతీయ స్థాయిలో జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్ (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) పట్టణాలలో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతానికి బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (బిఆర్‌టీఎస్) ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ బిఆర్‌టీఎస్ దివ్యాంగుల సమస్యలను పరిగణనలోకి తీసుకుంది. అయితే అవగాహనా రాహిత్యం, సమస్య సున్నితత్వం తెలియకపోవడంతో దివ్యాంగులకు అవసరమైన ప్రమాణాల మేరకు సౌకర్యాలను కల్పించడంలో విఫలమవుతున్నాం. ఇక ఇప్పటికే దివ్యాంగుల కోసం ఉన్న సౌకర్యాల నిర్వహణ కూడా అంతంత మాత్రమే.

కొన్ని ప్రజా రవాణా వ్యవస్థల్లో దివ్యాంగుల కోసం ఉన్న సదుపాయాలు నిరుపయోగంగా పడిఉన్నాయి. ఎందుకంటే ఆ సదుపాయాలు ఇతర సౌకర్యాలతో అనుసంధానం కాకపోవడం, లేకపోతే దూరంగా విసిరి వేసినట్లుగా ఉండడం, లేక దురాక్రమణలకు గురికావడంతో బాహ్యావరణలోని మార్గాలు, నివాసిత ప్రాంతాల్లో కాలిబాటలు వారికి అనువుగా లేవు. (మల్హోత్రా, 2010). ప్రజా రవాణాలో మరో లోపం ఎక్కడుందంటే రవాణా నియమాలు, సిగ్నలింగ్ వ్యవస్థ దివ్యాంగులకు ఏ మాత్రం అనువుగా లేదు. అసలు అలాంటి సిగ్నలింగ్ వ్యవస్థ గురించి వారికి ఏ మాత్రం తెలియని స్థితిలో ఉంటుంది. భారత్ వంటి అత్యధిక జనాభా తాకిడి ఉన్న దేశంలో సాధారణ ప్రజలకే రవాణా సదుపాయాలు అనుకూలంగా లేకపోవడం కారణంగా, ఇక దివ్యాంగులకు అవి దాదాపు దుర్భేద్యంగా మారాయి. దీంతో ప్రజా రవాణా వ్యవస్థ వాడకం విషయంలో ఇతరులు దివ్యాంగులను నిరుత్సాహపరుస్తుంటారు. అయితే, ప్రస్తుతం మన ప్రజా రవాణా వ్యవస్థ మెరుగు పడుతున్నప్పటికీ ఇప్పటికైనా వాటిని దివ్యాంగులకు అనువైనవిగా మార్చాల్సిన అవసరం ఉంది. గత చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించు కోవడంలో దివ్యాంగులకు పూర్తి విశ్వాసం కలగడం లేదు. దివ్యాంగులు అనుమానులు, నిర్మిత ఆవరణలో సదుపాయాల వినియోగంలో ఇతరుల కన్నా వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడంలో సాంఘిక దృక్కోణం చాలా అవసరం (కెన్నెడీ, హెస్లా, 2008).

భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో 'సుగమ్య భారత్ అభియాన్' అనే అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించింది. దివ్యాంగులతో సహా అందరికి అందుబాటులో మెరుగైన రవాణా సదుపాయాల్లో సార్వత్రిక సామీప్యత సాధించడమే ఆ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

**మార్గదర్శకాల రూపురేఖలు, ప్రమాణాలు:**

దివ్యాంగుల కోసం జాతీయ ప్రమాణాలు లేని నేపథ్యంలో అనేక దేశాల్లో రూపొందించిన మార్గదర్శకాలు, ప్రమాణాలను వినియోగించవచ్చు. సిపిడబ్ల్యూడి రూపొందించిన మార్గదర్శకాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం స్వేచ్ఛాపూరిత ఆవరణ నిర్మించడం, వారి అవసరాలకు తగ్గట్టుగా మార్చుకుంటూ, విస్తరిస్తూ పోవడంతో అవి క్షేత్రస్థాయిలో సార్వజనీనత సాధిస్తాయి. దీని కోసం అన్ని స్థాయిల్లో కృషి చేయాల్సి ఉంది. అనేక సంస్థలు (ప్రభుత్వ, ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థలు) ఈ దిశగా కృషి చేస్తున్నాయి. అనేక సంస్థలు వర్కుషాపులు, సెమినార్లు నిర్వహించడం ద్వారా ప్రజా రవాణ వ్యవస్థలో దివ్యాంగుల అవసరాలపై అవగాహన కల్పిస్తున్నాయి. దివ్యాంగుల రవాణ ప్రయోజనాలను కేవలం ప్రభుత్వం దృష్టికి మాత్రమే తీసుకొని రావడం కాకుండా ప్రభుత్వ అధికారులు, సామాన్య ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి. దివ్యాంగుల రవాణ ప్రయోజనాల కోసం విద్యాలయాల్లో పరిశోధనలు జరగాల్సి ఉంది. దీంతో విద్యార్థులకు కూడా వారి సమస్యలపై అవగాహన ఏర్పడుతుంది. దీంతో సమాజంలో దివ్యాంగుల పట్ల సానుకూలమైన మార్పు రావడానికి ఆస్కారమేర్పడుతుంది.

**వర్తమాన, భవిష్యత్ అవసరాలు:**

ప్రభుత్వ నిధులతో నడుస్తున్న జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ నిర్వహించే ప్రాజెక్టులు అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండాలంటే మనకు బహుళార్థ సాధక రవాణా వ్యవస్థ కావాలి. బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, బీఆర్‌టీఎస్ వంటి ప్రామాణిక రవాణా వ్యవస్థలను నిర్మిస్తున్నాం. నిజానికి ఇవన్నీ మనకు అందుబాటులో ఉంటూ వీటి నిర్మాణ సామీప్యత అనుకూలంగా ఉన్నట్లుగా ఉన్నప్పటికీ నిజానికి మన ఒక పూర్తి ప్రయాణానికి అనువుగా ఉన్నప్పుడే అసలైన విజయం సాధించినట్లుగా భావించాలి. ఉదాహరణకి, దృష్టి లోపం ఉన్న వ్యక్తి కానీ, లేదా వీల్‌చెయిర్‌కి పరిమితమైన వ్యక్తి గాని పూర్తి స్వేచ్ఛగా తనకు అవసరమైన సమాచారాన్ని, సదుపాయాలను అందుకుంటూ కాలిబాట నడక నుంచి బీఆర్‌టీఎస్ లేదా మెట్రో స్టేషన్‌కి చేరుకోగలగాలి. మన అందరికి తెలిసినట్లుగా ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకొనే వారు మొదట్లోనూ, చివర్లో పాదచారులుగానే ఉంటారు. అందుకోసం అందుబాటులో ఉండే విధంగా వీధుల్లో కాలిబాటల సౌకర్యాన్ని కల్పించాలి. సమాజంలో దివ్యాంగుల పూర్తి భాగస్వామ్యానికి అనుగుణమైన భౌతిక ఆవరణ నిర్మాణం లేకపోవడమే పెద్ద అవరోధంగా భావించాలి (హెన్రీ, 2009). కాలిబాటలు సురక్షితంగా ఉంటూ పర్యావరణ సదుపాయాలు అనువుగా ఉంటే ప్రజా రవాణా వ్యవస్థ వినియోగం కూడా పెరుగుతుంది (గ్రిఫిన్, 2000).


ప్రజా సమాచార వ్యవస్థ, మరుగుదొడ్ల సౌకర్యాలు, పాదచారులు దాటడానికి సిగ్నలింగ్ వ్యవస్థ, చేరుకొనే మార్గం, మెట్ల మార్గం, నిచ్చెన మార్గం తదితరాలను నిరంతరం అవసరమైన సందర్భాల్లో మార్పులు చేర్పులూ చేస్తూ దివ్యాంగుల రవాణాకు అనువైన స్థితిలో ఉంచాలి.

**సుగమ్య భారత్ అభియాన్ (అవగాహన, శిక్షణా కార్యక్రమం): ముందుచూపు**

ఇప్పుడు జాతీయ స్థాయిలో ప్రారంభమైన సామీప్య ప్రచారాన్ని అవకాశంగా తీసుకొని దీన్ని సమాజంలోని అన్ని వర్గాల్లో, పాఠశాలలు, కాలేజీలు, నిపుణులు, అభివృద్ధి కార్యపాలు నిర్వహించే అధికారులు, పట్టణ, స్థానిక సంస్థలు, రాజకీయనాయకులు, అధికారుల్లో అవగాహనను పెంపొందించాలి. ఎందుకంటే ఇది మన రోజువారీ అవసరాలు, మన జీవనశైలితో అనుసంధానమైన అంశం. ఈ సామీప్యతపై శిక్షణను పెంపొందించడం ద్వారా అవగానను పెంచాలి. అత్యున్నత నాణ్యత, సుస్థిరమైన రవాణా వ్యవస్థకు సామీప్యత కీలక అంశంగా పరిగణించాలి. నిజానికి మనమందరూ బస్సులు, రైళ్లు, విమానాలు, ఓడలు వంటి రవాణా వ్యవస్థతో లబ్ధి పొందుతున్నవారమే (కల్లెన్, 2006).

శిక్షణ ద్వారా నైపుణ్యమున్న వాహనచోదకులను, రవాణా కార్యకలాపాలను నిర్వహించేవారిని, రవాణా సిబ్బందిని, భద్రతా సిబ్బందిని దివ్యాంగుల అవసరాలను గుర్తించేలా చేయాలి. అలాంటి శిక్షణలేని నేపథ్యంలో వారు దివ్యాంగుల రవాణా అవసరాలను గుర్తించడంలో విఫలమవుతూ పెట్టిన పెట్టుబడి నిష్ఫలం కావడానికి కారణమవుతారు.

సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకొంటూ, వాహన నిర్మాణం, ఇంధన వినియోగంలో హరిత సాంకేతికతకి స్థానం కల్పించడం ద్వారా ప్రజా రవాణా వ్యవస్థ సౌకర్యాలు అందరికీ మరింత అందుబాటులో, సురక్షితంగా, సకాలంలో అందాలంటే వినియోగదారులందరికీ సరైన సమాచారాన్ని ప్రత్యేకించి దివ్యాంగులకు అందించాలి. 2006లో ప్రచురితమైన 'సమ్మిళత పట్టణీకరణ వీధి జీవితం' అనే పుస్తకంలో ఎలిజిబెత్ బార్టన్, లిన్ మిచ్చెల్ సరిగ్గా చెప్పారు, 'ప్రజలకు కల్పించిన ఆవరణే వారిని నిస్సహాయులుగా చేస్తుంది.' మన నగరాలను స్మార్ట్‌గా నిజమైన అర్థంలో మార్చుకోవాలంటే మన నగరాలను అందరికీ వయస్సు, లింగపరమైన, భౌతిక పరిస్థితులు, ఆర్థిక స్థాయితో సంబంధం లేకుండా సురక్షితమైన, సమ్మిళతమైన సామీప్యతను సాధించాలి. ■




**పట్టిక : ప్రయాణ చక్రం (వనరు: భూ మార్గాల్లో దివ్యాంగుల ప్రామాణిక రవాణా సదుపాయాల దశలు, లఫ్రట్టా, 2008).**

# వైకల్యం గల వ్యక్తులకు ఆర్థిక భాగస్వామ్యం



దివ్యాంగులకు అనువైన బహిరంగ స్థలాలు, వాహనాలు, రవాణా సౌకర్యాలు నిర్మితం కాలేదు. కొన్ని ప్రజా రవాణా వ్యవస్థల్లో దివ్యాంగుల కోసం ఉన్న సదుపాయాలు నిరుపయోగంగా పడిఉన్నాయి. ప్రజా రవాణాలో మరో లోపం ఎక్కడుందంటే రవాణా నియమాలు, సిగ్నలింగ్ వ్యవస్థ దివ్యాంగులకు ఏ మాత్రం అనువుగా లేదు. మన ప్రజా రవాణా వ్యవస్థ మెరుగు పడుతున్నప్పటికీ ఇప్పటికైనా వాటిని దివ్యాంగులకు అనువైనవిగా మార్చాల్సిన అవసరం ఉంది.

దేశంలో ప్రతిపౌరునికీ – పురుషులైన, స్త్రీలైనా వారికి తగిన విధంగా జీవించే హక్కు కల్పించాలన్న – భారత రాజ్యాంగంలోని 39వ అధికరణంలో పేర్కొన్న విధంగా ప్రతి ఒక్కరికీ పని ప్రాముఖ్యత, ఉపాధి ని కూడా కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ప్రభుత్వం తన ఆర్థిక సామర్థ్యానికి లోబడి – రాజ్యాంగం లోని 41వ అధికరణం క్రింద ప్రజలకు పనిచేసే హక్కును కల్పించింది. దీనితో పాటు 42వ అధికరణం ప్రకారం – ప్రజలందరికీ వారి మానసిక స్థితికి అనుగుణంగా ఉపాధి పొందే హక్కు కల్పించాలి. ఈ నేపధ్యంలో మనం ఇప్పుడు ప్రధానంగా వైకల్యం గల వ్యకులు – Persons with disabilities (PwDs) గురించి మాట్లాడుకుందాం.

ఎవరైనాఒక వ్యక్తికి 40శాతానికి తక్కువ కాకుండా ఏదైనా వైకల్యం కలిగి ఉన్నట్లు వైద్య అధికారులు ధ్రువీకరించి నట్లయితే – వారిని వైకల్యంగల వ్యక్తి (PwD)గా గుర్తిస్తారు. PwDs కి సమాజంలో అవకాశాలు కల్పించడం కోసం భారత ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సమానత్వం సహా మూడు చట్టాలను రూపొందించింది. అవి – (i) భారతీయ పునరావాస మండలి చట్టం – 1992, (ii) PwDs చట్టం–1995, (iii) మానసిక స్థితి సరిగా లేని (Autism), నాడీ సంబంధమైన వైకల్యం (Cerebral Policy), బుద్ధి మాంద్యము (Mental Retardation), ఒకటి కంటే ఎక్కువ వైకల్యం గల (Multiple Disability) వ్యక్తుల సంక్షేమం కోసం జాతీయ ట్రస్ట్ చట్టం –1995. సమాజం లోని ఇతరులతో సమానంగా – PwDs కూడా పూర్తిగా, సమర్థంగా పాలుపంచుకునేలా చూడాలని – వైకల్యం కలిగిన వ్యక్తుల హక్కులపై ఐక్యరాజ్యసమితి సదస్సు (UNCRPD) 2006 చేసిన తీర్మానాన్ని 2008లో భారతదేశం ఆమోదించింది. అదేవిధంగా సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి వీలుగా సమాన అవకాశాలు కల్పించాలని సూచిస్తూ – PwDs కోసం 2006లో ఏర్పాటైన జాతీయ విధానం కూడా వారికి అమూల్యమైన మానవ వనరులుగా గుర్తించింది. “అందరికోసం సమాజం” అనే భావనలో వారిని కూడా తప్పకుండా చేర్చుకోవలసిన అవసరం ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశం లో 26.8 మిలియన్లు( 2 కోట్ల 68 లక్షలు) మంది వైకల్యంతో ఉన్నారు. వీరిలో 14.99 మిలియన్లు (1 కోటీ 49 లక్షల 90 వేలు) మంది పురుషులు కాగా, 11.82 మిలియన్లు (1 కోటీ 18 లక్షల 20 వేలు) మంది

**పి.సి.దాస్,** ICAS, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, జాతీయ వికలాంగుల ఆర్థిక, అభివృద్ధి సంస్థ.
E-mail: das.pcd.pareshchandra@gmail.com

మహిళలు ఉన్నారు. వీరిలో దాదాపు 18.63 మిలియన్ల (1 కోటీ 86 లక్షల 30 వేలు) PwDs లు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తుండగా – దాదాపు 8.18 మిలియన్ల( 81 లక్షల 80 వేలు) పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం వీరిలో దాదాపు 13.4 మిలియన్ల (1 కోటీ 34 లక్షలు) PwDs లు ఉద్యోగం చేసే వయస్సులో ఉన్నారు.

వీరిలో గ్రామీణ భారతం లో 8.8 మిలియన్ల ( 88 లక్షలు ) మందీ – అలాగే పట్టణ ప్రాంతాల్లో 4.6 మిలియన్ల (46 లక్షలు) మందీ ఉన్నారు. వీరిలో 7.8 మిలియన్ల ( 78 లక్షలు) పురుషులు కాగా, 5.6 మిలియన్ల (56 లక్షలు) మంది మహిళలు ఉన్నారు. అదేవిధంగా మొత్తం PwDs జనాభాలో దాదాపు 14.6 మిలియన్ల (1కోటీ 46 లక్షలు) మంది అక్షరాస్యులు ఉన్నారు. దీనిని బట్టి ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న PwDs సామర్థ్యాన్ని మనం తక్కువగా అంచనా వేయలేము. ఈ మానవ వనరులు దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగా పడతాయనడంలో సందేహం లేదు. సమాజంలోని ప్రతికూల విభాగం లో ఉన్న వీరికి – ఆర్థిక సేవలనూ, వివిధ ఆర్థిక ఉత్పత్తులనూ – అందుబాటు ధరల్లో చేరువ చేయాలి. బీమా, పింఛను, వివిధ అవసరాల కోసం ఋణాలు వంటి ఆర్థిక సేవలు, బ్యాంకు ప్రయోజనాలు వీరికి అందేలా చేయాలి. సమాజాన్ని ఒక ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయడానికి – ముఖ్యంగా సమాజంలో ప్రతికూల విభాగం లో ఉన్న ఇటువంటి వారికి ఆర్థికంగా చేయూతనిస్తే – ఆర్థిక భద్రతతో పాటు, సామాజిక భద్రత కూడా లభిస్తుంది. అందరికీ ఆర్థిక స్వావలంబన కల్పించాలనే అవసరాన్ని భారత ప్రభుత్వం గుర్తించింది. జన్ ధన్ యోజన, పేదలకు ఆరోగ్య బీమా, ముద్ర ఋణాలు వంటి జాతీయ ప్రాధాన్యతా పథకాలను, కార్యక్రమాలను – కేంద్ర ప్రభుత్వం చేపట్టింది.

ప్రభుత్వం చేపట్టే ఇతర సామాజిక, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కూడా ఈ ఆర్థిక చేయూత ఎంతగానో సహాయ పడుతుంది. ఈ ఆర్థిక కార్యక్రమాల వల్ల – చెల్లింపు ప్రక్రియ సరళతరం అవుతుంది. తక్కువ వ్యయంతో ఎంతో సౌకర్యవంతంగా, పారదర్శకంగా ఉంటుంది. లబ్ధిదారులు రెండుసార్లు ప్రయోజనం పొందకుండా నివారించవచ్చు.

## PwDs – ఆర్థికంగా దూరంగా ఉంచబడ్డారు :

సమాజంలోని ప్రతికూల విభాగంలో ఉన్న వీరిని – పేదవారిలో అత్యంత పేదవారిగా వర్గీకరించడం సమంజసంగా ఉంటుంది. నిజానికి వైకల్యం, పేదరికం అనేవి రెండూ – ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఎందుకంటే – పేదరికం లోనే – వైకల్యం గల వ్యక్తులు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనికి తోడు – సమాజంలోని – పేదవర్గానికి చెందిన వారే ఎక్కువగా వైకల్యానికి గురౌతూ ఉంటారు. మహిళల్లో వైకల్యం ఉంటే వారి పరిస్థితి మరింత విషమంగా ఉంటుంది. అందువల్లే – PwDsకి ఆర్థిక చేయూత కల్పించడం చాలా అవసరం. అంతేకాదు ఇతర ప్రతికూల వర్గాల కంటే వీరికి ఆర్థిక సహకారం చేయడం సవాలు తో కూడినదై ఉంటుంది. ఎందుకంటే – వారికి చైతన్యం తక్కువ, శారీరక అవరోధాలు, తక్కువ స్థాయి విద్య మొదలైన కష్టాలతో పాటు – వీరు వివిధ ప్రాంతాల్లో ఉండడం వల్ల స్వయం సహాయ బృందాలుగా ఏర్పడటానికి అనుకూలంగా లేదు. స్వయం ఉపాధి, విద్య అవసరాల కోసం ఆర్థిక సహాయం లేదా ఋణం తీసుకోవడానికి వీరు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం – జాతీయ వికలాంగుల ఆర్థిక, అభివృద్ధి సంస్థ (NHFDC) ని 24-01-1997 తేదీన 400 కోట్ల రూపాయల అధీకృత వాటా మూల ధనంతో ఏర్పాటు చేసింది. కంపెనీల చట్టం -1956 (2013 కంపెనీల చట్టం లోని 8వ సెక్షన్) క్రింద లాభాపేక్ష లేని సంస్థ గా – ఈ కంపెనీ ని నమోదు చేశారు. 18 సంవత్సరాలు నిండి 40 శాతం కి పైగా వైకల్యం కలిగిన భారతీయ పౌరులకు NHFDC రాయితీతో కూడిన ఋణాలు ఇస్తుంది. NHFDC నుండి రాయితీ తో కూడిన ఋణం పొందడానికి – PwDsలకు గరిష్ట వయోపరిమితి లేదు. ఈ సంస్థ నిర్వహిస్తున్న పథకాలు, కార్యక్రమాలను రెండు రకాలుగా విభజించవచ్చు. (i) PwDs కు రాయితీతో కూడిన ఋణాలను అప్పు గా ఇవ్వడం (Credit Based), (ii) PwDs కు ఋణాలకు బదులు గ్రాంట్ గా ఆర్థిక సహాయం చేయడం (Non-Credit Based).

### i) ఋణాల రూపంగా (Credit Based) :

### a. స్వయం ఉపాధి ఋణాలు :

PwDs స్వయం ఉపాధి ప్రోజెక్టు లను ప్రారంభించడానికి వీలుగా – వారు తీసుకునే ఋణం మొత్తాన్ని బట్టి – 5 నుంచి 8 శాతం వరకు వడ్డీతో 25 లక్షల వరకు రాయితీతో కూడిన ఋణాలు ఇస్తారు. ఈ ఋణాలను గరిష్టంగా 10 సంవత్సరాల లోపు తిరిగి చెల్లించాలి.

### b. విద్యా ఋణాలు :

ఆశక్తి గల PwDs విద్యార్థులకు ఉన్నత విద్య కోసం అత్యధిక రాయితీ తో విద్యా రుణాలను – కేవలం 4 శాతం వార్షిక వడ్డీ రేటుతో అందజేస్తారు. వైకల్యం గల విద్యార్థుల స్వదేశీ చదువులకు 10 లక్షల రూపాయల వరకు, అలాగే విదేశాలలో చదువులకు 20 లక్షల రూపాయల వరకు – ఈ విద్యా ఋణాలు అందజేస్తారు. ఈ ఋణాలను గరిష్టంగా 7 సంవత్సరాలలో తిరిగి చెల్లించవచ్చు. చదువు పూర్తయిన ఒక ఏడాది తర్వాత – లేదా – ఉద్యోగం లో చేరిన ఆరు నెలల తర్వాత – ఈ రెండింటి లో ఏది ముందయితే – అప్పటినుంచి ఈ రుణాల చెల్లింపు వాయిదాలు ప్రారంభమవుతాయి.

**c. సూక్ష్మ (Micro) ఆర్థిక సహకారం:**

ఆదాయాన్ని సమకూర్చుకునే కార్యక్రమాలను ప్రారంభించడం కోసం లేదా ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కొనసాగించడం కోసం PwDs జనాభాలో ఉన్న బలహీన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించడమే ఈ ఋణాల లక్ష్యం. ఈ పథకాన్ని ముఖ్యంగా ప్రభుత్వేతర సంస్థ (NGO)ల ద్వారా అమలుచేస్తున్నారు. ఒక్కొక్క PwDsకి గరిష్టంగా 50 వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ఒక్కొక్క NGO కి 10 లక్షల రూపాయల వరకూ ఋణాలు ఇస్తారు. ఈ విధంగా ఒక్కొక్క NGO – 20 మంది PwDs కి సహకారం అందించవచ్చు. ఈ ఋణాలకు వడ్డీ రేటు కేవలం 5 శాతం వరకు మాత్రమే ఉంటుంది. ఈ ఋణాలను గరిష్టంగా మూడేళ్ళ లోపు తిరిగి చెల్లించాలి.

**ii) గ్రాంటు రూపంగా (Non-Credit Based) :**

**a. PwDs కు నైపుణ్య శిక్షణ :**

ఈ పథకం కింద PwDs కు నైపుణ్యం లో శిక్షణ కోసం NHFDC గ్రాంటు ఇస్తుంది. దీనితో పాటు శిక్షణ తీసుకునే PwDs కు శిక్షణా కాలంలో నెలకు 2,000 వేల రూపాయల చొప్పున ఉపకార వేతనం కూడా ఇస్తారు.

**b. ఉపకార వేతనాల పథకం :**

PwDs కు ఉపకార వేతనాలు ఇచ్చే పథకాన్ని నిర్వహించే బాధ్యతను – సంబంధిత మంత్రిత్వశాఖ – NHFDC కి అప్పగించింది. ప్రస్తుతం ఈ పథకం క్రింద సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులు చదువుకునే 2,500 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు – NHFDC – ఉపకార వేతనాలను పంపిణీ చేస్తోంది.

**i). ఋణాల పంపిణీ :**

NHFDC ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు – ఋణాల పథకం కింద – 1,26,000 మంది ప్రత్యేక నైపుణ్యం గలవారికి – 694 కోట్ల 29 లక్షల రూపాయల మేర ఋణాలు విడుదల చేసింది.

**ii). నైపుణ్య శిక్షణ :**

NHFDC ఇంతవరకు – 36,616 మంది దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ కోసం 46 కోట్ల 21 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయాన్ని – గ్రాంటు రూపంలో మంజూరు చేసింది. 2015–16లో – 17,000 నుండి 20,000 మందికి నైపుణ్యంలో శిక్షణ ఇవ్వాలని ఈ సంస్థ లక్ష్యంగా నిర్ణయించుకుంది.

**iii). ఉపకార వేతనాలు :**

ట్రస్ట్ ఫండ్ ఉపకార వేతనాల పథకం కింద 2011–12 నుండి ఇంతవరకు – NHFDC – 47 కోట్ల 94 లక్షల రూపాయలు విడుదల చేసింది. సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న దివ్యాంగుల 7,117 మంది కొత్తవారు కాగా – 1,097 మందికి గతంలో ఇచ్చిన ఉపకార వేతనాలను కొనసాగించారు.

సాంకేతిక విద్యా, వృత్తి విద్యా కోర్సులు చేస్తున్న వారికోసం – NHFDC జాతీయ ఉపకార వేతన నిధి కింద 2009–10 నుంచి ఇంతవరకు – 3 కోట్ల 51 లక్షల రూపాయలు విడుదల చేసింది. వీరిలో 2,827 మంది కొత్తవారు కాగా, 101 మంది పాతవారికి ఈ ఏడాది కూడా కొనసాగించారు. NHFDC రాయితీ రుణాల అమలును మరింత వేగంగా అమలుచేసేందుకు – NHFDC ....... ..... క్రింది చర్యలను ప్రారంభించింది.

భవిష్యత్తులో NHFDC ని విస్తరించేందుకూ, ఎక్కువ సంఖ్యలో PwDs కు ఆర్థిక చేయూతను అందించేందుకూ – దిగువ పేర్కొన్న కొన్ని భారీ చర్యలు చేపట్టాలని – కార్పొరేషన్ – ఒక ప్రణాళిక సిద్ధం చేసింది.

**i). బ్యాకెండ్ సబ్సిడీ పథకం :**

PwDs సాధికార శాఖతో సంప్రదించిన అనంతరం NHFDC రుణాల కింద బ్యాకెండ్ సబ్సిడీని ప్రవేశపెట్టాలని కార్పోరేషన్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ ప్రణాళికను భారత ప్రభుత్వం ఆమోదిస్తే – PwDs – తాము తీసుకున్న రుణంలో 35 శాతం వరకు ప్రయోజనం పొందుతారు.

**ii). బ్యాంకులతో అనుసంధానం :**

NHFDC తన పరిధిని విస్తరించాలనే ఉద్దేశ్యంతో వివిధ బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో – భాగస్వామ్య బ్యాంకు శాఖల ద్వారా – PwDs రాయితీ రుణాలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది. NHFDC ఇప్పటికే 5 బ్యాంకులు (పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, IDBI బ్యాంకు, బ్యాంక్ అఫ్ బరోడా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్)లతో ఒప్పందాలపై సంతకాలు చేసింది. వీటితో పాటు – ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, అస్సాం రాష్ట్రాలలోని – 18 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులతో కూడా – NHFDC ఒప్పందాలపై సంతకాలు చేసింది. ■

## నూతన శీర్షిక

**యోజన తెలుగు మాసపత్రిక మే, 2016 సంచిక నుండి పాఠకుల స్పందనలను ప్రచురించనున్నది. యోజన పాఠకులు, చందా దారులు, శ్రేయోభిలాషులు పత్రికలో వచ్చే వ్యాసాలపై తమ సందేహాలు, సూచనలు, స్పందనను లేఖల రూపంలో తెలియచేయగలరు. యోజన నాణ్యతను మరింత మెరుగు పరచడానికి మీ స్పందన ఎంతో ఉపకరిస్తుంది. మీ అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలను వెంటనే క్రింది అడ్రసుకు పోస్టు కార్డుపై రాసి పంపగలరు.**

**The Senior Editor,**
**Yojana (Telugu),**
**205; Second Floor, CGO Towers;**
**Kavadiguda, Hyderabad - 500 080.**

*– సీనియర్ ఎడిటర్, యోజన.*

# ప్రత్యేక అవసరార్థులకు సామాజిక హోదా - వ్యూహాలు



**ఒక విధంగా చూస్తే వికలాంగులు ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్దమైనారిటీ సమూహంగా ఉన్నారు. వివిధ వైకల్యాలతో ఉన్న వికలాంగులకు వారి నైపుణ్యం సృజన, సామర్థ్యం బయిటికి రావడానికి సమాజం అవకాశం ఇవ్వాలి. 20 శతాబ్దం రెండో అర్థభాగంలో చాలా దేశాలలో అక్కడి ప్రభుత్వాలు వికలాంగుల పునరావాసం, వైద్య చికిత్సలు, వివిధ అంశాల కోసం స్థానికంగా ఉండే స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకుంటున్నాయి. భారత ప్రభుత్వం వికలాంగులకు పునరావాసం - సంక్షేమాన్ని ఒక బాధ్యతగా గుర్తించింది.**

సమాజంలో వికలాంగులు దీర్ఘకాలంగా వివక్షతకు, సాంఘిక బహిష్కరణకు గురయ్యారు. వివిధ అంశాలు వారి వెనుక బాటుతనానికి కారణమయ్యాయి. వికలాంగులకు తగిన శిక్షణ, అలవాట్లు కలగ చేయడం ద్వారా వారికి సామాజిక హోదా కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ బ్యాంక్ కూడా వికలాంగులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఇవ్వటం, అభివృద్ధి ప్రక్రియలో వారికి భాగం కల్పించాలని సూచిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే వికలాంగులు నిర్లక్ష్యానికి గురి అవుతున్నారు. అభివృద్ధిలో చోటుదొరకక, నిస్పృహకు లోనవుతున్నారు. ఒక విధంగా చూస్తే వికలాంగులు ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్దమైనారిటీ సమూహంగా ఉన్నారు. అయితే ఈ దిశగా గుర్తింపు లభించటం లేదు.

20 శతాబ్దం రెండో అర్థభాగంలో చాలా దేశాలలో అక్కడి ప్రభుత్వాలు వికలాంగుల పునరావాసం, వైద్య చికిత్సలు, వివిధ అంశాల కోసం స్థానికంగా ఉండే స్వచ్ఛంధ సంస్థల సహాయం తీసుకుంటున్నాయి. భారతదేశంలో కూడా స్వాతంత్ర్యం తరువాత భారత ప్రభుత్వం వికలాంగులకు పునరావాసం - సంక్షేమం ఒక బాధ్యతగా గుర్తించింది. వికలాంగుల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలకు, పథకాలకు రూపకల్పన చేసింది. దేశంలో వైకల్యాలున్నా - మనుషులు వివిధ సామాజిక అడ్డంకులు ఎదుర్కుంటున్నారు. ఈ అడ్డంకులు భౌతికంగా సామాజికంగా ఉంటున్నాయి. వికలాంగులు సమాజం యొక్క ప్రతికూల వైఖరికి గురి అవుతున్నారు. ప్రస్తుతం సమాజంలో వికలాంగుల గురించి చులకన భావం ఉంది. వారి వైకల్యం గత జన్మలో చేసుకున్న పాపమని, కర్మని అనుభవించాల్సిందేనని కొందరంటుంటారు. ఇది భగవంతుడు విధించిన శిక్ష అని అంటుంటారు. ఇలాంటి అభిప్రాయాలున్నా కొందరివల్ల వికలాంగుల అభివృద్ధి కుంటుపడుతోంది. వికలాంగులతో పోలిస్తే సాధారణ ప్రజలు ఎక్కువ ప్రతికూల ఫలితాలు అనుభవిస్తారు. అయినప్పటికీ వికలాంగుల పట్ల వారిదృక్పథం మారదు. వికలాంగులు, వారి తల్లి తండ్రులు, వారి కుటుంబాలు సమాజానికి భారం అనుకుంటారు. ఇలాంటి ప్రతికూల ధోరణుల వల్ల వికలాంగులు సాంఘిక బహిష్కరణ ఎదుర్కొంటారు. వాస్తవంగా చెప్పాలంటే వైకల్యం వల్ల వికలాంగులు వెనుకబాటు తనానికి గురి

**డాక్టర్ సంధ్యా లిమాయే,** అసోసియేట్ ప్రొఫెసర్, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబాయి.
E-mail: slimaye@tiss.edu

అవుతున్నారు. కులం, జాతి, మతం, ప్రాంతం ఏదైనా శారీరక సామర్థ్యం లేని వారిని వైకల్యం ఉన్నట్లుగా చూస్తున్నారు. వికలాంగురాలైన మహిళ గృహిణిగా, తల్లిగా, భార్యగా తన విధులు నిర్వర్తించుకోలేదని భావిస్తున్నారు. అలాగే వికలాంగులైన పురుషులను కూడా సమాజం ఇదే విధంగా పరిగణిస్తోంది. శారీరకంగా, మానసికంగా, అత్యంత వేధింపులకు గురౌతున్నారు. అలాగే వికలాంగులపై భౌతిక దాడులు, లైంగిక వేధింపులు కూడా జరుగుతున్నాయి.

సాధారణంగా ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునేటప్పుడు విద్యార్థులకు స్నేహాలు, క్రీడల ద్వారా ఏర్పడతాయి. ఐతే ఇదే సమయంలో వైకల్యం ఉన్న పిల్లలు ఆటల్లో వెనకబడతారు. సామర్థ్యం ఉన్న పిల్లలకు కుటుంబంలోని పెద్దల ద్వారా, తల్లి దండ్రుల ద్వారా వికలాంగుల గురించి కొన్ని విషయాలు తెలుస్తాయి. దాంతో వారికి పాఠశాల స్థాయి నుంచే కొంచెం దూరంగా ఉండటం అలవాటు అవుతుంది. మరో పక్క కొత్త స్నేహాలు పొందడానికి వైకల్యంతో ఉన్న పిల్లలకు కష్టాలు మొదలౌతాయి. బధిర విద్యార్థులకు తమ తెలివితేటలు, సృజన ప్రదర్శించుకోవడం కష్టం అవుతుంది. సరైన స్నేహితులు దొరకక సతమతం అవుతుంటారు. సమాజంలో గుర్తింపు లేక నిస్పృహకు లోనౌతుంటారు. వీరికి అతి పెద్ద సమస్య ఏమిటంటే తమ విషయపరిజ్ఞానాన్ని నలుగురికి విస్తృతంగా చెప్పకోలేక పోవటం. కాబట్టి వివిధ వైకల్యాలతో ఉన్న వికలాంగులకు వారి నైపుణ్యం సృజన, సామర్ధ్యం బయిటికి రావడానికి సమాజం అవకాశం ఇవ్వాలి.

వికలాంగులు కోరుకునే విద్య, ఉపాధి, సమాజంలో నిర్మణాత్మక సంబంధాలు కల్పించినట్లయితే వారు ఉన్నతమైన స్థానానికి ఎదుగుతారు. లేని పక్షంలో వారు నిరాశ నిస్పృహలకు లోనౌతారు. వికలాంగులకు సరైన ప్రోత్సాహం, ఆదరణ లేకపోవడంతో వారు ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు తనాన్ని చూస్తున్నారు. నైపుణ్యం, సామర్థ్యం ఉన్న ఎంతో మంది వికలాంగులు కుటుంబ ప్రోత్సాహం, ప్రభుత్వం చేయుత లేకపోవడంతో వెనుక బడ్డారు. సకాలంలో సరైన చర్యలు చేపట్టి చేయూతనందిస్తే వారు స్వయం సమృద్ధి సాధించి, పదవీ విరమణ తర్వాత కూడా సుఖంగా జీవనం సాగించే వీలుంది. వైకల్యం ఉన్న చాలామంది స్నేహ పూర్వక పరిసర వాతావరణం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు చూస్తే సరైన రవాణా వ్యవస్థ, ముంబై మహానగరంలో వికలాంగులు ప్రయాణించడానికి అనువుగా లోకల్ రైళ్లు లేవు. అలాగే అక్కడి స్థానిక రైల్వే స్టేషన్లలో వికలాంగులకు మౌలిక వసతులు లేవు. వైకల్యం లేని సాధారణ ప్రజలు రైళ్లలో ఎలా ప్రయాణిస్తున్నారో, వికలాంగులు కూడా సురక్షితంగా ప్రయాణం చేసే హక్కు ఉంది. ఇందుకోసం రైల్వే బోర్డును ప్రయాణ సదుపాయాల కోసం వారు అడగాల్సిన అవసరం ఉంది.

వివిధ లోపాలతో ఉన్నా వికలాంగుల అవసరాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దగ్గర ఒక విధానం ఉంది. ప్రణాళికలు కూడా ఉన్నాయి. అయితే వికలాంగులు కాని వ్యక్తులు – ప్రభుత్వ చేయూత గురించి వికలాంగులకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అలా జరగక పోవడం వల్ల సమాజంలో ఒక విధమైన నిరాదరణకు వికలాంగులు గురౌతున్నారు.

**వ్యూహాలు:**

వికలాంగులకు సామాజిక హోదా కల్పించి వారిని అన్ని విధాలుగా ఎదిగేలా చేయాలంటే సమాజం తన వంతు బాధ్యత తీసుకోవాలి. వికలాంగులు తమ హక్కులు కోల్పోయి దోపిడీకి, అణచివేతకు గురౌతున్నారు. ఇది సమసి పోవాలంటే పౌరులుగా ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. ఇంట్లోను, సమాజంలోను, పనిచేసే చోట వికలాంగులకు ప్రోత్సాహం, అవకాశం ఇవ్వాలి. వికలాంగుల చుట్టు ఉన్న అడ్డుగోడలు తొలిగి పోవాలంటే ప్రభుత్వంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి. సమాజంలో వివిధ హోదాల్లో ఉన్న ఉద్యోగులు, ఆరోగ్య నిపుణులు, విద్యావేత్తలు, స్థానిక సంక్షేమ కమిటీలు వీరందరు కూడా తమవంతు కృషిని తోడ్పాటు అందించాలి. ఈ దిశగా కృషి చేస్తే వికలాంగులు సామాజిక హోదా పొందుతారు.

తగినన్ని నిధులు కేటాయించి సమగ్రమైన ప్రణాలిక రూపొందించి అమలు చేయడం ద్వారా వికలాంగుల ప్రగతికి బాట వేసినట్లవుతుంది.

1. వివిధ రకాల వైకల్యాలు ఉన్నవారిని చైతన్య పరిచే కార్యక్రమాలు రూపొందించటం. వారి సామర్థ్యాలు, అవసరాల గురించి వాటాదారులకు అవగాహన కల్పించటం.
2. వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధి అధికారులు, స్థానిక నాయకులతో వికలాంగులకు అంతర్గత శిక్షణ ఇప్పించడం వారిలో ఉన్న నైపుణ్యాల గురించి తెలియజేసి వారిని ఉత్సాహ పర్చటం వారిలో సానుకూల దృక్పథం పెంచటం.
3. వికలాంగులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాల్సిన అవసరం ఉంది. వారి నైపుణ్యాలను ప్రోత్సాహించి వారు స్వయం సమృద్ధి సాధించేలా చూడటం
4. వివిధ రకాల వైకల్యాలతో ఉన్న వికలాంగులను చైతన్య పరచటం. వారి పిల్లలకు వైకల్యం – దానిని ఎదుర్కోవటంపై కోర్సులను బోధించటం వాటితో పాటు బి.ఇడి., ఎం.ఇడి కోర్సులను వారికి ఇచ్చే శిక్షణలో భాగంగా చేయటం.

*తరువాయి 33వ పేజీలో...*

విశిష్ట వ్యాసం

# సంక్షేమంకన్నా సౌకర్యం ముఖ్యం



**వైకల్యం, సౌకర్యం ఈ రెండూ ఏ నిష్పత్తిలో ఉండాలంటే... విలోమానుపాతంలాగా సౌకర్యాల స్థాయి పెరిగేకొద్దీ వైకల్యం తగ్గుముఖం పట్టాలి. వైకల్యం ఉన్నవారికి సౌకర్యాల కల్పన ప్రస్తుతం ప్రధానంగా సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ పరిధిలో (MSJE) ఉంది. ఎందుకంటే ఇది కేవలం వైకల్యం ఉన్న సమస్యగా భావించడంవల్ల. కానీ ఇది ప్రజాబాహుళ్యంలో పలువురు లబ్ధిపొంద గలిగిన అంశం. దీనిలో అనేక మంత్రిత్వ శాఖల ప్రమేయం అవసరం ఉంటుంది.**

వైకల్యం ఉన్నవారిని మనం చనువుగా చేరదీసి మనలో కలుపుకోవాలంటే– ముందుగా వారికి తగిన సౌకర్యాల కల్పనకు మనం అన్ని విధాలుగా సిద్ధపడిఉండాలి. ఇది ముందస్తు షరతుగా పనిచేయాలి. అప్పుడు వైకల్యం ఉన్నవారు స్వతంత్రంగా బతకగలగడానికి, వారి బంధుమిత్రులతో కలిసి అన్ని వ్యవహారాల్లో పాలుపంచు కోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. వైకల్యం, సౌకర్యం ఈ రెండూ ఏ నిష్పత్తిలో ఉండాలంటే... విలోమానుపాతంలాగా సౌకర్యాల స్థాయి పెరిగేకొద్దీ వైకల్యం తగ్గుముఖం పట్టాలి. అలా సౌకర్యాల కల్పన అన్నది అంతర్గతంగా ఒక హక్కుగా భావించిననాడు కేవలం వైకల్యం ఉన్నవారే కాదు, అధిక సంఖ్యలో ఉండే వయోవృద్ధులు కూడా ప్రయోజనం పొందుతారు.

సౌకర్యాల కల్పన భావనకు మూలం– వైకల్యంఉన్నవారితో కలిసి స్వతంత్రంగా బతికే విధానాన్ని ఒక ఉద్యమంగా చేపట్టి – వారు ఎటువంటి అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా తిరగగలిగే వాతావరణం సృష్టించాలన్న వాదనతో మొదలై – ప్రపంచమంతా ఒకే తరహా ఆలోచనతో, ఒకే సౌకర్యాల నమూనాతో ముందుకు సాగాలన్న తీర్మానం చేయడంలో ఉంది. విశ్వవ్యాప్తంగా ఒకే సౌకర్యాల నమూనా అంటే – అందరికీ నిష్పక్షపాతంగా వర్తించేలా, అందరినీ కలుపుకునిపోయేవిధంగా, సామాజిక–ఆర్థిక–సాంస్కృతిక నేపథ్యాల ఆధారంగా ఏర్పడే తారతమ్యాలకు, లింగభేదం వంటి కారణాలకు సరితూగేవిధంగా నమూనా ప్రక్రియలు ఉండాలన్న భావన. అంటే వైకల్యం ఉన్నవారికి 'ప్రత్యేక' నమూనా అన్న భావనలకు పూర్తి విరుద్ధంగా అందరికీ వర్తించేవిధంగా ఒకే నమూనా అన్న ఆలోచన. భవనాలు కావొచ్చు, విధానాలు, సాంకేతికత, కొత్త ఉత్పత్తులు ఏవైనా సురక్షితంగా, భద్రంగా.... ప్రత్యేక అవసరాలున్నవారికి 'ప్రత్యేకం'గా కాకుండా అందరూ ఉపయోగించేలా రూపొందించడం. దీనివల్ల జరిగే మేలు ఏమిటి? ఆర్థికంగా అందరూ భరించగల సౌకర్యం అందుబాటులో ఉండడం, మరోవిధంగా చెప్పాలంటే..వైకల్యం ఉన్నవారికోసం ప్రత్యేకంగా చేసే ఏర్పాట్ల ఖర్చును అందరూ భరించేలా చేయడం.

ప్రపంచస్థాయిలో సమాన అవకాశాల కల్పనకు ఐక్యరాజ్యసమితి రూపొందించిన నిబంధనలలోని 5వ అంశం (1983) పర్యావరణ, సౌకర్యాలపై ప్రామాణిక, పటిష్ఠ మార్గ దర్శకత్వం అందించింది. సౌకర్యాలను సాధారణ సూత్రంగా, నిర్దిష్ట అధికరణగా

**శివానీ గుప్తా,** యాక్సెస్ ఎబిలిటి సంస్థ.
E-mail: shewany@gmail.com

చేర్చాలని ఇటీవలే వైకల్యం ఉన్న వ్యక్తుల హక్కులకు సంబంధించి ఐరాస జరిపిన సదస్సు అభిప్రాయ పడింది. సాధారణ సూత్రంగా అంటే – సదస్సు తీర్మానించిన అధికరణల అమలులో సౌకర్యాల అంశాన్ని విధిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. నిర్దిష్ట అధికరణగా అంటే సౌకర్యాలకు సంబంధించి అధికరణ-9ని వాక్స్వాతంత్ర్యానికి సంబంధించిన అధికరణ -21తో, సమాచారాన్ని పొందే స్వాతంత్ర్యంలో, సౌకర్యాలపై సంపూర్ణ అవగాహన కోసం 'వ్యక్తిగత చలనానికి' సంబంధించిన అధికరణ -20తో సమన్వయం చేసుకుని చూడాల్సి ఉంటుంది.

సాధారణ నియమాలకు సంబంధించిన అధికరణ-4..వైకల్యంఉన్న పౌరులందరికీ సౌకర్యాల కల్పనకు రాష్ట్రాలకు దిశానిర్దేశం చేస్తుంది. సౌకర్యాల కల్పన అనే భావనలోని అభ్యుదయ అంశాన్ని గుర్తించేటట్లు చేస్తుంది. ప్రాంతీయ స్థాయిలో 2013-2022లో పాటించిన "వైకల్యం ఉన్న వ్యక్తుల దశాబ్దం" ఈ అంశాలకు ప్రాధాన్యత ఇచ్చింది. ఈ తీర్మాన ప్రకటనలను భారత్ కూడా ఆమోదించినందున ఈ లక్ష్యాన్ని సాధించడానికి ''సుగమ్య భారత్ అభియాన్‌ను" ప్రారంభించింది.

## సుగమ్య భారత్ అభియాన్– Accessible India Campaign (AIC)

సమ్మిళిత సమాజంలో వైకల్యం ఉన్న వ్యక్తులు సమాన అవకాశాలు పొందడానికి, స్వతంత్రంగా జీవించడానికి, జీవితంలోని అన్ని రంగాల్లో పూర్తిగా పాల్గొనడానికి వీలు కల్పించేవిధంగా సార్వజనీన లక్ష్యాన్ని సాధించడానికి – భారత్‌లో దేశమంతటా నిర్వహించడానికి ఉద్దేశించినదే సుగమ్య భారత్ అభియాన్ (AIC). సామాజిక న్యాయం, సాధికారత వ్యవహారాల మంత్రిత్వశాఖ(MSJE)లోని వైకల్యం ఉన్నవారికి సాధికారత కల్పించే వ్యవహారాలు పరిశీలించే విభాగం (DEPwD) ఈ ప్రచారాన్ని ప్రారంభించింది.

వైకల్యం ఉన్నవారికి రవాణా వ్యవస్థలోకానీ, సమాచార వ్యవస్థలో కానీ ఉన్న సౌకర్యాలను పెంచడానికి ఈ ప్రచారం తోడ్పడుతుంది. దీనిని బహుముఖ వ్యూహంతో చేపట్టాలని ప్రతిపాదించారు.

(ఎ) నాయకులద్వారా ప్రచారం

(బి) జనబాహుళ్యంలో చైతన్యం తీసుకురావడం

(సి) చర్చాగోష్ఠుల ద్వారా సామర్థ్యం పెంపు

(డి) అడ్డంకుల తొలగింపు (చట్టపరమైన తదితర)

(ఇ) ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాల్లో కార్పొరేట్‌రంగ ప్రయత్నాలను సానుకూలంగా మలచుకోవడం ఈ ప్రచారాన్ని అమలుపరచడానికి సాధికార విభాగం పలు రాష్ట్రాల్లో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంటుంది.

దివ్యాంగులకు వాస్తవంగా అందాల్సిన సౌకర్యాలకు సంబంధించి ఇంత ప్రాధాన్యత ఇవ్వడం దేశచరిత్రలో ఇదే ప్రథమం. అందువల్ల దీనిని దేశప్రజలంతా హర్షించారు. మరింత సౌకర్యవంతమైన భవిష్యత్‌కు ఈ ప్రచారం ఒక నాంది మాత్రమే. దీనివల్ల దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన బాగా పెరుగుతుంది. దీనిలో ఉత్తేజకరమైన అంశం ఏమిటంటే – కేవలం శారీరక వైకల్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రచారాన్ని నిర్వహించడం లేదు. సమాచారంతో సహా అన్ని రంగాలలో సమగ్ర దృష్టితో చేపడుతున్న కార్యక్రమం ఇది.

## సవాళ్ళు, ఇబ్బందులు :

* సౌకర్యవంతంగా ఉండడానికి అవసరమైన ప్రమాణాలను పాటించాలంటే కనీసంగా ఉండాల్సినవేమిటో స్పష్టత లేదు. అది రవాణా లేదా సమాచారం లేదా మరేదైనా వ్యవస్థ కావచ్చు. దేశంలో రవాణా, మౌలిక సదుపాయాలకు సంబంధించి సౌకర్యవంతమైన ప్రమాణాలను అభివృద్ధిపరచడానికి లక్ష్యాలున్నా, రవాణా వ్యవస్థలో అటువంటి ఛాయలేవీ కనబడడంలేదు. దీనికి రకరకాల మార్గదర్శకాలున్నాయి. కానీ వాటిలో ఏవి తప్పని సరో తెలపకపోవడంతో నిర్మాణరంగంలోని వారూ, కార్యక్రమాల నిర్వాహకులూ గందరగోళంలో ఉంటున్నారు.
* వైకల్యం ఉన్నవారికి కల్పిస్తున్న సౌకర్యాలతనిఖీ విస్తృతంగా చేయాలనేది ప్రచారంలో ఒక ప్రధాన అంశం. కానీ అలా తనిఖీచేయగల అర్హత ఉన్న పరిశీలకులు దేశంలో లేరు. దేశంలో అలా తనిఖీకి శిక్షణ ఇచ్చే ఏర్పాట్లుకూడా లేవు.
* ప్రచారం పూర్తిగా పట్టణ ప్రాంతాలను ఉద్దేశించే సాగుతున్నది తప్ప గ్రామీణప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దడానికి ఎటువంటి లక్ష్యాలు నిర్దేశించలేదు.
* ప్రభుత్వానికి సొంతంగా ఉన్న భవనాలు, వెబ్‌సైట్లు, రవాణా వ్యవస్థవంటి మౌలిక సదుపాయాలున్న ప్రాంతాలకే ప్రచారంలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది. ప్రజలకు సేవలు, సౌకర్యాలు అందించే ప్రైవేట్‌రంగం జోలికి ఈ ప్రచారం వెళ్ళడం లేదు. ఇటువంటి ప్రైవేటు రంగ సంస్థల్లో, సౌకర్యాలు కల్పించడానికి ప్రజాధనాన్ని ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వాలు సుముఖంగా ఉండడంలేదు. అయితే ప్రజాసేవలు అందించే ప్రైవేట్ రంగంలో -వైకల్యం ఉన్నవారికి ఏర్పాటుచేస్తున్న సౌకర్యాలను ప్రభుత్వం పరిశీలించవచ్చు.
* నగరాలలోపల, రెండునగరాల మధ్య నడిచే రవాణా వ్యవస్థ పౌరులకు చాలా సౌకర్యవంతంగా చౌకగా అందుబాటులో ఉంటుంది. అయితే ఇక్కడకూడా వైకల్యం ఉన్నవారికి సౌకర్యాల కల్పనలో ప్రాధాన్యత ఇవ్వడం లేదు.(బహుశా ఈ

రవాణా వ్యవస్థలో ఎక్కువ భాగం ప్రైవేటురంగం అజమాయిషీలో ఉండడంవల్ల కావచ్చు.)

* ప్రభుత్వరంగ మౌలిక సదుపాయాల్లో వైకల్యం ఉన్నవారికి సౌకర్యాల కల్పన లక్ష్యాలను సాధించడానికి అదనంగా పరికరాలు అమర్చడం, ఏర్పాటుచేయడం వంటివి ప్రచార వ్యూహంలో ఉన్నాయి. అయితే భవనాలుకానీ, రవాణా వ్యవస్థకానీ, సమాచార వ్యవస్థకానీ నిర్మాణదశనుంచే ఈ సౌకర్యాలు చేపట్టాలనే అవసరాన్ని దీనిలో చేర్చలేదు.

**ఎఐసి(AIC) ప్రచారపరిధి ఏమిటి?**

వైకల్యం ఉన్నవారికి సౌకర్యాలకల్పన ప్రస్తుతం ప్రధానంగా సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ పరిధిలో (MSJE) ఉంది. ఎందుకంటే ఇది కేవలం వైకల్యం ఉన్న సమస్యగా భావించడంవల్ల. కానీ ఇది ప్రజాబాహుళ్యంలో పలువురు లబ్దిపొంద గలిగిన అంశం. దీనిలో అనేక మంత్రిత్వ శాఖల ప్రమేయం అవసరం ఉంటుంది. అలా దీనిని తగినవిధంగా అమలుచేయాలంటే దానికి అవసరమైనవి...

**శాసనపరమైన సంస్కరణలు :**

వైకల్యం ఉన్నవారి హక్కుల చట్టంకాక, వీరికి వ్యవస్థలో సర్వత్రా సౌకర్యాలు ఏర్పాటుచేయాలంటే చాలా మంత్రిత్వ శాఖలకు సంబంధించిన అంశాల్లో మార్పులు తీసుకురావాల్సి ఉంటుంది. భవన నిర్మాణ నిబంధనలు, పట్టణ గ్రామాభివృద్ధి చట్టాలు, రోడ్డురవాణా, రైల్వేలు, పౌరయాన, జలరవాణా నిబంధనలు, ఇంటర్‌నెట్ నిబంధనలు, ప్రసారనియమాలు, విపత్తు నిర్వహణ చట్టాలు, గృహ నిర్మాణ చట్టాలు, సేకరణ చట్టాలు, విద్య, వైద్య, పర్యాటక, పోలీస్, న్యాయస్థానాలు, క్రీడలు, సాంస్కృతిక శాఖలకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సి ఉంటుంది.

కెనడా, ఐరోపాయూనియన్‌వంటి కొన్ని దేశాల్లో ఈ మేరకు చట్టాల్లో మార్పులు తెచ్చారు, మరికొన్ని దేశాల్లోమార్పులు తెస్తున్నారు.

**సానుకూల వాతావరణ సృష్టి :**

* సైగ(మూగ)భాషల భారత శిక్షణా సంస్థ, సమ్మిళిత, విశ్వనమూనాల జాతీయ శిక్షణా సంస్థలు ప్రతిపాదనల్లో ఉన్నాయి. వీటిని వీలైనంత త్వరలో ప్రారంభించాలి.
* భవనాల ప్రామాణికతల్లో, రవాణా వాహనాల నమూనాల్లో రవాణా వాహనాలను ఎక్కి దిగే ప్రదేశాల్లో ఇతర ప్రజాసేవకు సంబంధించిన అన్ని సౌకర్యాల్లో, ప్రమాణాల్లో కనీసం అనుసరించాల్సిన విధివిధానాలు ప్రకటించాలి.
* వైకల్యం ఉన్నవారికి సౌకర్యాల కల్పన అనేది చిన్న అంశమే అయినా భవన నిర్మాణ శాస్త్రం, ఇంజనీరింగ్, డిజైనింగ్, మేనేజ్‌మెంట్ తదితర అన్ని వృత్తి విద్యాకోర్సుల్లో దీనిని పాఠ్యాంశంగా చేర్చాలి. ఈ అంశంపై ప్రత్యేకంగా కోర్సులను కూడా అందుబాటులో ఉంచాలి.
* ప్రచార, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలో ఈ అంశాన్నికూడా చేర్చాలి. తగిన బడ్జెట్‌లు కేటాయించాలి.
* కొత్త భవనాలలోకి ప్రవేశించేవారికి ఇచ్చే సర్టిఫికేట్‌లలో అగ్నిప్రమాద నివారణ ఏర్పాట్లవంటివి తప్పనిసరిగా ఉన్నాయోలేదో చూసినట్లుగానే వైకల్యం ఉన్నవారికి తగిన సౌకర్యాలు ఉన్నవీ లేనివీ కూడా పరిశీలించి జారీ చేయాలి.

**ప్రభుత్వ సేకరణ :**

ఏ దేశంలోనైనా ప్రభుత్వమే అతి పెద్ద కొనుగోలుదారు. స్థూలదేశీయోత్పత్తి (జిడిపి)లో ఇది 20%-30%గా ఉంటుంది. ఈ సౌకర్యాల మెరుగుదల అమెరికా, ఐరోపా యూనియన్ వంటి కొన్ని దేశాల్లో విజయవంతంగా అమలవుతున్నది.

మనదేశంలోని సేకరణ చట్టాల్లో వైకల్యంఉన్న వారికి కల్పించే సౌకర్యాల ప్రస్తావన లేదు. ప్రభుత్వం దాని అవసరాలకు పెద్దఎత్తున కొనుగోళ్ళు చేస్తుంటుంది. కాబట్టి అవి కొనేముందు వైకల్యంఉన్న వారి వినియోగానికి కూడా పనికొచ్చేవిధంగా చట్టాలు సవరించి అమలుచేస్తే ఫలితాలు సానుకూలంగా ఉండడమేకాక, ప్రైవేటు రంగంలోని సరఫరాదారులు కూడా ప్రభావితమై అటువంటి ఉత్పత్తుల తయారీకి మొగ్గుచూపుతారు.

**ప్రైవేటురంగంకూడా,,,,**

ఇప్పుడు ప్రభుత్వాలుకూడా ప్రైవేటీకరణవైపు ఎక్కువగా మొగ్గు చూపుతుండడంతో ఈ సౌకర్యాల కల్పనను కూడా వారిక అప్పగించే పనుల్లో చేర్చాల్సి ఉంటుంది. ఇప్పుడున్న చట్టాల్లో ఆ వెసులుబాటు లేదు. అయినా ప్రైవేటు రంగానికి కూడా వైకల్యం ఉన్నవారి పట్ల ఒక నైతికబాధ్యత ఉంది కనుక ఆ సౌకర్యాల కల్పన విధిగా జరిగేటట్లు చూడాల్సి ఉంటుంది. చివరకు ఇంటర్‌నెట్ అందించే సేవలు కూడా వైకల్యం ఉన్న అందరికీ పనికొచ్చే విధంగా ఉండాలి.

**ఈ దిశగా కొన్ని సిఫార్సులు......**

* ప్రభుత్వరంగంలో ఏర్పాటుచేసే లిఫ్టులను ప్రైవేటురంగంవారు సమకూరుస్తారు. ఇవి వైకల్యంఉన్న వారందరికీకూడా తగినవిధంగా ఉండేటట్లు ప్రభుత్వం నిబంధన విధించాలి. ప్రజాధనాన్ని పెద్దఎత్తున ప్రభుత్వం ఖర్చు చేసేటప్పుడు ఇటువంటి నిబంధనలవల్ల లిఫ్టుల తయారీదారులు తప్పనిసరిగా ఈ సౌకర్యాలతో వాటిని రూపొందించాల్సి ఉంటుంది.
* అలాగే ప్రైవేటురంగం వారు అందించే సేవలకు ముందుగా ప్రభుత్వంనుండి అనుమతి(లైసెన్స్) పొందాల్సి ఉంటుంది. ఉదాహరణకు ప్రైవేట్

*తరువాయి 33వ పేజీలో...*

**అనారోగ్య జీవనం**

**మే 31, ధూమపాన వ్యతిరేక దినం సందర్భంగా:**

# ఎక్కడా పొగ త్రాగరాదు!




**సిగరెట్టును వెలిగించగానే, మొదటి పఫ్ చాలా ప్రమాదకరమైంది. అగ్గిపుల్ల నుండి వచ్చే పొగ, సిగరెట్టునుండి వచ్చేపొగ రెండూకలిసి ముక్కులో ఉండే మ్యూకస్‌ను దెబ్బతీస్తాయి. అంతేకాదు, సిగరెట్టునుండి వెలువడే వేడి, ముఖంపై నుండే చర్మానికి హానిచేస్తుంది. ముందుగా నోట్లోని పొగ పళ్ళమీద ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. కంటి క్రింద తిత్తులు ఏర్పడి, వయసుకుమించి కనబడతారు. మంచి నిద్రకు దూరమౌతారు. పొగలోనివేడి నోటిలోని జీవకణాలను చంపి, ఒక్కొక్క సారి డి.ఎన్.ఏ ను కూడ మార్చేస్తుంది.**

విసుగెత్తినా, ఒత్తిడిలో ఉన్నా, దానినుండి బయటపడటానికి పొగతాగటం చాలామందికి కద్దు. అయితే ఇలా విసుగునుండి బయటపడటానికి చేస్తున్న ప్రయత్నంతో మృత్యువును కౌగలించుకుంటున్నామని ఎందరికి తెలుసు? అదెలా అని మీరు అడగవచ్చు. అందుకే, నెమ్మదినెమ్మదిగా ఈ ధూమపానం మనలను ఎలామింగేస్తుందో ఇక్కడ విపులంగా చర్చించుకుందాము.

**మొదటి పీల్పు:**

సిగరెట్టును మొదటిసారి వెలిగించగానే, అది అగ్గి పుల్లతో కానీండి, లైటర్తో కానీండి, మొదటి పఫ్ చాలా ప్రమాదకరమైంది. అగ్గిపుల్ల నుండి వచ్చే పొగ, సిగరెట్టునుండి వచ్చేపొగ రెండూకలిసి ముక్కులో ఉండే మ్యూకస్‌ను దెబ్బతీస్తాయి. అంతేకాదు, సిగరెట్టునుండి వెలువడే వేడి, ముఖంపై నుండే చర్మానికి హానిచేస్తుంది. వయసుమీదపడినట్లు ముడుతలు, పెదవులు నల్లగా మాడిపోవడం వగైరాలన్నమాట! ఇక లోపలికి వెళ్ళిన పొగ ఏమిచేస్తుంది? ముందుగా నోట్లోని పొగ పళ్ళమీద ఎనామిల్ ను దెబ్బతీస్తుంది. కంటిక్రింద తిత్తులు ఏర్పడి, వయసుకుమించి కనబడతారు. మంచి నిద్రకు దూరమౌతారు. పొగలోనివేడి నోటిలోని జీవకణాలను చంపి, ఒక్కొక్క సారి డి.ఎన్.ఏ ను కూడ మార్చేస్తుంది. పొగలోని కర్బనము, ఇతర రసాయనాలు నోటి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ రసాయనాల వల్ల అంగుటి కూడ, తెల్లగామాడిపోయి, ముక్కులోని వాసనచూసే శక్తిని కోల్పోతాము. చిగుళ్ళ రంగు మారిపోయి, మాడిపోతాయి.

ఇక తరువాయి దశలో, పొగ గొంతులోకి ప్రవేశించగానే, గొంతు ప్రారంభాన్ని తాకుతుంది. ఇక్కడ అనేక రక్త నాళాలు, నాడులు కేంద్రీకృతమై వుంటాయి. ఈ పొగ తాకగానే ఇవన్నీ ముందుగా మొద్దుబారిపోతాయి. అంతేకాదు, గొంతులోని మ్యూకస్ కూడ ఎండిపోతుంది. దీనితో గొంతు ఇనెక్షన్లు అధికమౌతాయి. క్రమంగా పొగ గొంతునుండి లోపలకు వెళుతుంటే, ఇర్రిటేషన్, దగ్గు మొదలైనవి ప్రారంభమౌతాయి. ఆమాటకొస్తే, కేవలం సిగరెట్ మాత్రమే కాదు, ఎటువంటి పొగ అయినా, స్వరంలో గరుకుదనం వస్తుంది. దీనికన్నా ఎక్కువ ప్రమాదమేమంటే, గొంతు క్యాన్సర్! గొంతులో కణాలు నశించడం, విషపూరిత రసాయనాల ప్రభావం దీనికి కారణం. ఇక పొగ శ్వాసనాళంలోకి ప్రవేశిస్తే, ఊపిరితిత్తులు పొగచూరిపోతాయి. స్వరపేటిక ఇన్ఫెక్షన్‌కు గురవుతుంది. ఈ ధూమపానం ఆహారనాళాన్ని కూడ

**నాగశశాంక,** ఫ్రీలాన్సర్, హైదరాబాద్.
E-mail: NaagVsasi@yahoo.com

దెబ్బతీస్తుంది. పొగలోని హానికారక రసాయనాలు జీర్ణవాహికను అతలాకుతలం చేస్తాయి. దీనితో ఎసిడిటీ, అల్సర్లు కూడ పెరుగుతాయి. తరువాత స్థాయిలో పొగ శ్వాసకోశంలోకి ప్రవేశిస్తే, ఆ బాధ చెప్పనలవికాదు. గొంతులో కఫంకూడ విపరీతంగా తయారవుతుంది. పొగాకులో ఉండే కార్బన్ మోనాక్సైడ్ రక్తనాళాలలోకి చేరి, ఆక్సిజన్ ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఈ వాయువును అధికంగా పీలిస్తే, మరణం సంభవిస్తుంది. కార్బన్ మోనాక్సైడ్ శరీరంలోని ఆక్సిజన్‌ను హరించివేస్తుంది. తద్వారా అన్ని శరీరభాగాలూ సరిగా పనిచేయడం మానేస్తాయి.

అంతేకాదు, ధూమపానం మొత్తం శరీరంపై అనేకరకాల దుష్ప్రభావాలను చూపుతుంది. ఎలాగంటే, పొగను బయటకు వదలినప్పుడు, కర్బనము, పొగ శ్వాసనాళానికి అంటుకుంటాయి. గుండె జబ్బులకు, గుండెకు రక్తాన్ని చేరవేసే ఆటంకాలకూ కారణమవుతాయి. ఎముకల ధృఢత్వాన్ని తగ్గించి, ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులకు దారితీస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంపై తమ ప్రభావాన్ని చూపకుండా పొగ అడ్డుకుంటుంది.

కనుక మరోసారి సిగరెట్ వెలిగించే ముందు, ఈ విషయాలన్నీ గుర్తుచేసుకోండి. ఈ అలవాటును మానుకోడానికి కృతనిశ్చయం ఉండాలే కానీ, ఎన్నో మార్గాలున్నాయి. ఎంతోమంది ఎన్నోసార్లు సిగరెట్ మానేస్తున్నామని ప్రకటించి విఫలమౌతుంటారు. కానీ ఈక్రింది పద్ధతులను పాటిస్తే, మరోసారి అలా విఫలం కానక్కరలేదు. సాధారణంగా సిగరెట్ మానేస్తే, గుట్కా గానీ, మరింకేదైనా గానీ నమలడం అలవాటు చేసుకుంటారు. అయితే అవేమీ లేకుండా ఒకేసారి సిగరెట్ మానేయడాన్ని, కోల్డ్ టర్కీ విధానమంటారు. దీనిలో అవసరమైతే కొంత వైద్య సహాయం కూడ తీసుకోవలసిరావచ్చు. నికోటిన్‌కు అలవాటు పడ్డవారికి, దాని ప్రత్యామ్నాయాన్ని హానికర పరిణామాలు లేకుండ ఇవ్వవచ్చు. సిగరెట్ మానేయడం వల్ల ఒకవేళ మానసిక పరిణామాలేమైనా ఉంటే, వాటి నివారణకు వైద్య సహాయం తీసుకోవడం మరొక విధానం. ఎలక్ట్రానిక్ సిగరెట్ మరో మార్గం. మొత్తం మీద సిగరెట్ మానేయడం మరీ కష్టమైన విషయమేమీకాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ప్రకారం, 20వ శతాబ్దంలో ధూమపానం వల్ల, వంద మిలియన్లకు పైగా మరణించారు. అంటువ్యాధులు కాని అనారోగ్యాలలో, 60 శాతం పైగా ధూమపానం వల్లనే సంభవిస్తున్నాయి. ఈ ధూమపానానికి, మినహాయింపులేమీ లేవు. ధూమపానం చేసేవారి ఇళ్ళలో ఉండే పిల్లలు, రెండు లక్షలకు పైగా నేడు ఈ మహమ్మారి బారినపడుతున్నారు, కనుక నేటినుండే ధూమపానానికి వీడ్కోలు చెప్పి, క్యాన్సర్ మహమ్మారిని నియంత్రించండి. మనకున్న ఛాయిసల్లా, ధూమపానాన్ని వదిలేయడం, లేదా చావును కోరుకోవడం. ఎన్నో ప్రాంతాలలో ధూమపానం ఒక సంప్రదాయంగాకూడ కొనసాగుతున్నది. కనుక, మారుమూల/అట్టడుగు ప్రాంతాలకు కూడ ఈ సందేశం చేరాలి. ఎవరైనా సిగరెట్ మానుతుంటే ఈ విషయానికి వీలైనంత అధిక ప్రచారాన్నివ్వండి. అయితే ధూమపానం మానేసే ప్రక్రియలో తలనొప్పి, కడుపులో వికారం, వంటి సమస్యలు రావచ్చు. అలాంటివేమైనా ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించండి.

అయితే, సమస్యకు మరో కోణం ఏమంటే, దేశంలోని ప్రముఖ సిగరెట్ ఉత్పత్తిదారులైన ఐటిసి, గాడ్ఫ్రేఫిలిప్స్ వంటి సంస్థలు, ప్రభుత్వం విధించిన సిగరెట్ పెట్టెపై 85 శాతం స్థలన్నీ ఆరోగ్య హెచ్చరికలతో నింపాలన్న ఆదేశాన్ని వ్యతిరేకిస్తూ దీనివల్ల తమకు రోజుకు 350 కోట్ల నష్టం వస్తుందని అంటున్నాయి. ధూమపానం వల్ల శ్వాసకోసాలకే కాక, కళ్ళకు కూడా ఎంతో హాని జరుగుతుంది. ఈ అలవాటును నిరుత్సాహ పరచడానికి ప్రభుత్వం సిగరెట్లపై ఎక్సైజ్ సుంకాన్ని 118 శాతం పెంచింది. అయితే, 45.7 మిలియన్ల మంది సిగరెట్ తయారీలో ఉపాధి పొందుతున్నారు. పొగాకు వాడటం వల్ల వస్తున్న అనారోగ్యాలకు మనదేశ ప్రజలు ప్రతి సంవత్సరమూ 1,04,500 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ప్రతి సంవత్సరమూ దాదాపు పది లక్షలమంది ఈ పొగాకు వాడకం వల్ల మరణిస్తుంటే, వారిలో 85 శాతం సిగరెట్ తాగేవారి దగ్గరగా మసలే వారు అంటే, భార్య, పిల్లలు వంటి వారు అన్నమాట! ప్రతి సిగరెట్ తోనూ మన జీవిత కాల ఐదు నిమిషాలు తగ్గిపోతుందని పెద్దల మాట. కొన్ని కొన్ని పెద్ద సంస్థలైతే, సిగరెట్ తాగేవారిని ఉద్యోగంలో నుండి తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. చారిత్రాత్మకంగా చూస్తే, మనదేశంలో రెండు వేల సంవత్సరాల క్రితమే ధూమపాన ప్రియులున్నట్లు ఆధారాలున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి అంచనాల ప్రకారం ప్రపంచంలోని ధూమపాన ప్రియులలో 12 శాతం మంది మనదేశంలోనే ఉన్నారు. కేవలం పొగ తాగటంవల్ల మనదేశంలో ప్రతి రోజూ 90 వేల మంది మరణిస్తున్నారు. వీరిలో 900 మంది 30 సంవత్సరాల కన్నా తక్కువ వయసు వున్నవారు. కరొనరీ హార్ట్ డిసీజ్‌బీ పక్షవాతం, పెరిఫెరల్ వాస్కులర్ డీసీజ్‌బీ బెర్గర్స్ డీసీజ్ (ఈ వ్యాధిలో 20,30 సంవత్సరాల వారికే రక్తనాళాలలో రక్త ప్రవాహానికి ఆటంకాలు కలుగుతాయి); క్రోనిక్ అబ్స్ట్రక్టివ్ లంగ్ డీసీజ్‌బీ లంగ్ కాన్సర్; శ్వాసకోశ వ్యాధులు; యూరినరీ బ్లాడర్ కాన్సర్; పునరుత్పత్తి శక్తి గల వీర్యకణాలు తగ్గిపోవడం; ఏవైనా గాయాలు, వ్యాధులు వస్తే త్వరగా తగ్గకపోవడం వంటి అనేక వ్యాధులకు ధూమపానం కారణమవుతున్నది. కనుక,

ఈ సంవత్సరం ధూమపాన వ్యతిరేక దినం సంధర్భంగా ఇకపై ధూమపానం చేయమనీ, అరోగ్యాన్ని కాపాడుకుంటామనీ అందరం ప్రతిజ్ఞ చేద్దాం! ■



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్య శర్మ

1. "కిసాన్ సువిధ యాప్" వివరాలేవి?
   ఎ) దీన్ని మొబైల్‌ఫోన్ మీద డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
   బి) దీనివలన వ్యవసాయం, వాతావరణం సంబంధిత వివరాలు రైతుకి అందుతాయి.
   సి) వ్యవసాయ మార్కెట్‌ల స్థితి, క్రిమిసంహారక మందుల వివరాలు లభిస్తాయి. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు లభిస్తాయి.
   డి) పైవన్నీ ( రైతులకి చాలా రకాలుగా సహాయ పడుతుంది)
2. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
   ఎ) పాలసీ రెపోరేట్ : 6.5%
   బి) రివర్స్ రెపోరేట్ : 6.0%
   సి) బ్యాంక్ రేట్ : 7.0% డి) పైవన్నీ
3. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ్ జ్యోతి యోజన (DDUGJY) క్రింద ఏప్రిల్ 4 నుండి ఏప్రిల్ 10, మధ్యకాలంలో ఎన్ని గ్రామాలు విద్యుదీకణచేశారు?
   ఎ) 18,452 బి) 105
   సి) 7,233 డి) 5,579
4. చారిత్రక ఆధారల ప్రకారం హైదరాబాద్ వ్యవస్థాపకుడు మహమ్మద్ కులి కుతుబ్‌షా పుట్టినరోజు ఎప్పుడు? వివరాలేవి?
   ఎ) ఏప్రిల్ 4 (2016లో ఆయన 450వ పుట్టినరోజు జరిపారు)
   బి) హిజ్రి కాలెండర్ ప్రకారం ఆయన రంజాన్ మాసం 973 AHలో జన్మించారు.
   సి) ఇబ్రహీం కుతుబ్‌షా మరియు భాగీరథి ఆయన తల్లితండ్రులు. క్రీ.శ. 1591లో ఆయన చార్మినార్‌కి శంకుస్థాపన చేశాడు.
   డి) పైవన్నీ.
5. "బ్లూ ఎకానమీ" దేనికి సంబంధించినది?
   ఎ) సముద్రసంపద బి) పాల విప్లవం
   సి) హరిత విప్లవం డి) వంటనూనెల విప్లవం
6. నేషనల్ జియోసైన్స్ అవార్డ్-2014 ఎవరిచ్చారు?
   ఎ) ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్‌ఫర్మేషన్ సర్వీసెస్ (INCOIS) టీమ్
   బి) ISRO సి) BARC డి) DRDO
7. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపోరేట్ ఎంత తగ్గించింది? (ఏప్రిల్, 2016లో)?
   ఎ) 50 బేసిస్ పాయింట్స్
   బి) 25 బేసిస్ పాయింట్స్
   సి) 75 బేసిస్ పాయింట్స్
   డి) 100 బేసిస్ పాయింట్స్
8. నేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫ్రేంవర్క్ (NIRF) జాబితాలో మొదటిస్థానంలో IIT-M&JNU నిలిచాయి. NIRF విడుదల చేసిందెవరు?
   ఎ) మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్
   బి) రైల్వే మంత్రిత్వశాఖ
   సి) రక్షణ మంత్రిత్వశాఖ
   డి) సోషల్ జస్టిస్ & ఎంపవర్ మెంట్ శాఖ.
9. జమ్ము & కాశ్మీర్ తొలిమహిళ ముఖ్యమంత్రి ఎవరు?
   ఎ) నిర్మల్‌సింగ్.
   బి) మెహబూబాముఫ్తీ (56 ఏళ్ళ వయస్సు).
   సి) హర్ సిమ్రాత్ కౌర్ బాదల్.
   డి) మృదులా సిన్హా.
10. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
    ఎ) IMAGE : ఇన్నోవేషన్ ఇన్ మల్టీమీడియా యానిమేషన్, గేమింగ్ & ఎంటర్‌టైన్‌మెంట్ టెక్నాలజీ.
    బి) AVCGI : యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ & కామిక్స్ ఇండస్ట్రీ.
    సి) IP : ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ
    డి) పైవన్నీ (తెలంగాణ ICT పాలసీలో గల అంశాలు)
11. భారతదేశంలో 100 కోట్ల మందికి ఆధార్‌కార్డ్ నంబర్ ఇచ్చారు. దీని ఇతర వివరాలేవి?
    ఎ) UIDAI దీన్ని ఇస్తోంది.
    బి) తొలి ఆధార్ కార్డ్ 2010లో విడుదల చేశారు.
    సి) దీనిలోని వేలిముద్రలు, కంటిలోని ఐరిస్ (IRIS) యొక్క బయోమెట్రిక్‌కి సంబంధించిన డేటా అంశాలు ఎవరికీ ఇవ్వరు.
    డి) పైవన్నీ.
12. బచావత్ సారధ్యంలోని కృష్ణవాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్-1, (KWDT-I) ఏ రాష్ట్రాలకి ఎంత కృష్ణ నదినీటిని కేటాయించింది? (ఇది 2004 వరకు అమలులో ఉంది)
    ఎ) మహారాష్ట్ర 560 tmc లు.
    బి) కర్ణాటక 700 tmc లు
    సి) ఆంధ్రప్రదేశ్ 800 tmc లు
    డి) పైవన్నీ (దీన్నే KWDT-II కొనసాగించాలని కోరుతున్నది.
13. భారతదేశ ఎగుమతులు ఏ సంవత్సరంలో ఎంతెంత ఉన్నాయి? (US $ బిలియన్లలో).
    ఎ) 2014 ఆర్థిక సంవత్సరంలో : 314
    బి) 2015 ఆర్థిక సంవత్సరంలో : 310
    సి) 2016 ఆర్థిక సంవత్సరంలో : 260 (అంచనాల ప్రకారం)
    డి) పైవన్నీ (పరిశీలన : ఎగుమతులు పడిపోతున్నాయి).
14. ఎక్కడున్న క్రికెట్ గ్రౌండ్‌కి వెస్ట్ ఇండీస్ కెప్టెన్ డార్రన్‌సామ్మీ పేరు పెట్టబోతున్నారు?
    ఎ) సెయింట్ లూసియా (St. Lucia)
    బి) పోర్టులూయీ సి) విక్టోరియా
    డి) పోర్ట్ ఆఫ్ స్పెయిన్.
15. ఏప్రిల్ 5, 2016 బాబూ జగ్జీవన్ రామ్ జయంతి నాడు ప్రధానమంత్రి ప్రారంభించిన "స్టాండప్ ఇండియా" స్కీం వివరాలేవి?
    ఎ) SC/ST మహిళా ఎంటర్‌ప్రెన్యూర్లకి రూ. 10 లక్షల నుండి రూ. ఒక కోటి వరకు రుణాలు లభిస్తాయి.
    బి) భారతదేశం మొత్తం మీద 2.5 లక్షల ఎంటర్ ప్రెన్యూర్లు, ఈ రుణ సహాయం పొందుతారు.
    సి) ప్రతి బ్యాంక్ బ్రాంచ్ నుండి ఇద్దరు ఎంటర్ ప్రెన్యూయర్లకి రుణం లభిస్తుంది.
    డి) పైవన్నీ.

16 ఇటీవల సంపూర్ణ మద్య నిషేధం విధించిన రాష్ట్రం ఏది?
    ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బీహార్
    సి) పశ్చిమ బెంగాల్ డి) మహారాష్ట్ర

17. "గతిమాన్ ఎక్స్‌ప్రెస్" వివరాలేవి?
    ఎ) ఇది 5,400 HP ఎలక్ట్రిక్ లోకోమోటివ్ దీని టాప్ స్పీడ్ (Speed) 160 KMPH
    బి) ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ నుండి ఆగ్రా కంటోన్‌మెంట్ వరకు గల 200 కి.మీ. దూరాన్ని 100 ని॥లలో ప్రయాణించింది.
    సి) దీన్ని 05-04-2016 నాడు ప్రారంభించారు. డి) పైవన్నీ
18. నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్టీ కంపెనీని ఎంత నిధులతో ప్రారంభించనున్నారు? (కోట్ల రూపాయలలో)
    ఎ) 1,000 బి) 5,000
    సి) 10,000 డి) 15,000
19. రెడ్‌ఫ్లాగ్ (Red Flag) అనే ఎయిర్‌ఫోర్స్ ఎక్సర్‌సైజ్‌లో పాల్గొనటానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బృందం ఎక్కడికెళ్ళింది?
    ఎ) అలస్కా,USA బి) జైపూర్
    సి) జపాన్ డి) సీషెల్స్

20. వరల్డ్ T 20 మహిళల విజేత ఎవరు?
ఎ) వెస్టిండీస్ (కెప్టెన్ స్టాఫానీ టైలర్)
బి) ఆస్ట్రేలియా సి) ఇంగ్లాండ్
డి) బంగ్లాదేశ్
21. 2016లో వరల్డ్ T 20 పురుషుల విజేత ఎవరు?
ఎ) వెస్టిండీస్ బి) ఇంగ్లాండ్
సి) పాకిస్తాన్ డి) భారత్
22. రెండురోజుల న్యూక్లియర్ సెక్యూరిటి సమ్మిట్ (NSS) ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
ఎ) IAEA, వియన్నా
బి) వాషింగ్టన్ D.C. (USA)
సి) మాస్కో డి) బెర్లిన్
23. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) మార్గరెట్ ఎట్ వుడ్ "దిహార్ట్ గోస్ లాస్ట్"
బి) రోసలిన్ డి మెల్లో "ఎ హాండ్ బుక్ ఫర్ మై లవర్"
సి) హెలెన్ సైమన్‌సన్ "ది సమ్మర్ బిఫోర్ ది వార్" డి) పైవన్నీ
24. "వాంఛో ట్రైబ్" ఎక్కడ నివశిస్తారు?
ఎ) పాట్‌కాయ్ హిల్స్, లాంగ్ డింగ్ జిల్లా, అరుణాచల్ ప్రదేశ్.
బి) బీహార్ సి) ఛత్తీస్‌గఢ్ డి) జార్ఖండ్
25. మజూలి(Majuli) దీవి ఏ నదిలో ఉంది?
ఎ) గోదావరినది
బి) బ్రహ్మపుత్రనది, అస్సాం.
సి) కావేరినది డి) గంగానది
26. 13వ ఇండియా–యూరోపియన్ యూనియన్ సమ్మిట్ ఎక్కడ నిర్వహించారు?
ఎ) బ్రస్సెల్స్, బెల్జియం బి) పారిస్
సి) రోం డి) ఏథెన్స్
27. మయన్‌మార్ తొలి సివిలియన్ అధ్యక్షుడు ఎవరు?
ఎ) హెచ్‌టిన్‌క్యా బి) ఆంగ్‌సాన్ సూకీ
సి) థీన్‌సీన్ డి) రానిల్ విక్రమ్‌సింఘే
28. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర రేఖపొడవు సుమారు ఎన్ని కిలో మీటర్లు?
ఎ) 700 బి) 974
సి) 650 డి) 400
29. భారతదేశ తూర్పు తీరం వెంబడి "ఫిషింగ్ హాలిడే" ఏప్రిల్ 15నుండి జూన్ 14, 2016 వరకు అమలు చేయనున్నారు. అదే విధంగా "ఫిషింగ్ హాలిడే" పశ్చిమ తీరం వెంబడి ఎప్పుడు అమలుచేస్తారు?
ఎ) జూన్ 1, 2016 నుండి జులై 31, 2016 వరకు
బి) జూన్ 1, 2016 నుండి జూన్ 14, 2016 వరకు
సి) జులై 1, 2016 నుండి జులై 14, 2016 వరకు
డి) ఇవేవికావు
30. భారతదేశ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ (EEZ) 12 నాటికల్ మైళ్ళ నుండి ఎన్ని నాటికల్ మైళ్ళ వరకు ఉంది?
ఎ) 200 బి) 20 సి) 50 డి) 40
31. ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) (ప్రభుత్వంచే నడపబడే జాయింట్ వెంచర్) ప్రకారం ఒక లైట్ ఎమిటింగ్ డయోడ్ (LED) బల్బ్ ఎన్ని గంటలు పనిచేసి వెలుగునిస్తుంది?
ఎ) 25,000 (దాదాపు 2 సంవత్సరాల 10 మాసాల కాలం)
బి) 8,000 సి) 1,200
డి) ఇవేవికావు
32. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) DELP : డొమెస్టిక్ ఎఫిషియంట్ లైటింగ్ ప్రోగాం.
బి) CFL : కాంపాక్ట్ ఫ్లోరెసెంట్ లాంప్
సి) ICL బల్బ్ : ఇన్‌కాండిసెంట్ లైట్‌బల్బ్.
డి) పైవన్నీ
33. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (EPF)లో ఉన్న 9.3 కోట్ల ఇన్ ఆపరేటివ్ ఎక్కౌంట్‌లకు ఎప్పటి నుండి వడ్డీ ఇద్దామని నిర్ణయించారు?
ఎ) 1-4-2011 బి) 1-4-2016
సి) 1-1-2011 డి) 1-1-2016
34. కేంద్ర ప్రభుత్వం ఇటీవల దేనిలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఈ-కామర్స్ రిటైల్‌లో అనుమతించింది. దీనివివరాలేవి?
ఎ) ఆటోమేటిక్ రూట్‌లో, మార్కెట్ ప్లస్ మోడల్ అనుమతించింది.
బి) ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ప్లాట్‌ఫారం ద్వారా ఇది ఉంటుంది.
సి) గోదాములు, లాజిస్టిక్, ఆర్డర్ ఫుల్ ఫిల్‌మెంట్, కాల్‌సెంటర్, పేమెంట్ కలెక్షన్ తదితర సర్వీసులు అమ్మకందార్లకు అందుబాటులో ఉంటాయి.
డి) పైవన్నీ.
35. ఉత్తరాఖాండ్ అసెంబ్లీలో ఎంత మంది MLA లు ఉన్నారు?
ఎ)27 బి) 70 సి) 28 డి) 9
36. ప్రొటెక్టెడ్ బయోస్ఫియర్ రిజర్వ్స్ లిస్ట్‌లో ఇటీవల వేటిని చేర్చారు?
ఎ) ఐల్ ఆఫ్ మాన్ (ఐరిష్‌సీలో ఉంది)
బి) ఇస్లాకోజుమల్ (మెక్సికో)
సి) ఐలాండ్ ఆఫ్ సావోజార్జ్ (పోర్చుగల్)
డి) పైవన్నీ
37. U-WIN అనే అబ్రివియేషన్‌లో 'U' అక్షరం దేనికి?
ఎ) అన్ ఆర్గనైజ్‌డ్ (U-WIN అన్ ఆర్గనైజ్‌డ్ వర్కర్స్ ఐడెంటిఫికేషన్ నంబర్ దీన్ని స్మార్ట్ కార్డ్ కోసం వాడుతున్నారు.
బి) యూనియన్ సి) యూనిటి
డి) యూనివర్సల్
38. "స్మార్ట్ కార్డులు" ఏ పద్ధతి మీద పనిచేస్తాయి?
ఎ) క్రిప్టోగ్రఫీ బి) బయోమెట్రిక్స్
సి) యాంత్రికశక్తి డి) సౌరశక్తి
39. గోకుల్ బ్యారేజ్, యమునానది మీద ఎక్కడ నిర్మించదలిచారు?
ఎ) మథుర దగ్గర, UP. బి) గుజరాత్
సి) పంజాబ్ డ) హర్యానా
40. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) UNకి భారతదేశ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్
బి) SDG : సస్టెయిన్‌బుల్ డవలప్‌మెంట్ గోల్స్
సి) MDG : మిలినియం డవలప్‌మెంట్ గోల్స్
డి) పైవన్నీ
41. UN కి పర్మనెంట్ మిషన్ ఆఫ్ ఇండియా, కల్పనా సరోజ్ ఫౌండేషన్ హ్యూమన్ హోరైజన్ సంయుక్తంగా కలిసి, UN హెడ్ క్వార్టర్స్‌లో ఏ రోజున డా॥ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతిని నిర్వహిస్తాయి తొలిసారిగా?
ఎ) ఏప్రిల్ 13 (అంబేద్కర్ జయంతికి ఒక రోజు ముందుగా) బి) ఏప్రిల్ 5
సి) ఏప్రిల్ 11 డి) ఏప్రిల్ 7
42. భారతదేశానికి సంబంధించి ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
ఎ) భారతదేశ ప్రజలు 1.3 బిలియన్లు
బి) సుమారు 122 భాషలు, 1,600 డయలెక్ట్స్
సి) 7 మతాలు (ప్రధానమైనవి)
డి) పైవన్నీ (ఇవన్నీ భారతదేశంలో ఉన్నవి భిన్నత్వంలో ఏకత్వం తెలిపే అంశాలు, సర్వ సాధారణంగా చెప్పే అంశాలు.
43. భారతదేశ "పబ్లిక్ డెట్" డిసెంబర్, 2015 ఆఖరు నాటికి ఎంత? (కోట్ల రూపాలయలలో)
ఎ) 5,366,258 బి) 5,526,310
సి) 4,700,000 డి) 5,097,016
44. పశ్చిమ కనుమలలోని "పలక్కాడ్ గ్యాప్" వివరాలేవి?
ఎ) దీని పొడవు 45 కిలో మీటర్లు
బి) చెట్లను నరికి వేయటం వలన భరతపుఝ వంటి నదులు ఎండిపోయాయి.
సి) కేరళ స్టేట్ బయోడైవర్శిటి బోర్డు మొక్కలకు నాటి, పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటోంది.
డి) పైవన్నీ.
45. లోక్ సభకి పోటీ చేసే వ్యక్తి సుమారు ఎంత సొమ్ము సెక్యూరిటీ డిపాజిట్ పెట్టాలి?
ఎ) రూ. 25,000 బి) రూ. 10,000
సి) రూ. 500 డి) రూ. 250
46. 1.4.2016 నుండి PPF మీద వడ్డీ రేటు ఎంత?

ఎ) 8.7%　　బి) 8.1%
సి) 6%　　డి) 6.5%

47. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 (5) ప్రకారం ఒక రాష్ట్ర గవర్నర్ నామినేట్ చేసే రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేక విజ్ఞానం అనుభవం ఏఏ రంగాలలో ఉండాలి?
ఎ) సైన్స్, ఆర్ట్స్　　బి) లిటరేచర్
సి) కోపరేటివ్ మూవ్‌మెంట్ (లేక) సోషల్ సర్వీస్.
డి) పైవన్నీ
(గమనిక : అర్హత ఏదో ఒకదానిలో ఉంటేచాలు)

48. 63వ నేషనల్ ఫిల్మ్ అవార్డులు వేటికి ప్రకటించారు?
ఎ) ఉత్తమ చిత్రం　బాహుబలి
బి) ఉత్తమ నటుడు　అమితాబ్ బచ్చన్
సి) ఉత్తమ నటి　కంగనా రనౌత్
డి) పైవన్నీ

49. మే నెలలో ఇస్రో, శ్రీవారి కోట నుండి ప్రయోగించ బోయే PSLV C34 రాకెట్ విశేషాలేవి?
ఎ) 22 ఉపగ్రహాలు ప్రయోగించనున్నారు. (అనగా 4 మైక్రోశాటిలైట్లు, 17 నానో శాటిలైట్లు, ఒక కార్టో శాట్ 2C ఉంటాయి)
బి) PSLV రాకెట్ XL వర్షన్‌లో ఉంటుంది.
సి) US, కెనడా, జర్మనీ, ఇండోనేషియా ఉపగ్రహాలు ఉన్నాయి.　డి) పైవన్నీ

50. డిఫెన్స్ ప్రొక్యూర్‌మెంట్ పాలసి–2016 వివరాలేవి?
ఎ) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 49% (ఆటోమేటిక్ రూట్)
బి) బై ఇండియన్ - IDDM ప్రవేశపెట్టారు. (IDDM ఇండిజినస్ డిజైన్డ్ డవలప్డ్ & మ్యానుఫాక్చర్డ్)
సి) కనీస కాంట్రాక్ట్ వాల్యూ రూ. 2,000 కోట్లు
డి) పైవన్నీ (దీన్ని గోవాలో "డెఫ్‌ఎక్స్‌పో" సందర్భంగా విడుదల చేశారు)

51. భారత రాజ్యాంగపు ఆర్టికల్ 356ని ఉపయోగించి, ఉత్తరాఖండ్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ ఎవరు?
ఎ) K.K. పాల్　　బి) రామ్‌నాయక్
సి) Ch. విద్యాసాగర్ రావు
డి) P. సదాశివం

52. అన్నిరకాల ఎమర్జెన్సీ సర్వీసుల కోసం భారత దేశం అంతటా ఏ ఫోన్ నంబర్ వాడవచ్చును, భవిష్యత్తులో TRAI ప్రకారం?
ఎ) 112　బి) 131　సి) 141　డి) 181

53. అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల హవానా రాజధానిగా ఉన్న ఏ దేశాన్ని సందర్శించాడు?
ఎ) క్యూబా　　బి) మెక్సికో
సి) అర్జెంటీనా　　డి) బ్రెజిల్

54. వరల్డ్ TB రోజున, భారతదేశంలోని 104 జిల్లాల్లో ఉపయోగించటానికి ఏ మందుని ఆవిష్కరించారు?
ఎ) బెడాక్విలిన్　　బి) క్వినైన్
సి) పెన్సిలిన్　　డి) ఇవేవికావు

55. "జావెన్ టెం" ఎయిర్‌పోర్ట్ మరియు మాల్ బీక్ స్టేషన్ ఎక్కడ ఉన్నాయి?
ఎ) ఫ్రాన్స్　　బి) బ్రస్సెల్స్, బెల్జియం
సి) జర్మనీ　　డి) పోలాండ్

56. వేటిని "మార్కెటబల్ సెక్యూరిటీస్" అంటారు?
ఎ) ట్రెజరీబిల్స్　బి) క్యాష్‌మేనేజ్‌మెంట్ బిల్స్
సి) డేటెడ్ సెక్యూరిటీస్　　డి) పైవన్నీ

57. ఉన్నత్ జ్యోతి బై ఎఫోర్టబుల్ LEDs ఫర్ ఆల్ (UJALA) ప్రోగ్రాం క్రింద వేటిని తక్కువ ధరకు పంపిణీ చేస్తున్నారు?
ఎ) వాషింగ్‌మెషిన్లు　బి) LED బల్బులు
సి) కంప్యూటర్లు　　డి) సెల్‌ఫోన్లు

58. WALTA లోని అక్షరాలు ఏ ఆంగ్ల పదాలను తెల్పుతాయి?
ఎ) WA : వాటర్　బి) L : లాండ్
సి) TA : ట్రీస్ యాక్ట్
డి) పైవన్నీ (ఇది పర్యావరణానికి సంబంధించినది)

59. "సాగర్ మాలా" ప్రాజెక్ట్ వివరాలేవి?
ఎ) భారతదేశానికి 7,500 కి.మీ. పొడవు తీర రేఖ వెంబడి ఉన్న ఓడ రేవులను అభివృద్ధి చేయడం.
బి) సుమారు రూ. 4 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి, ఒక కోటి మందికి ఉద్యోగాలు కల్పించడం.
సి) ఇప్పటివరకు రూ. 83,361 కోట్లు పెట్టుబడి పెట్టారు. (గత రెండు సంవత్సరాలలో)　　డి) పైవన్నీ

60. ఫ్రిగేట్ దీవి ఏ దేశంలో ఉంది?
ఎ) సీషెల్స్　　బి) శ్రీలంక
సి) మారిషస్　　డి) మాల్దీవులు

61. కేంద్ర కాబినెట్ ఆమోదించిన "హౌసింగ్ ఫర్ ఆల్" వివరాలేవి?
ఎ) ఇటీవల నిర్వహించిన సెన్సస్ ప్రకారం భారతదేశంలో 2.95 కోట్ల ఇళ్ళు నిర్మించాలి.
బి) కొండ ప్రాంతాలలో ఇళ్ళులేని నిరుపేదలకు ప్రతిఇంటికి రూ. 1.30 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. (మైదాన ప్రాంతాలలో ఇళ్ళు లేని పేదలకు రూ. 1.20 లక్షలు ఇస్తారు.)
సి) మైదాన ప్రాంతాలలో 60:40 నిష్పత్తిలో, కొండ ప్రాంతాలలో 90:10 నిష్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు భరిస్తాయి.
డి) పైవన్నీ

62. ఇండియా – బంగ్లాదేశ్ ఫీడర్ సర్వీస్ ఎక్కడ నుండి ఎక్కడ వరకు ప్రారంభించారు? వివరాలేవి?
ఎ) బంగ్లాదేశ్‌లోని ఛిట్టగాంగ్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం ఓడరేవు వరకు.
బి) ఓడల ద్వారా బియ్యం, ఫ్లైయాష్, ఉల్లిపాయలు వంటివి రవాణాచేస్తారు
సి) ఈ సర్వీసు త్రిపుర వరకు నదుల ద్వారా కొనసాగించవచ్చును.　　డి) పైవన్నీ

63. థాయ్‌లాండ్ మూలాలు గల "అహోం" రాజులు ఏ రాష్ట్రాన్ని చాలాకాలం పరిపాలించారు?
ఎ) అస్సాం　　బి) పశ్చిమబెంగాల్
సి) ఒడిషా　　డి) బీహార్

64. 2015–16 ఆర్థిక సంవత్సరంలో నాన్–కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా భారత కంపెనీలు ఎంత సొమ్ము సేకరించాయి? (కోట్ల రూపాయలు)
ఎ) 58,880　　బి) 58,533
సి) 9,713　　డి) 10,000


65. మార్చ్ 18, 2016 నాటికి భారతదేశ ఫారెన్ ఎక్స్‌ఛేంజ్ రిజర్వ్‌లు ఎంత? (US బిలియన్ డాలర్లలో)
ఎ) 355.94　　బి) 322.5
సి) 274.8　　డి) 122

66. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం (UIP) కింద, వేటి టీకా మందులు ఇవ్వనున్నారు?
ఎ) ఇన్‌యాక్టివేటెడ్ పోలియో వాక్సిన్.
బి) మీజిల్స్ రూబెల్లా (MR) వాక్సిన్.
సి) ఆడల్ట్ జపనీస్ ఎన్ సెఫాలిటిస్ (JE) వాక్సిన్　　డి) పైవన్నీ

## జవాబులు (మే – 2016)


| | | | |
|---|---|---|---|
| 1–డి | 18–బి | 35–బి | 52–ఎ |
| 2–డి | 19–ఎ | 36–డి | 53–ఎ |
| 3–బి | 20–ఎ | 37–ఎ | 54–ఎ |
| 4–డి | 21–ఎ | 38–ఎ | 55–బి |
| 5–ఎ | 22–బి | 39–ఎ | 56–డి |
| 6–ఎ | 23–డి | 40–డి | 57–బి |
| 7–బి | 24–ఎ | 41–ఎ | 58–డి |
| 8–ఎ | 25–బి | 42–డి | 59–డి |
| 9–బి | 26–ఎ | 43–బి | 60–ఎ |
| 10–డి | 27–ఎ | 44–డి | 61–డి |
| 11–డి | 28–బి | 45–ఎ | 62–డి |
| 12–డి | 29–ఎ | 46–బి | 63–ఎ |
| 13–డి | 30–ఎ | 47–డి | 64–బి |
| 14–ఎ | 31–ఎ | 48–డి | 65–ఎ |
| 15–డి | 32–డి | 49–డి | 66–డి |
| 16–బి | 33–బి | 50–డి | |
| 17–డి | 34–డి | 51–ఎ | |

**కారు చౌక శ్రవణ యంత్రం:**



అమెరికాలో స్థిరపడిన భారతీయుడు ముకుంద్ వెంకట కృష్ణన్ అనే 16 సంవత్సరాల బాలుడు కారు చౌక శ్రవణ యంత్రాన్ని రూపొందించి బహుముఖ ప్రశంసలు అందుకుంటున్నాడు. కేంటకీలోని లూయిస్ విల్లే నగరంలో ఉండే వెంకట కృష్ణన్ రెండు సంవత్సరాలు శ్రమించి, 60 డాలర్ల ధరలో ఈ యంత్రాన్ని రూపొందించాడు. ఎటువంటి హియరింగ్ సెట్‌లో నైనా ఇమిడే ఈ యంత్రం వుపయోగిస్తున్న వ్యక్తి వినికిడి సామర్థ్యాన్ని బట్టి స్వయంగా ప్రోగ్రామ్మింగ్ చేసుకుని తగినట్లుగా శబ్దాన్ని పెంచి వినిపిస్తుంది. స్వగ్రామంలో తాతగారి పరిస్థితిని చూసి ప్రేరణ పొందిన కృష్ణన్ ఈ ప్రయత్నానికి తలపెట్టాడు. మామూలుగా మార్కెట్‌లో ఒక శ్రవణ యంత్రం కోనాలంటే దాదాపు 500 డాలర్ల ఖర్చు అవుతుంది. దీనికి డాక్టర్ ఫీజు మరో 190 డాలర్లు అదనం. ఇప్పుడీ నూతన శ్రవణ యంత్రం ఎంతో మందికి స్వస్తతనిస్తుందని ఆశిద్దాం.

**వాహన దారుల సౌలభ్యం:**



ఇకపై హైదరాబాద్‌లో బయటకు వెళ్ళేటప్పుడు బండి లైసెన్స్ ఇతర పత్రాలు మర్చిపోయినా ఫరవాలేదు. మన దగ్గర ఒక స్మార్ట్ మొబైల్ ఉంది, దానిలో ట్రాఫిక్ పోలీసు వారి అప్లికేషన్ RTA m-Wallet ఉంటే చాలు. మనం ఈ యాప్‌లో మన లైసెన్స్, ఆర్.సి బుక్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు అప్లోడ్ చేస్తే చాలు. ఒకవేళ మన బంధు మిత్రులెవరైనా మన బండిని, అది కార్ అయిన సరే, బైక్ అయిన సరే, వారి మొబైల్ కు ఈ పత్రాలు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. దీనితో ప్రాబ్లం సాల్వ్!

**కనులు లేవని నీవు కలత పడవలదు:**



అతని పేరు శ్రీకాంత్ బొల్ల. వయసు 23 సంవత్సరాలు. పుట్టుకతో అంధుడు, దీనితో అతని జీవితం అనేక కష్ట నష్టాలకు లోనయింది కానీ, అతని జ్ఞానతృష్ణ అనంతం. ఇంటర్మీడియట్‌లో 98 శాతం మార్కులు రావడంతో ఐఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో ఇంజనీరింగ్ చదవాలని నిర్ణయించుకున్నాడు. అయితే, అడుగడునా వివక్షకు గురయ్యాడు. కేవలం అంధుడు అవటం వల్ల ఐఐటిలో ప్రవేశం నిరాకరించారు. అయినా పట్టువీడక అమెరికన్ విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి ప్రయత్నించి, చివరకు మస్సాచూసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో ప్రవేశం పొందాడు. ఏదైనా సాధించగలను అనే పట్టుదలతో తన ప్రయత్నం మొదలు పెట్టాడు. అక్కడ చదువు పూర్తయిన తరువాత తన వూరిలో తనవంటి దురదృష్టవంతులకు ఏదైనా చేయాలని తలచాడు. హైదరాబాద్‌లో 50 కోట్ల రూపాయల పెట్టుబడితో పర్యావరణ హిత ప్యాకింగ్ మెటీరియల్ తయారు చేసే కంపెనీని ప్రారంభించాడు. అక్కడ పని చేసే వారందరూ దృష్టి లోపం వున్నవారే! బ్రైలీ లిపిని మరింత ప్రాచుర్యంలోకి తేవడానికి ఇతోధికంగా కృషి చేస్తున్నాడు. అమెరికాలో అధిక జీతంతో ఎన్ని అవకాశాలు వచ్చినా కాదని హైదరాబాద్‌లో 'సమన్వయ' అనే ఒక సంస్థను ప్రారంభించాడు. దీనిద్వారా బహుళ లోపాలున్న దివ్యాంగులకు ఉపాధి అవకాశాలను కల్పించే శిక్షణను ప్రారంభించాడు. దీనిలో భాగంగా ఒక డిజిటల్ లైబ్రరి, ఒక ప్రింటింగ్ ప్రెస్ వంటి వాటిని కూడా ప్రారంభించాడు. ఇక్కడ దాదాపు మూడు వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ సంస్థ వార్షిక టర్నోవర్ 70 మిలియన్లు దాటింది.

**సూపర్ సింగ్:**




జగ్విందర్ సింగ్ 23 సంవత్సరాల క్రితం పాటియాలాలో జన్మించాడు. అయితే అతనికి పుట్టుకతోనే రెండు చేతులూ లేవు. ఇప్పటివరకూ జీవితంలో ఏ క్షణం కూడా మానసికంగా డీలా పడలేదు. పట్టుదలే జీవితంగా కృషి చేసి నేడు మనదేశం గర్వించదగ్గ ప్యారాసైక్లింగ్ చాంపియన్‌గా నిలిచాడు. 2014లో ఆసియన్ ప్యారాగేమ్స్ కు అర్హత సాధించాడు కానీ, దక్షిణ కొరియా

వెళ్ళటానికి తగిన ధనం లేక మిన్నకుండి పోయాడు. ఇప్పుడు మాత్రం 2016లో రియో డిజనేరోలో జరిగే ప్యారాగేమ్స్‌కు ఎట్టి పరిస్థితులలోనూ వెళ్లాలనీ, బంగారు పతాకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలవాలని అహోరహం తపిస్తున్నాడు. ఈ సారి ఆర్థిక ఇబ్బందుల పరిష్కారానికి ముందు జాగ్రత్తగా దాతల సహాయం అడిగాడు. ప్రతి రోజూ కనీసం 25 కిలోమీటర్లు సైకల్ నడుపుతాడు. ఇప్పటికే జాతీయంగా, అంతర్జాతీయంగా అనేక పతకాలను సాధించాడు. చిన్నతనం నుండీ అతని తల్లితండ్రులు కుమారుని వైకల్యానికి కలతచెంది అతనిని ఎక్కడికీ పంపడానికైనా ఇష్టపడేవాళ్లు కాదు, కానీ జస్విందర్ చెప్పకుండా చల్లగా ఇంటిలోనుండి జారుకుని, తన సాధన చేసేవాడు. పట్టుదలతో అతను కాళ్లతో వంట చేయడం, బొమ్మలు వేయడం కూడా నేర్చుకున్నాడు. అతని పట్టుదల ముందు వైకల్యం తలవంచింది.

## మరో విజయ గాథ:



ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం (రాయల సీమ)లో పుట్టిన వి. ఎం. కిశోర్, చిన్నతనంలో పోలియో బారిన పడ్డాడు. అతి పేద కుటుంబంలో ఒక ట్రక్ డ్రైవర్‌కు పెద్ద కొడుకు. తండ్రి తరువాత ముగ్గురు తమ్ముళ్లా బాధ్యత తన బాధ్యత అనుకున్నాడు. మానవ ప్రమేయం లేని కష్టాలకు, లోపలకు లోబడటం సగటు మానవుడికి సహజం. అయితే పరిస్థితులను ఎదురించి నిలబడిన వాడే నిజమైన ధీరుడు. మన కిశోర్ కూడా అటువంటే ధీరుడే! పదవ తరగతి పాసవ్వగానే 2000 సంవత్సరంలో ఇక తను ఏమి చేయాలి అని ఆలోచించాడు. తనకిష్టమైన బాడి బిల్డింగ్ మొదలుపెట్టాడు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో వారి జిమ్‌లో సీనియర్ ట్రైనర్‌గా తన పని మొదలుపెట్టాడు. వరుసగా 2009, 2010 సంవత్సరాలలో మిస్టర్ ఆంధ్రప్రదేశ్ పోటీలలో 4, 3వ స్థానాలలో నిలిచాడు. 2012 లో అతని శిక్షణలో 68 సంవత్సరాల వృద్ధుదొకడు మిస్టర్ రాయలసీమగా గెలిచాడు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో MA పాసయిన కిశోర్ ఇపుడు పి.హెచ్‌డి కోసం సిద్ధపడుతున్నాడు. తను ఒక పోలియో బాధితుడన్న విషయాన్నే మరచిపోయాడు. ప్రస్తుతం మిస్టర్ ఇండియా పోటీలకు సిద్ధపడుతున్నాడు. అతని పట్టుదలే అతనికి శ్రీరామ రక్ష!

## అన్ని అవసరాలకూ 112:




ఇప్పటి వరకూ మనకు పోలీసు సహాయం కోసం 100, అగ్ని మాపక సహాయానికి 101, అంబులెన్స్‌కు 102, ప్రకృతి వైపరీత్యాలలో సహాయానికి 108 మాత్రమే కాక, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా కొన్ని సహాయ నంబర్లను (ఢిల్లీలో మహిళల రక్షణకు 181; పిల్లలు తప్పిపోతే చైల్డ్ హెల్ప్ లైన్ 1094; మహిళల మీద నేరాలు జరిగితే 1096; ఉత్తర ప్రదేశ్‌లో పోలీసు సహాయానికి 1090) గుర్తుంచుకోవలసి వచ్చేది. ఇప్పుడు ఇక కేంద్ర ప్రభుత్వం అన్నీ అవసరాలకూ, ఒకే నంబర్ 112ను కేటాయించింది. అమెరికాలో 911 మాదిరిగా ఈ 112 నంబరు కేటాయింపుకు అంతర్ మంత్రిత్వ శాఖల సమన్వయ మండలి అనుమతినిచ్చింది. ఔట్ గోయింగ్ కాల్స్ నిషేధించిన సిమ్ కార్డ్‌ల పైన, ల్యాండ్‌లైన్‌ల నుండి కూడా ఈ నంబరుకు ఫోన్ చేయవచ్చు. కేవలం కాల్ చేయడమే కాదు, ఎస్ఎంఎస్ చేసినా తగిన సహాయం సకాలంలో అందుతుంది.

## పేదల ఆకలికి వినూత్న పరిష్కారం:



కేరళ లోని కొచ్చిలో ఒక హోటల్ వారు పేదల ఆకలి తీర్చడానికి ఒక వినూత్న చర్య చేపట్టారు. తమ హోటల్ ముందు ఒక రెఫ్రిజిరేటర్ పెట్టారు. దాతలేవరైనా మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఈ ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. పాపద్వాద అనే ఈ హోటల్‌ను నడుపుతున్న శ్రీమతి మీను పౌలిన్ ఈ ఫ్రిజ్ నిర్వహణ ఖర్చును విధ్యుత్ ఖర్చుతో సహా తాను భరిస్తున్నది. రోడ్ పక్కన జీవనం సాగించే నిర్భాగ్యులు ఇక్కడకు వచ్చి, ఫ్రిజ్‌లో నుండి ఆహారాన్ని ఉచితంగా తీసుకోవచ్చు. ■

# దీనత్వం నుండి ధీరత్వానికి



స్వయంగా దివ్యాంగుడైన పట్నాయక్ సాటి దివ్యాంగుల ఈతి బాధలను గుర్తించి వారికి తగిన రీతిలో సంక్షేమ కార్యక్రమాలను మొదలెట్టారు. సెప్టెంబర్ 01, 1998లో సమగ్ర వికలాంగుల ఆశ్రమ పాఠశాలను ప్రారంభించారు. అంగ వైకల్యం దేనికీ అడ్డురాదని, వారు కూడా సమాజంలో అందరిలాగా అన్ని సౌకర్యాలు, హక్కులు పొందడానికి అర్హులని పట్నాయక్ ప్రగాఢంగా విశ్వసిస్తారు. విశాఖజిల్లాలో ఒక్కడితో మొదలైన వికలాంగ ఉద్యమం ఇప్పుడు రాష్ట్రస్థాయికి విస్తరిస్తోంది.

అది విశాఖపట్టణంజిల్లా.. 1990 తొలి నాళ్లు.. అచ్యుతాపురంలో వేసవి కాలం.. అనకాపల్లికి వెళ్లడానికి బస్సు కోసం ఒక దివ్యాంగుడు ఎదురు చూస్తున్నాడు. బస్సు వచ్చింది. అతను బస్సు ఎక్కడం ఆలస్యమైనందుకు డ్రైవర్ దుడుకుగా బస్సును ముందుకు కదిలించాడు. కారణం అతను దివ్యాంగుడు కావడమే! వికలాంగుల పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపుకి ఖిన్నుడైన ఆ దివ్యాంగుడు ఆ సంఘటనతో కుంగిపోలేదు. దివ్యాంగుల పట్ల ఇతరుల దృక్పథంలో మార్పు తీసుకొని రావడానికి స్థిర సంకల్పం తీసుకున్నారు. ఆయనే పీఎస్‌టి పట్నాయక్. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వికలాంగుల కష్టాలు, ఇతరులతో సమానంగా అవకాశాలను అందుకోవడంలో వెనుకబాటు తనం నుంచి వారికి సాధికారతను సాధించడానికి నడుం బిగించిన పీఎస్‌టి పట్నాయక్ ప్రస్థానాన్ని ఇక్కడే నుండి ప్రారంభించవచ్చు.

ఫిబ్రవరి 18, 1994లో అచ్యుతాపురం మండల కేంద్రంలో వికలాంగుల సంక్షేమ సంఘాన్ని ప్రారంభించారు పట్నాయక్. నాటి నుంచి కర్తవ్య సాధనలో వెనుదిరగని పట్నాయక్ గ్రామీణ ప్రాంతాల వికలాంగుల విద్య, వైద్యం, పునరావాసం తదితర కార్యక్రమాలను ప్రారంభించారు. ముందే వారు వికలాంగులు, ఆపైన గ్రామీణ ప్రాంతాల్లో నివాసాలు. కనీస సదుపాయాలే ఉండవు. అలాంటి వారు విద్య నేర్చుకొనే అవకాశాలు తక్కువగా ఉంటాయి. క్షేత్రస్థాయిలో వికలాంగుల పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన పీఎస్‌టీ పట్నాయక్ ఉచిత విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా దివ్యాంగుడైన పట్నాయక్ సాటి దివ్యాంగుల ఈతి బాధలను గుర్తించి వారికి తగిన రీతిలో సంక్షేమ కార్యక్రమాలను మొదలెట్టారు. సెప్టెంబర్ 01, 1998లో సమగ్ర వికలాంగుల ఆశ్రమ పాఠశాలను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న కొంతమంది దాతల సహాయ సహకారాలతో పదిమంది విద్యార్థులతో మొదలైన ఆశ్రమ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతూ నేటికి 300 మంది పిల్లలకు చేరుకుంది. దివ్యాంగులతో పాటు నిరుపేద గ్రామీణ కుటుంబాల విద్యార్థులను కూడా పట్నాయక్ అక్కున చేర్చుకున్నారు. నేడు సమగ్ర వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో 200 మంది సాధారణ విద్యార్థులు, వందమంది దివ్యాంగ విద్యార్థులు ఉచిత విద్యను అందుకుంటున్నారు. అందులో 80 మంది దివ్యాంగ విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య, వసతి భోజన వసతి కల్పిస్తున్నారు. మాట, వినికిడి, చూపు లోపం

**దత్తాత్రేయ,** సీనియర్ జర్నలిస్టు.
E-mail: socratis469@gmail.com.

ఉన్న విద్యార్థులతో పాటు బుద్ధి మాంద్యం ఉన్న విద్యార్థులు కూడా ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. ఈ సమగ్ర వికలాంగుల ఆశ్రమ పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు లభించినా నేటికీ పూర్తిగా దాతల సహాయ, సహకారాలతోనే నడవడం విశేషం. వ్యక్తులే కాకుండా కొన్ని సేవా సంస్థలు తమ సేవలను ఈ వికలాంగ ఆశ్రమ పాఠశాలకు అందిస్తున్నారు.

విశాఖపట్టణం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న శ్రీ సత్యసాయి సేవాసమితి, ఉక్కునగరం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా అండగా నిలబడుతోంది. ఇక్కడి వికలాంగ విద్యార్థులకు కృత్రిమ అంగాలు, మూడు చక్రాల బళ్ళు, కుట్టు మిషన్లు, ఫిజియో థెరపీ పరికరాలను సత్యసాయి సేవాసమితి, ఉక్కునగరం అందిస్తోంది. వీటితో పాటు బాల వికాసం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. క్రమం తప్పకుండా ఆహార దినుసులు అందిస్తోంది. పీఎస్‌టీ పట్నాయక్ మనో బలంతో ప్రారంభమైన సమగ్ర వికలాంగుల ఆశ్రమ పాఠశాలకు దాతల అవసరం ఉన్నది. ఒక విద్యార్థికి ఏడాది పాటు విద్యకు, భోజన, వసతికి అయ్యే పది వేల రూపాయలను దాతలు స్పాన్సర్ చేస్తుంటారు. అలాంటి దాతల్లో పి.కె నారాయణ ప్రముఖులు. ఈయన ఏటా పదిమంది విద్యార్థుల భోజన, విద్యా, వసతికి స్పాన్సర్‌షిప్పు అందిస్తుంటారు. వీరే కాకుండా అనేక మంది విశాఖ వాసులు పీఎస్‌టీ పట్నాయక్ వికలాంగ ఉద్ధరణోద్యమానికి తమ వంతు సహకారం అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంత వికలాంగ విద్యార్థులకు పట్నాయక్ అందిస్తున్న సేవలతో స్ఫూర్తి పొంది, ఏదో రూపంలో ఈ ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలబడ్డారు.

కేవలం వికలాంగ విద్యార్థులకు నామ మాత్రపు విద్యను అందించడమే పట్నాయక్ లక్ష్యం కాదు. దైవికంగా అంగవికలురైనా... ఇతరులతో వారు ఏ మాత్రం తీసిపోరని నిరూపించదలిచారు పట్నాయక్. అందుకే ఇప్పటి వరకు పదవ తరగతి పరీక్షలకు హాజరైన ఎనిమిది బ్యాచులు 60 శాతం నుంచి 80 శాతంతో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. 2009లో ఈ ఆశ్రమ పాఠశాల విద్యార్థి పంచదార్ల నరేష్ 536 మార్కులతో అచ్యుతాపురం మండలంలో ప్రథముడిగా నిలిచాడు. 2008లో వెంకటలక్ష్మీ అనే విద్యార్థిని కూడా మండలంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం విశేషం. పట్నాయక్ గారి వికలాంగ ఆశ్రమ పాఠశాల నుంచి ఉత్తీర్ణులై ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారికి అనేక మంది దాతలు ఇతోధికంగా ప్రోత్సాహం ఇస్తున్నారు.



**దివ్యాంగుల సాధికారత**

అంగ వైకల్యం దేనికీ అడ్డురాదని, వారు కూడా సమాజంలో అందరిలాగా అన్ని సౌకర్యాలు, హక్కులు పొందడానికి అర్హులని పట్నాయక్ ప్రగాఢంగా విశ్వసిస్తారు. అయితే దాని కోసం ప్రత్యేక కృషి చేయాలంటారు. పట్నాయక్ మాటల మనిషి కాదు. తాను అనుకున్నది సాధించడానికి నిరంతరం కృషి చేస్తారు. అచ్యుతాపురం మండల కేంద్రంగా పట్నాయక్ వికలాంగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక మండలాల్లో విస్తారంగా సర్వే నిర్వహించారు. మూడు మండలాల్లో 2,861 మంది వికలాంగులు ఉన్నట్లు గుర్తించారు. వీరి సమగ్రాభివృద్ధి కోసం మండలాల వారీగా మూడు వికలాంగ సమాఖ్యలను ఏర్పాటు చేశారు. 77 గ్రామ పంచయతీల్లో 225 వికలాంగ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ వికలాంగ స్వయం సహాయక సంఘాలకు సొంతంగా బ్యాంకు అకౌంట్లను ఏర్పాటు చేసి గ్రామీణ క్రాంతి పథకంలో భాగంగా మూడు మండలాలకు రూ. 10 లక్షల చొప్పున రూ. 30 లక్షల కమ్యూనిటీ ఇన్వెస్టిమెంట్ ఫండ్ సాధించారు. అందులోంచి 109 వికలాంగ స్వయం సహాయక సంఘాల్లోని 600 మంది లబ్ధిదారులకు వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించడానికి రుణాలు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సక్షేమ మంత్రిత్వశాఖ ఈ సంస్థ సేవలకు కొన్ని నిధులను కేటాయించినా దాదాపు ఆరు సంవత్సరాల నుండి ఈ నిధులు విడుదల కాకపోవడంతో పట్నాయక్ ఖిన్నుడైనాడు.

అచ్యుతాపురంలో ప్రారంభమైన పట్నాయక్ ప్రస్థానం విశాఖ నగరాన్ని చేరింది. జీవీఎంసీలోని 6 జోన్లలో 8,520 మంది వికలాంగులను గుర్తించారు. Mission for Elimination of Poverty in Municipal Areas (MEPMA) సహకారంతో 313 వికలాంగుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. అందులో 12 సంఘాలకు రూ.7,73,000 బ్యాంకు లింకేజీ సాధించారు. విశాఖనగరం నుంచి భీమిలీ మున్సిపాలిటీకి తమ కార్యకలాపాలను విస్తరించిన పట్నాయక్ సమగ్ర సర్వే ద్వారా 816 మంది వికలాంగులను గుర్తించారు. 53 వికలాంగ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. 20 వికలాంగ స్వయం సహాక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.5,40,000 నిధులు సమకూర్చారు. అనకాపల్లిలో మున్సిపాలిటీ పరిధిలో

వికలాంగ సర్వేలో 1159ని గుర్తించిన పట్నాయక్ సంస్థ 65 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, బ్యాంకు ఖాతాలను ప్రారంభించి, బ్యాంకు లింకేజీ ద్వారా అవసరమైన నిధులను సమకూర్చడంలో సహాయం చేశారు. ఇదే రీతిలో పాడేరు ప్రాంతంలోని 11 గిరిజన మండలాలు, 15 గ్రామీణ మండలాల స్థాయిలో వికలాంగ సమాఖ్యలను ఏర్పాటు చేసి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారు. మండలాల వారీగా వికలాంగుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో కృషి చేసిన పీఎస్టీ పట్నాయక్ విశాఖపట్టణం జిల్లా వికలాంగుల సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేశారు. ప్రతి మండలంలో, ప్రతీ గ్రామంలో వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించడం, వారికి అవసరమైన ఉపకరణాలను ఇవ్వడంతో పాటు 'నిరామయ' బీమా కార్డులను ఇస్తున్నారు.

### ఒక బిందువుగా మొదలైన సింధు!

విశాఖజిల్లాలో ఒక్కడితో మొదలైన వికలాంగ ఉద్యమం ఇప్పుడు రాష్ట్రస్థాయికి విస్తరిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులను సమన్వయం పరిచి వికలాంగుల హక్కుల వేదికను ఏర్పాటు చేయడంలో పీఎస్టీ పట్నాయక్ కీలక భూమిక పోషించారు. విశాఖజిల్లాలో వికలాంగుల అభివృద్ధిలో సాధించిన మైలురాళ్ల స్ఫూర్తిగా అదే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పరివ్యాపితం చేసే లక్ష్యంతో పని చేస్తున్న పీఎస్టీ పట్నాయక్ జీవితం వడ్డించిన విస్తరి కాదు. స్వయంగా దివ్యాంగులైన పట్నాయక్ వికలాంగుడిగా ఉండడంలోని అష్టకష్టాలను చవిచూశారు. సాధారణ ప్రజలతో సమానంగా జీవించే హక్కులను అనుక్షణం పొందడంలోని అడ్డంకులను, ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలు, సమస్యలు, సవాళ్ల నుంచి ఒక దివ్యమైన సానుకూల దృక్పథాన్ని అవలంభించారు. మనం ఒక అడుగు ముందుకేస్తే పది అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధంగా ఉంటుందని నిరూపించారు. వికలాంగుల సాధికారత సాధించే దిశగా పీఎస్టీ పట్నాయక్ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించు కున్నారు. ప్రభుత్వాధికారులను, బ్యాంకు అధికారులను ఒప్పించడంలో సఫలత సాధించారు. ఆర్థిక సహకారం అందిస్తే వికలాంగుల కూడా విజయాలు సాధిస్తారని నిరూపించారు. పీఎస్టీ పట్నాయక్ తన ప్రయాణంలోని సమాజంలో ఇతరుల క్షేమాన్ని ఆశించే వ్యక్తులు, సంస్థల సహకారాన్ని తీసుకున్నారు. పట్నాయక్ సంస్థలకు అన్ని రకాలుగా మద్ధతిచ్చి వ్యక్తులు గానీ, సంస్థలు గానీ ఎన్నడూ నిరాశ పడలేదు. తాము చేసిన సహాయానికి తగ్గ రీతిలో వికలాంగుల అభివృద్ధి జరగడం వారిని అన్ని దశల్లోనూ ప్రోత్సాహపరిచింది. అందుకనే సుదీర్ఘ కాలంగా పట్నాయక్ చేస్తున్న ప్రయాణంలో వ్యక్తులు, సంస్థలే కాకుండా వ్యక్తిగతంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా భాగస్వామ్యం అవడం విశేషం.

### కృషికి అవార్డు ప్రోత్సాహం!

ఒక గొప్ప పనికి లభించే అవార్డు, గుర్తింపు ఆ పనిని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడు తందనడానికి పీఎస్టీ పట్నాయక్ జీవితం ఒక ఉదాహరణ. విశాఖజిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అనేక అవార్డులు, పురస్కారాలు, సత్కారాలు అందుకున్న పీఎస్టీ పట్నాయక్ వాటి స్ఫూర్తిగా మరింతగా తన వికలాంగ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళు తున్నారు. రాష్ట్ర వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడిగా ఉన్న పట్నాయక్ ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీలో సభ్యులుగా వికలాంగుల పురోగతికి తన విశిష్ట సేవలందిస్తున్నారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఉత్తమ సంస్థగా రాష్ట్రపతిగా డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ■

*20వ పేజీ తరువాయి...*

## ప్రత్యేక అవసరార్థులకు సామాజిక హోదా - వ్యూహాలు

5. వికలాంగులకు ప్రోత్సాహం, అవకాశం ఇస్తే సమాజ నిర్మాణానికి తమ వంతు తోడ్పాటు నందిస్తారు. అప్పుడు వికలాంగుల సామర్థ్యం, నైపుణ్యం, తెలివితేటలను సమాజం గుర్తిస్తుంది.
6. వివిధ పాలసీలు-కార్యక్రమాలు ప్రణాళికలు రూపొందించేటపుడు వీరికి కూడా రూపకల్పనలో అందరితో పాటు భాగస్వామ్యం కల్పించాలి.
7. వివిధ ప్రభుత్వ పథకాలు వికలాంగులకు చేరాలంటే వికలాంగులకు - ప్రభుత్వానికి మధ్య తరచు అభిప్రాయ వ్యక్తీకరణ, పరస్పర సంభాషణలు అవసరం.
8. వికలాంగులు సంపూర్ణ అభివృద్ధి సాధించాలంటే అడ్డు గోడలు లేని విశ్వవ్యాప్త ప్రణాళిక కావాలి దీనికి స్వేచ్ఛాపూరిత వాతావరణం ఉండాలి. ■

*23వ పేజీ తరువాయి...*

## సంక్షేమంకన్నా సౌకర్యం ముఖ్యం

వాహనాలు నడిపేవారు లైసెన్స్ తీసుకోవాలి కదా! ఆ లైసెన్స్ నిబంధనల్లోనే వైకల్యం ఉన్నవారికి అవసరమైన సౌకర్యాలు వాటిలో ఉండేలా ఒక నిబంధన చేర్చాలి. అవి విధిగా ఉంటేనే లైసెన్స్‌ను జారీ చేయాలి. దీని ప్రభావం-వాహనాల తయారీ దారులపై కూడా పరోక్షంగా పడి తగిన మార్పులు చేస్తారు.

* హోటళ్ళకు స్టార్ రేటింగ్ ప్రభుత్వమే ఇస్తుంటుంది. రేటింగ్‌లో పచ్చదనం, పర్యావరణంలాంటివి లెక్కించినట్లుగానే వైకల్యం ఉన్నవారికిచ్చే సౌకర్యాలు కూడా లెక్కించాలి.
* నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ, తనిఖీలు కూడా దీనిలో చేర్చాలి. ■

# సుగమ్యం అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి బాట



**వికలాంగులపై జాలి చూపే సంస్కృతిని పోషించడం కాకుండా వారికి అన్ని రంగాల్లో ప్రవేశం కల్పించి వారి సమగ్ర అభివృద్ధికి చేయూత లభించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి ఉంది. అయితే "సంబంధిత ప్రభుత్వాలు, అధికారులు తమ నిధుల పరిధికి లోబడి వికలాంగులకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టవచ్చు" అనే మెలిక మాత్రం వికలాంగుల సంక్షేమాన్ని నీరసపరచేదిగా తయారైందన్నది వాస్తవం.**

వికలాంగులతో సహా వివిధ రుగ్మతులతో బాధపడే నిస్సహాయులందరకీ ఎలాంటి సంరక్షణ లభిస్తోంది. ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్న అంశాన్ని బట్టి ఒక దేశాభివృద్ధిని అంచనా వేయవచ్చు. ప్రపంచంలోని వికలాంగులలో మూడో వంతు, అంధులలో దాదాపు సగం మంది మనదేశంలోనే ఉన్నట్టు (2011 బలరాం) అంచనా కాగా ఈ దేశంలో వికలాంగులకు చేయూత అందించే విషయంలో దాతృత్వ స్థాయి నుంచి ఆదర్శవంతమైన సామాజిక బాధ్యతగా భావించే స్థాయికి చేరుకోవడానికి తగిన ప్రణాళికబద్ధమైన కృషి అవసరం. భవిష్యత్తులో గుణాత్మకమైన అభివృద్ధి సాధించాలని భావిస్తున్న భారతదేశంలో మానవ సంబంధాలు మెరుగుపడేందుకు వీలుగా నిస్సహాయులకు తగిన సహాయ సహకారాలు అందజేయడంలో మౌలిక సదుపాయాల కల్పన, సమాచార వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం కీలకమైన అంశాలుగా మారుతాయి. అయితే భారత దేశంలో వికలాంగులకు అందజేయాల్సిన సహాయంపై జరిగే చర్చలు, నిర్వచనాలు, ప్రణాళికలు అన్నీ కేవలం వారి ప్రాథమిక అవసరాలు తీర్చడం వరకే పరిమితమవు తున్నాయి. తప్ప వాటి పరిధి వికలాంగుల ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక స్థాయి పెంపు ద్వారా జీవన వైవిధ్యానికి తోడ్పడే దిశగా సాగడంలేదని చెప్పక తప్పదు. వికలాంగులపై జాలి చూపే సంస్కృతిని పోషించడం కాకుండా వారికి అన్ని రంగాల్లో ప్రవేశం కల్పించి వారి సమగ్ర అభివృద్ధికి చేయూత లభించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి ఉంది. ఇందుకోసం ప్రజలకు నూతన పద్ధతుల ద్వారా అంగవైకల్యాపై వివరించడం, ప్రచారం చేయడం మెరుగైన మానవ సంబంధాలను నెలకొల్పడంతో అంగవైకల్యం అంటే ఏమిటో సంపూర్ణమైన అవగాహన కల్పించడం అవసరం. వైకల్యంవల్ల వైవిధ్యభరితమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న వారిపై ఎలాంటి వివక్షత ప్రదర్శించకుండా వారికి అందరితో సమాన స్థాయి కల్పించి ఆదరించడం ద్వారా మరో కోణంలో కూడా సాధారణ మానవ జీవితం గడపగాలమన్న భరోసా యివ్వాలి. విశ్వగురు రవీంద్రుని మాటల్లో చెప్పాలంటే "వైవిధ్యాలన్నింటిని చెరిపివేయడం కాకుండా ఎన్ని తేడాలున్నా ఐకమత్యంతో ఎలా కలిసిమెలసి ఉండగలమన్నదే అసలు సమస్య"

క్షేత్రస్థాయిలో ఈ మాటలను నిజం చేయడానికి వికలాంగులతో స్నేహపూర్వకంగా మెలగడమే సరైన మార్గం. ఒకరి సామర్థ్యంపై

**డా॥ గౌరవ్ రహేజా,** ప్రొఫెసర్, ఆర్కిటెక్చర్ & ప్లానింగ్ విభాగం, ఐ.ఐ.టీ., రూర్కీ.
E-mail: gr.iitroorkee@gmail.com

మరొకరు సవాలు విసిరుకోకుండా ప్రతిఒక్కరు తమలోని విభిన్నమైన ప్రతిభల సహాయంతో ఒకరికొకరు సహకరించుకునే విధంగా స్నేహపూర్వకమైన వాతావరణాన్ని సృష్టించుకునే అవకాశం ఉంటుంది. ఈ సాన్నిహిత్యాన్ని కొనసాగించడం వల్ల వచ్చే ఫలితాలను ఎప్పటికప్పుడు విశ్లేషించేలా ప్రయోగాత్మక పద్ధతిలో మన గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజలు కూడా వికలాంగులతో మరింత సన్నిహితంగా మెలిగేందుకు వీలైన సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఈ సహజీవనం మరింత బలపడేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం భారతదేశం మొత్తం మీద ఢిల్లీ మెట్రో సంస్థ వికలాంగులకు ప్రయాణ సౌకర్యాలను కల్పించడంలో ముందుందని సగర్వంగా చెప్పవచ్చు. మౌలిక వసతుల నిర్మాణం విషయంలోనే కాకుండా వాటి నిర్వహణకు సంబంధించిన సేవలు, సమాచార వ్యవస్థ అన్నింటిని కూడా సమన్వయ పరచి అన్నింటినీ అందుబాటులోకి తెచ్చేంలదుకు చర్యలు తీసుకున్నారు. స్థూలంగా చెప్పాలంటే మానవ వైవిధ్యాలన్నింటికి దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా విభిన్న వైకల్యాలు కలిగిన వారందరికీ వినియోగ పడేలా, ఆర్థిక సాంస్కృతిక, సామాజిక వైవిధ్యాలన్నింటినీ సమన్వయ పరచినట్టు కనిపిస్తుంది. అయినప్పటికీ అందుబాటులోకి వచ్చిన ఈ సౌకర్యాల గురించి అర్థం చేసుకుని తగిన ప్రయోజనం పొందాలంటే నిరంతర పరిశీలన, అధ్యయనం అవసరమవుతాయి.


## సుగమ్య భావన ప్రాముఖ్యత

సుగమ్యం అనే పదానికి ప్రత్యేకమైన నిర్వచనం అవసరం లేకపోయినప్పటి మానవీయ కోణంలో స్పందించడానికి వీలుగా మన మనస్సుతో బాటు సాంఘిక, సాంస్కృతిక జీవన విధానాన్ని మలచుకోవలసిన అవసరాన్ని మాత్రం గుర్తుచేస్తుంది. కేవలం భౌతికమైన సాన్నిహిత్యమే కాకుండా మనః పూర్వకంగా, సంస్థాగతంగా, సామాజిక పరమైన సాన్నిహిత్యం కూడా ఉండాలి. సులువుగా చెప్పాలంటే... నిత్య జీవన గమనంలో ఇతరులపై పెద్దగా ఆధారపడ వలసిన అవసరం లేకుండా, ఆత్మగౌరవానికి ఏమాత్రం భంగం కలగకుండా ఇతరులతో బెరకు లేకుండా మాట్లాడేందుకు, కలివిడిగా తిరిగేందుకు, కలిసిమెలిసి పనిచేసేందుకు తగిన వసతులను ఏర్పాటుచేసి చక్కటి సుహృద్భావ వాతావరణఅన్ని కల్పించడమే. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మన ఆత్మగౌరవానికి భంగం లేకుండా ఇతరులతో సమానంగా కలివిడిగా మాట్లాడుతూ స్వశక్తితో పనిచేయ గలుగుతున్నామా అని మనకు మనమే ప్రశ్నించుకోవలసి ఉంది. అప్పుడు సమాధానం ఔను అయితే నిజంగానే మన జీవితంలో సుగమ్య భావం పొందగులుగు తున్నామనుకోవచ్చు. లేదంటే అలా ఉండక పోవడానికి పరస్పర సంబంధాలు ఇతర కారణాలను భేరీజు వేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మానవత్వంపై అవగాహన వల్ల, మనిషిలో అంతర్ముఖంగా ఉండే ఆలోచనలకు – చేసేపనులకు మధ్య సమన్వయం వల్లనూ సుగమ్యం ఏర్పడుతుందని మనకు అర్థమవుతుంది. మన ఆలోచన విధానంలో మానవత్వం పరిమళించ గలిగితే సుగమ్యానికి సంపూర్ణమైన సానుకూలతతో ఉన్నట్టు, ఏదైనా ప్రత్యేకతలు కోరుకుంటే సుగమ్యం అసంపూర్ణమైనట్టు స్పష్టమవుతుంది. ఆవిధంగానే, సుగమ్యం లేకపోవడమంటే మనిషి చేసే కీలకమైన పనులకు సహకరించక పోవడమే. మన సాంఘిక, రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను ప్రతిబింబింప జేయడంలో మనం నివసిస్తున్న పరిసరాలు, మనకు ఎదురయ్యే అనుభవాలు కీలకపాత్ర వహిస్తాయి. మౌలిక వసతులు భౌతికంగా అందుబాటులో లేకపోవడం ఒక ఎత్తయితే, ఉన్న మౌలిక సంస్కృతిలో మౌలిక వసతులు కల్పించే సంస్కృతి లేకపోవడం లేదా అలాంటి సంస్కృతిలో మౌలిక వసతుల లభ్యతకు పెద్దలు చెప్పే అలవాటు ఉండటం కూడా మౌలిక వసతుల ఏర్పాటుకు, వినియోగానికీ అడ్డంకిగా నిలుస్తాయి. ఎంతో కాలంగా తమకు లభించవలసిన సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చుకోవడం ఇప్పటికీ కలగానే మిగిలిపోతున్నదని చాలామంది వికలాంగుల దీర్ఘానుభవం స్పష్టం చేస్తోంది. వికలాంగులకు మేలుచేసే పథకాలను అందుబాటులోకి తెచ్చేందుకు గత కొన్ని దశాబ్దాలుగా పెద్దఎత్తున పెడుతున్న పెట్టుబడులను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. వికలాంగుల సంక్షేమ పథకాల అమలు కోసం వికలాంగుల చట్టం 1995 చక్కని వేదికగా తోడ్పడుతోంది. అయితే “సంబంధిత ప్రభుత్వాలు, అధికారులు తమ నిధుల పరిధికి లోబడి వికలాంగులకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టవచ్చు” అనే మెలిక మాత్రం వికలాంగుల సంక్షేమాన్ని నీరసపరచేదిగా తయారైందన్నది వాస్తవం.

వికలాంగులకు అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చే క్రమంలో వికలాంగుల సంక్షేమ చట్టాన్ని విస్తృత పరచడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ లభిస్తోంది. అయితే విద్యా రంగంలో వికలాంగులకోసం తగిన వసతులు కల్పించకుండా వారు చదువుకోడం ఎలా సాధ్యమవుతుంది (!!) కార్యాలయాలలో వికలాంగులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో లేకుంటే వారు తక్కిన వారితో సమానంగా ఎలా పనిచేయ గలుగుతారు. 1995 వికలాంగుల సంక్షేమ చట్టం అమలులోకి వచ్చి రెండు దశాబ్దాలు దాటిన తర్వాత, ఎంతో గణనీయమైన ప్రగతి సాధించామని చెప్పుకుంటున్న తరుణంలో కూడా ప్రస్తుతం నెలకొన్న ఈ పరిస్థితిపై

సమీక్షించుకోవలసిందే. అందుబాటులో ఉన్న అభివృద్ధి, సౌకర్యాల పట్టికను తయారు చేసుకొంటే ప్రస్తుత పరిస్థితిపై వాస్తవ చిత్రం వెలుగులోకి వస్తుంది. "కొలతకు సిద్ధమైనదే వాస్తవానికి తయారైనట్టు" అన్న నానుడిని బట్టి ఏమిజరిగిందో వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చిన మౌలిక వసతులు (ప్రభుత్వ భవనాలు, వీధులు, సంస్థలు, వాహనాలు నిలిచే స్థలాలు, వగైరాలన్నింటి వద్ద ఉన్న పరిస్థితి) పరిగణనలోకి తీసుకొని నిర్ణీత సమయాలలో సమీక్షలు నిర్వహిస్తే ఏమేరకు అభివృద్ధి జరిగిందో, వికలాంగులకు మౌలిక సదుపాయాలు ఏమేరకు అదనంగా అందుబాటులోకి వచ్చాయో తెలుస్తుంది. అయితే ఫలితాలు ఎలా ఉన్నాయన్న అంశం ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలపై సమగ్రమైన పరిశోధన జరగాల్సిఉంది.

ఆశించిన నమూనా మౌలిక వసతి (నిర్మాణం/ఉత్పత్తి/సేవ) ద్వారా ఏస్థాయి జనాభాకు లబ్ధిచేకూరనుందో అంచనా వేసేందుకు "వినిట్ మోడల్"లో గీసిన ఒకటో చిత్రం ఉపకరిస్తుంది. ఒక ఉత్పత్తి, మౌలిక వసతి, స్థలం లేదా విధానం ఏ స్థాయి జనాభాకు వినియోగపడుతుందో విశ్లేషించేందుకు తగిన ఆసక్తికరమైన దృక్కోణాన్ని ఆవిష్కరిస్తోంది. ఆ తర్వాత ఇందుకోసం ఏస్థాయిలో జనాభాను లబ్ధిదారులుగా గుర్తిస్తారు. అలా ఎంపికైన వారిలో ఎవరికి లబ్ధిచేకూరింది అన్న అంశాలు పైనుంచి కిందికి వచ్చే క్రమంలో ఒక ప్రణాళికను ఈ చిత్రం వివరిస్తుంది. సుగమ్యం అంశంపై వాస్తవికమైన అభివృద్ధి విషయంలో సాధారణ పారిభాషిక అవగాహన కోసం నేడు స్పష్టమైన పరిశీలన జరిపేందుకు ఈ నమూనా సహకరిస్తుంది. సుగమ్యం అంశంపై పరిశీలన జరిపేందుకు ముందుకెళ్ళే క్రమంలో ఒక ఆసక్తికరమైన దారిని వినిట్ మోడల్ చూపెడుతుంది. భారతదేశంలో ఏర్పాటువుతున్న స్మార్ట్ సిటీలకు ఈ సారూప్య నమూనాను విస్తరించవచ్చు. వికలాంగులకు చేయూతనిచ్చే విశ్వజనీనమైన సుగమ్య భావన మన పరిశుభ్రమైన సుందర నగరాల్లోని సాంఘిక జీవన విధానానికి మరింత శోభ చేకూరుస్తుంది. పరిశుభ్రమైన సుందర నగరాల అభివృద్ధి వల్ల ఎవరికి ఎలా లాభం చేకూరుతుంది! వీటిలో ఏ విధివిధానాల ప్రకారం ఏ ప్రాతిపదికన వికలాంగులకు ప్రయోజనం చేకూరుతుంది! నూతన పట్టణాభివృద్ధి ప్రణాళికలో వికలాంగులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించే లక్ష్య సాధన కోసం "సుగమ్య సమగ్రప్రణాళిక"ను (Accessibility master plan) ఎలా జోడిస్తారో వేచి చూడాల్సి ఉంది.




"వినిట్ మోడల్" (సోర్స్: కీట్స్ యస్. & క్లార్క్సన్, 2004)

జనాభా లెక్కల ప్రాతిపదికను 2050 నాటికి వృద్ధుల సంఖ్యతోపాటు తాత్కాలిక వైకల్యాలు, ఆయుఃప్రమాణం పెరగడం వల్ల ఎదురయ్యే గుండె జబ్బులు, శ్వాస కోశ వ్యాధులు, తదితర రుగ్మతులతో భాదపడేవారి సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు వెల్లడవుతోంది. మరి వీరందరికీ తగిన మౌలిక వసతులు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించి అమలుచేసేందుకు సిద్ధంగా ఉన్నామా అన్న ప్రధానమైన ప్రశ్న ఈ సందర్భంగా తలెత్తక మానదు. అలాంటప్పుడు మనం మౌలిక వసతుల అందుబాటు సమస్యను ఎదుర్కొనేందుకు తగిన విధంగా ఖర్చులను అంచనా వేసి తగిన ప్రణాళికలను రూపొందించుకోవలసి ఉంది. సహజమైన మన స్థూల అవగాహన ప్రకారం ఒక సమాజం లేదా దేశం తన ఖర్చులను తగ్గించుకునే క్రమంలో లబ్దిదారులను విస్మరించడం, ఇతర దేశాలపై మరింతగా ఆధార పడడం, ఆర్థిక అసమానతల పెరుగుదలను నిందలు పాడడం సహజమే. ఇలాంటి పరిస్థితుల్లో సాన్నిహిత్యం వల్ల ఖర్చులు తగ్గిపోవడమేగాక స్వతంత్రత కూడా మెరుగుపడే అవకాశం ఉంది.

## ప్రగతి మార్గం

ప్రగతి మార్గంలో ఒక అడుగు ముందుకు పడాలంటే విజ్ఞులైన పెద్దలతో బాటు పౌరులతో సహా పలువురు భాగస్వాములుగా కలసిమెలసి నడవాల్సి ఉంటుంది. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ కేంద్రాలు, విద్యా, వైద్య సంస్థలు, రవాణా కేంద్రాల వద్ద వికలాంగులకు తగిన మౌలిక సౌకర్యాలు కల్పించాలంటే ప్రభుత్వ సహకారంతో బాటు వ్యక్తిగత చొరవ, భాగసామ్య ప్రణాళిక అవసరం. **వికలాంగులకు మౌలిక వసతుల కల్పన విషయంలో కనీస అవసరం ప్రాతిపదికన కాకుండా హద్దులు లేని అత్యుత్తమ విధానాలను అవలభించవలసిన అవసరం ఉంది.** పురపాలక సంఘాలు, తనిఖీ అధికారులు మౌలిక వసతుల అందుబాటు అంశాల రూపకల్పన, ప్రణాళిక రచన, పనితీరును పరిశీలించే విషయాలను దీర్ఘకాలిక వ్యూహంలో అంతర్భాగంగా చేపట్టే వీలు కల్పించే పద్ధతిని అనుసరిస్తూ అభివృద్ధి అధికారుల అధికార పరిధిని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి 2015లో ప్రారంభించిన ఆక్సెసిబుల్ ఇండియా క్యాంపెయిన్ కార్యక్రమం వికలాంగులకే గాక

*తరువాయి 50వ పేజీలో...*

# సాంకేతిక పరిజ్ఞానంతో వైకల్యం నుంచి వెలుగు పథంలోకి



**దృష్టి సంబంధిత వైకల్యం పాక్షికమైనది కావచ్చు లేదా పూర్తి స్థాయిలో ఉండేదీ కావచ్చు. అలాగే ఇది పుట్టుకతో ఏర్పడవచ్చు లేదా జీవితంలో ఎప్పుడైనా ఏర్పడవచ్చు. సగానికి పైగా అంధత్వ సమస్యలను ముందుగానే నిరోధించవచ్చు. కంటిచూపు కోల్పోవడానికి దారితీసే చాలా రకాల వ్యాధులు వాటి తొలి దశలో ఎలాంటి వ్యాధి లక్షణాలు పైకి కనిపించవు. అందువల్ల ఇలాంటి వ్యాధులు సంక్రమించే దశకంటే ముందే, లేదా వ్యాధి ప్రాథమిక దశలోనే తగిన నేత్ర సంరక్షణ చర్యలు అవసరం. ఎప్పటికప్పుడు దృష్టి సంబంధిత పరీక్షలు నిర్వహించుకోవడం అవసరం.**

శారీరక, మానసిక (వైకల్య) స్థితి కారణంగా ఎవరైనా వ్యక్తికి కొన్ని రకాల కార్యకలాపాలు నిర్వహించడం గానీ(కార్యకలాపాల పరిమితి) లేదా, తన చుట్టూ ఉన్న ప్రపంచంలోని వివిధ కార్యకలాపాలలో పాలు పంచుకోవడం గానీ మరింత కష్టంగా మారడాన్ని వైకల్యంగా వ్యాధుల నియంత్రణా కేంద్రం (సిడిసి) నిర్వచించింది.

వైకల్యం అనేది ఎన్నోరకాలు. అది ఆయా వ్యక్తుల కంటిచూపు, కదలిక, ఆలోచన, జ్ఞాపకశక్తి, నేర్చుకోవడం, ఇతరులతో సంభాషించడం, మానసిక ఆరోగ్యం, వినికిడి, సామాజిక సంబంధాలు వంటి ఎన్నో రకాలకు సంబంధించినది కూడా. వైకల్యం అనేది ఒక్కొక్కరిపై ఒక్కొక్క రకమైన ప్రభావాన్ని చూపుతుంటుంది. అందువల్ల ఇలాంటి వారినందరినీ సామర్థ్యాలు లోపించినవారిగా ఒకే రీతిలో సాధారణీకరించడం సరైనది కాదు. మనిషి జీవితంలో ఎవరైనా, ఎప్పుడైనా వైకల్యానికి గురికావచ్చు. అన్ని సందర్భాలలో పుట్టుకతోనే వైకల్యం అనేది సంభవించకపోవచ్చు. ప్రమాదాలు, దుర్ఘటనల వల్ల కూడా వైకల్యం ప్రాప్తించవచ్చు.

**ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, వైకల్యానికి మూడు పార్శ్వాలు.**

1. వ్యక్తి శారీరక నిర్మాణం లేదా పనితీరులో లోపం లేదా మానసికస్థితిలో లోపం. ఉదాహరణకు అవయవ లోపం లేదా దృష్టి లేదా జ్ఞాపకశక్తి కోల్పోవడం.
2. కార్యకలాపాల నిర్వహణలో పరిమితి. అంటే చూడడం, వినడం, నడవడం, సమస్యపరిష్కారంలో సంక్లిష్టతను ఎదుర్కోవడం.
3. రోజువారీ కార్యకలాపాలలో పాలుపంచుకోవడం లో పరిమితులు అంటే పనిచేయడంలో సామాజిక, వినోద కార్యకలాపాలలో పాలుపంచుకోలేక పోవడడం వంటివి.

వైకల్యం అనేది పుట్టుకతో రావచ్చు లేదా జీవితంలో ఎప్పుడైనా రావచ్చు. జ్ఞాపక శక్తి కోల్పోవడం, అభ్యసన సామర్థ్యం, అవగాహనా సామర్థ్యం కోల్పోవడం, తనచుట్టూ ఉన్న పరిసరాలలో తిరగలేక పోవడంతో పాటు చూపు,, వినికిడి, ప్రవర్తన, లేదా ఇతర అంశాలకు సంబంధించి కూడా వైకల్యం సంప్రాప్తించవచ్చు. ఇది జన్యుపరంగా లేదా జీవరూప పంరగా ఏర్పడిన లోపం వల్ల శరీరంలోని వివిధ భాగాలు లేదా అవయవాలపై ప్రభావం చూపుతుంది.

**అమిత్ సింగ్,** రిసెర్చ్ స్కాలర్, ఢిల్లీ విశ్వవిద్యాలయం E-mail: amitsinghnewel@gmail.com
**కపిల్ కుమార్,** రిసెర్చ్ స్కాలర్, ఢిల్లీ విశ్వవిద్యాలయం E-mail:amitk.singh@outlook.com

కొన్ని రకాల ఆరోగ్య స్థితిగతులు, ఉదాహరణకు మధుమేహం, రక్తపోటు వంటి వాడికారణంగా కూడా చూపు కోల్పోవడం, నరాలు దెబ్బతినడం, అవయవాలు దెబ్బతినడం వంటివి జరగవచ్చు. వైకల్యం అనేది క్రమేపీ పెరుగుతూపోయేది కావచ్చు (ఉదాహరణకు అల్జీమీర్స్‌వ్యాధి) లేదా స్థిరంగా ఉండేది కావచ్చు (అవయవ నష్టం) లేదా అప్పుడప్పుడు కనిపించేదీ కావచ్చు..

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంటర్నేషనల్ క్లాసిఫికేషన్ ఆఫ్ ఫంక్షనింగ్ , డిజబిలిటీ అండ్ హెల్త్ (ఐసిఎఫ్)ను 2001లో ప్రచురించింది. శరీరంలోని కీలక భాగాల పనితీరు వర్గీకరణ, శరీర నిర్మాణం దాని కార్యకలాపాలు ఆయా కార్యకలాపాలలో పాలుపంచుకునే స్థాయి, అలాగే మనచుట్టూ ఉన్న ప్రపంచంలోని స్థితిగతులు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే తీరు వంటి వాటికి సంబంధించి ఐసిఎఎన్ ప్రమాణీకృత వర్గీకరణగా చెప్పుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచురించిన ఐసిఎఫ్ ప్రకారం 'కార్యకలాపం' అంటే , ఎవరైనా వ్యక్తి చేసే చర్య లేదా ఏదైనా పనిని అమలు చేయడంగా నిర్వచించింది. అలాగే 'పాల్గొనడం.' అంటే జీవన పరిస్థితులలో పాలుపంచుకోవడం అని వివరించింది. వైకల్యం కలిగిన వారికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో సహాయకారిగా ఉంటుంది. వారి వారి అవసరాలకు తగినట్టుగా సాంకేతికత అందుబాటులోకి రావడం వల్ల వివిధ వైకల్యాలుగల వారికి తగిన సామర్థ్యాలను ఇవి అందిస్తున్నాయి.

వైకల్యం కలిగిన వారు తమ రోజువారి ఉద్యోగాలు చేసుకోడానికి సాంకేతిక పరిజ్ఞానం సహకరిస్తోంది. ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(ఐసిటి) సమాచార సాంకేతిక పరిజ్ఞానం దృష్టికి సంబంధించిన వైకల్యాన్ని అధిగమించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. టెలికమ్యూనికేషన్స్ ద్వారా సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఉపకరిస్తుంది. ఐసిటి కింద కంప్యూటర్లు, ఇంటర్నెట్, వైర్‌లెస్ నెట్‌వర్క్‌లు ,సెల్‌ఫోన్లు ఇతర కమ్యూనికేషన్ సాధనాలు, ఉపకరణాలను చెప్పుకోవచ్చు. సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు విస్తరిస్తూ కొత్త కమ్యూనికేషన్ సామర్థ్యాలను అందిపుచ్చుకుంటోంది. దృష్టికి సంబంధించిన వైకల్యాన్నే తీసుకుంటే జాతీయ నమూనా సర్వే సంస్థ (నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్-ఎన్.ఎస్.ఎస్.ఒ) గణాంకాలు, 2001 నాటి జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో దృష్టికి సంబంధించిన వైకల్యం దేశంలోని ఇతర వైకల్యాల వారి సంఖ్యతో పోలిస్తే రెండో స్థానంలో ఉంది. చలన సంబంధమైన వైకల్యాలు ఎదుర్కొంటున్న వారు మొదటి స్థానంలో ఉన్నారు.. దృష్టికి సంబంధించిన వైకల్యం చలన సంబంధ వైకల్యంలా కాకుండా ఇది కేవలం ఒకే ఒక అవయవం పనితీరులో తలెత్తిన లోపం వల్ల ఏర్పడుతుంది.


కాదు. న్యూరాన్లు, బ్రెయిన్ ఆప్టికల్ లోబ్‌కు సంబంధించినది కూడా.

దృష్టి సంబంధిత వైకల్యం పాక్షికమైనది కావచ్చు లేదా పూర్తి స్థాయిలో ఉండేదీ కావచ్చు. అలాగే ఇది పుట్టుకతో ఏర్పడవచ్చు లేదా జీవితంలో ఎప్పుడైనా ఏర్పడవచ్చు. దృష్టి వైకల్యం వ్యాధుల కారణంగా , ప్రమాదం కారణంగా లేదా పుట్టుకతోనే వచ్చినది కావచ్చు. సగానికి పైగా అంధత్వ సమస్యలను ముందుగానే నిరోధించవచ్చు. కంటిచూపు కోల్పోవడానికి దారితీసే చాలా రకాల వ్యాధులు వాటి తొలి దశలో ఎలాంటి వ్యాధి లక్షణాలు పైకి కనిపించవు. అందువల్ల ఇలాంటి వ్యాధులు సంక్రమించే దశకంటే ముందే, లేదా వ్యాధి ప్రాథమిక దశలోనే తగిన నేత్ర సంరక్షణ చర్యలు అవసరం. ఎప్పటికప్పుడు దృష్టి సంబంధిత పరీక్షలు నిర్వహించుకోవడం అవసరం. చాలావరకు అంధత్వానికి దారితీసే సమస్యలకు పరీక్షలు, ముందస్తు చికిత్సలు ఉన్నాయి. ఇందులో


**వివిధ వైకల్యాలకు సంబంధించిన గణాంకాలు (లక్షలలో)**

| వైకల్యం | ఎన్ఎస్ఎస్ఒ (లక్షలు/శాతంలో) | జనాభాలెక్కలు (లక్షలు/శాతంలో) |
|---|---|---|
| చలన | 106.34 (51.19%) | 61.05 (27.86%) |
| దృష్టి | 28.26 (13.60%) | 106.3 (48.54%) |
| వినికిడి | 30.62 (14.74%) | 12.62 (5.76%) |
| మాట | 20.96 (10.09%) | 16.41 (7.49%) |
| మానసిక | 20.96 (10.09%) | 22.64 (10.33%) |
| మొత్తం | 207.73 (1.8%) | 219.02 (2.1%) |

దృష్టికి సంబంధించిన వైకల్యం , లేదా దృష్టి కోల్పోవడం అంటే సాధారణ కంటి అద్దాలు, కాంటాక్టు లెన్సులు, మందులు, శస్త్రచికిత్సలతో వీటిని నయం చేయలేనిదిగా చెప్పుకోవచ్చు. దీనివల్ల వ్యక్తి తన రోజువారి కార్యకలాపాలను కొనసాగించ లేకపోవచ్చు. ఇది కంటికి సంబంధించినదే అయినా, ఇది కేవలం కంటికి మాత్రమే పరిమితమైనది కొన్ని తక్కువ ఖర్చుతో కూడుకున్నవి. అయితే చూపు పూర్తిగా పోయే అంధత్వం ఒక్కటే కాకుండా దృష్టి వైకల్యానికి సంబంధించిన మరికొన్ని స్థితులూ ఉన్నాయి. ఆయా దృష్టిలోపాల్నిబట్టి పాక్షిక అంధత్వం, తక్కువ కంటిచూపు,,అంధత్వం, నిబంధనల మేరకు కంటి చూపు లేమి వంటి పదాలు వాడుకలో ఉన్నాయి.




**కన్ను అంతర్భాగాలు**




**సహాయకారిగా ఐసిటి**

ప్రత్యేకంగా అమర్చిన ఏదైనా ఒక ఉపకరణం లేదా సేవ వల్ల వైకల్యం కలిగిన విద్యార్థి కార్యసాధకత మెరుగుపడినా, స్వతంత్రంగా మెలగడానికి వీలు కల్పించినా అలాంటి సాంకేతికతను సహాయ సాంకేతికత అని అంటారు. ఇలాంటి సహాయ సాంకేతికత వల్ల, దృష్టి సంబంధమైన వైకల్యం కలిగిన వారు, (అదనపు వైకల్యాలు ఉన్నా, లేకపోయినా) తమ సాధారణ పాఠ్య ప్రణాళికను మరింతగా తెలుసుకోవడానికి, విద్యాసంబంధ పనితీరును మెరుగుపరుచుకోవడానికి సహాయ సాంకేతికత (అసిస్టివ్ టెక్నాలజీ -ఎటి) ఉపయోగపడుతుంది. దృష్టిసంబంధమైన వైకల్యం కలిగిన వారిలో చాలా మంది విజన్ రిహాబిలిటేషన్, పరిసరాలలో మార్పులు, సహాయ సాంకేతికత వల్ల స్వల్పంగా ఉన్న దృష్టిని గరిష్ఠస్థాయిలో మెరుగుపరచుకొని స్వతంత్రంగా మెరుగైన జీవనం సాగించడానికి వీలుకలుగుతుంది. వివిధ వైకల్యాలు గల వారిని ఆదుకునే సాధనంగా సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుంది.

**చేతికర్ర...**

సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందించిన చేతికర్ర లాంటి పరికరం దృష్టివైకల్యం కలిగిన వారికి అత్యంత ఉపయోగకారిగా ఉంటోంది. మార్గంలో అడ్డంకులను తెలుసుకోవడానికి, ఎత్తు పల్లాలను తెలుసుకోవడానికి ఇది ఉపకరిస్తుంది. కంప్యూటర్ ప్రాసెసింగ్ పరిజ్ఞానంతో కూడిన అల్ట్రాసోనిక్ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా ఎకో లొకేషన్ సిగ్నల్‌తో వివిధ ప్రదేశాలలోని అడ్డంకులను ముందుగానే గుర్తించడానికి వీలు కలుగుతుంది. ఎకో లొకేషన్‌కు ఇది కొత్త అర్థాన్నిస్తోంది.ధ్వని సంబంధిత హెచ్చరికలు, వైబ్రేషన్ సిగ్నళ్లు, స్పర్శజ్ఞానానికి సంబంధించిన సంకేతాల ద్వారా మార్గంలోని అడ్డంకులను ముందుగానే గుర్తించడానికి అవకాశం కలుగుతుంది.

**నావిగేషన్ ఉపకరణాలు.....**

దృష్టి వైకల్యం కలిగిన వారు దూర ప్రాంత పర్యటనలకు వెళ్లినపుడు ఉపయోగకరంగా ఉండే విధంగా పలే నావిగేషనల్ ఉపకరణాలు రూపుదిద్దుకున్నాయి. ఆయా పరిసరాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవి అందిస్తాయి. ఉదాహరణకు ప్రాంతం, వ్యక్తిగత ప్రాధాన్యతలు, వంటి వాటిని వారు ఉపయోగించే కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా ఇలాంటి సమాచారాన్ని ఆ తర్వాత దూరర ప్రాంతాలకు వెళ్లినపుడు ఉపయోగించుకోవడానికి వీలు కలుగుతుంది. ఈ పరికరాలను వాడుతున్న వ్యక్తి తన పరిసరాలగురించి తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. నావిగేషనల్ టెక్నాలజీని గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. అంతేకాదు, డాటా ఆధారిత మొబైల్‌ను దీనికి కలిపితే దానిని వాడే వారు ఇంటర్నెట్‌తో అనుసంధానమై మొబైల్ టవర్ల ఆధారంగా మరింత మెరుగైన రీతిలో ఆయా ప్రాంతాలను తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. దీనిని అసిస్టెడ్ జిపిఎస్‌గా చెప్పుకోవచ్చు.

వైర్‌లెస్ పరికరాలైన వై-ఫై ( వైర్‌లెస్ ఫిడిలిటీ) ఎన్ఎఫ్.సి (నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్), ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ, బ్లూటూత్ సాంకేతిక పరిజ్ఞానం వంటివి దృష్టి వైకల్యం కలిగిన వారికి ఉపకరిస్తాయి. ఈ పరికరాలు విడిగానూ, ఉమ్మడిగానూ లేక మొబలైన టెలిఫోన్ సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానంతో దృష్టివైకల్యం కల వారి కీలక అవసరాలను తీర్చగలుగుతాయి.

రోజువారీ జీవితంలో చదవడం అనేది కీలకమైనది. వివిధ కోణాల నుంచి చూసినపుడు ఇది ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశం. బిల్లులు సరిచూడడం, పాఠ్య పుస్తకం చదవడం, వార్తా పత్రిక చదవడం వంటివి ఇలాంటి వాటిలో కొన్ని. దృష్టి సంబంధిత వైకల్యం కలిగిన వారు ముద్రిత పేజీని

సులభంగా చదవ లేరు. ఇలాంటి వారికి ఉపయుక్తంగా ఉండి వారి పఠన అవసరాలకు అనుగుణంగా సహాయక సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించారు. ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానంలో చెప్పుకోదగినది ఆప్టికల్ క్యారక్టర్ రీడర్(ఒసిఆర్) ప్రధానమైనది. దృష్టి సంబంధిత వైకల్యం కలిగిన వారికి డిజిటల్ పుస్తకాల డిస్‌ప్లే టెక్నాలజీ విషయంలో డిఎఐఎస్‌వైని అంతర్జాతీయ ప్రమాణంగా పాటిస్తారు. వీడియా మాగ్నిఫయర్‌లు ఆల్బినిజం కలిగిన వారు పాఠశాలలో , పని ప్రదేశంలో వ్యక్తిగత జీవితంలో ఆనందంగా పనులు చేసుకోడానికి వీలుకలిగిస్తుంది. వీడియో మాగ్నిఫయర్‌ల ద్వారా పరిస్థితిని చక్కదిద్దవచ్చు. చాలావరకు కాటరాక్ట్ లోపాలు కాటరాక్ట్ శస్త్రచికిత్సల ద్వారా సరిదిద్దవచ్చు. కాటరాక్ట్ శస్త్రచికిత్స సరైన ప్రత్యామ్నాయం కానప్పుడు డిస్‌ప్లే టెక్నాలజీని ఉపయోగించి అక్షరాలను, వస్తువులను పెద్దవిగా కనిపించేలా చేయవచ్చు. ఆప్టికల్ కరక్షన్ రీడర్ కలిగిన స్క్రీన్ రీడింగ్ సాఫ్ట్‌వేర్ కూడా వీరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే డయాబిటిక్ రెటినోపతి కలిగిన వారికీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మధుమేహం కలిగిన ఎంతో మందికి చేతివేళ్లు తక్కువ స్పర్శజ్ఞానాన్ని కలిగి ఉండే అవకాశం ఉంది. ఇలాంటి వారు బ్రెయిలీ లిపిని ఉపయోగించలేదరు. రెటినైటిస్ పిగ్మెంటోసా వారు అక్షరాలు చదవడానికి హై కాంట్రాస్ట్ డిస్‌ప్లే టెక్నాలజీ ఉపయోగపడుతుంది.

సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐసిటి) కేవలం పరిమిత అవసరాలకే కాకుండా వయసురీత్యా అనారోగ్యం కారణంగా బలహీనంగా ఉన్న, పాడైపోయిన ఆక్యులర్ కండరాలకు తగిన సైజులలో ఉపకరణాలను రూపొందించవచ్చు. సహజసిద్ధంగా దృష్టిని సరిచేయడానికి అవసరమైన రీతిలో ఇందుకు సంబంధించిన ప్రోగ్రామింగ్ చేయవచ్చు. పాడైపోయిన, సరిగా పనిచేయని కంటి నరాల స్థానంలో నరాల ద్వారా మెదడుకు నేరుగా సంకేతాలు పంపడానికి ఆప్టిక్ నర్వ్ ఎలక్ట్రోడ్‌లు, ఇంప్లాంట్‌లు వాడవచ్చు. దృష్టిని సరిచేయడానికి సంకేతాలను అందుకోడానికి ఎలక్ట్రోడ్‌లను ఉపయోగించవచ్చు.

దృష్టిని సరిచేయడానికి, సంకేతాలను అందుకోడానికి ఎలక్ట్రోడ్‌లను ఉపయోగించవచ్చు.

ఇక వ్యక్తిగత కంప్యూటర్లు, చేతితో ఉపయోగించే సాధనాలు కూడా దృష్టి వైకల్యం కలిగిన వారికి ఉపకరిస్తాయి. వీటిని ఉపయోగించే వారి అవసరాలకు అనుగుణంగా వీటిని సర్దుబాటు చేయవచ్చు.

సమాచార సాంకేతిక పరిజ్ఞాన పరికరాలను సమీకృతం చేయడానికి కొత్త పరికరం తయారీకి లేదా కొత్త పని చేపట్టడానికి బహు విధాలుగా ఐసిటి ఉపయోగపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఉపకరణాలు స్వయం చాలితంగా లేదా కోరిన విధంగా కార్యకలాపాలు నిర్వహించడానికి అనుగుణంగా ప్రోగ్రాం చేయడానికి వీలుంది. ఇందుకు ఉదాహరణగా మైక్రోసాఫ్ట్ సిటీన్ అన్‌లాక్‌డ్ ప్రాజెక్టను చెప్పుకోవచ్చు.. ఇందులో అధునాతన జిపిఎస్, స్మార్ట్‌ఫోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దృష్టి వైకల్యం కలిగిన వారు తమంత తాముగా ఆయా నగరాలలో వివిధ ప్రదేశాలను గుర్తుపట్టి తిరగ కలిగే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇందులో హెడ్‌ఫోన్, ఆక్సిలరోమీటర్, గైరోమీటర్, కంపాస్ హెడ్‌ఫోన్‌లో వివిధ దిక్కులనుంచి వచ్చే ధ్వనిని గుర్తించి తెలపడానికి వీలు కలుగుతుంది. బ్లూటూత్ రిమోట్‌లోని ఓరియంటేట్ మీటను నొక్కడం ద్వారా ఆ వ్యక్తి తాను ఖచితంగా ఎక్కడ ఉన్నదీ తెలుసుకోగలుగుతాడు. అలాగే తన పరిసరాల వివరాలు ఏమిటో తెలుసుకోవచ్చు. దీనికి ఒక కెమెరా కూడా ఉంటుంది. దీని ద్వారా చుట్టు పక్కల వారిని, అక్కడి వస్తువులను గుర్తించి పరిసరాలలో ఏం జరుగుతున్నదో తెలియజేస్తుంది.

ఇక మరింత మెరుగు పరిచిన బ్రెయిలీని కూడా అభివీద్ధి చేస్తున్నారు. దీనివల్ల అంధులు వేగంగా చదవడమే కాక, ఖర్చుతో కూడుకున్న బ్రెయిలీ ప్రింటర్‌లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా పుస్తకాలు, ఇతర సమాచారం చదవడానికి వీలు కల్పించనున్నారు. వివిధ పుస్తకాలను నేరుగా బ్రెయిలీలోకి మార్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిచేస్తున్నారు.

వ్యక్తిగత సూచనలు, అక్షరాలను మాటలుగా మార్చే సాధనాల వంటివి దృష్టి వైకల్యం కలిగిన వారికి ఎంతగానో ఉపకరించి వారి జీవితాన్ని ఇబ్బందులు లేకుండా చూస్తాయి.

**ముగింపు....**

సమాచార సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కడం, కొత్త సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి వంటి వాటితో వివిధ రకాల వైకల్యం కలిగిన వారు ప్రత్యేకించి దృష్టి వైకల్యం కలిగిన వారికి ఎంతో మేలు జరుగుతుంది. వ్యక్తుల దృష్టి వైకల్యానికి కారణమౌతున్న పరిస్థితులు ప్రత్యేకమైనవి అయినట్టే, అందుకు పరిష్కారాలూ ప్రత్యేకంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఒక్కో సమస్య ఒక్కోరకంగా ప్రత్యేకమైనది కనుక అన్ని సమస్యలకూ ఒకే పరిష్కారం అన్నది సాధ్యంకాదు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా పరికరాలను తయారు చేయడానికి ఐసిటిని ఉపయోగించవచ్చు.. అలాగే ఐసిటి ఆధారిత పరికరాలను వాడే వారి జీవితం మరింత సులభతరం అయ్యేలా చేయవచ్చు. వివిధ వర్గాలవారి అవసరాలకు తగిన విధంగా ఆయా పరికరాలను ప్రత్యేకంగా తయారు చేయడానికీ అవకాశం ఉంది. ■

**సమ్మిళిత విద్య**

# 'సహిత విద్య'తో దివ్యాంగ పిల్లల జీవితాల్లో వెలుగులు




**దివ్యాంగ పిల్లలకు చదువుతోపాటు చిన్న చిన్న పనుల్లో కూడా శిక్షణ ఇప్పిస్తోంది ప్రభుత్వం. తద్వారా వారు భవిష్యత్తులో తమ కాళ్లమీద తాము నిలబడ్డానికి అవకాశం ఉంటుంది. దివ్యాంగ పిల్లలను ఒక భారంగా భావించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సక్రమంగా వినియోగించుకున్నట్లయితే 'సహిత విద్య' ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపొచ్చు.**

దివ్యాంగ పిల్లలక్కూడా ఇతర పిల్లలతో సమానంగా చదువుకునే హక్కు ఉంది. అయితే పాఠాలను వారికర్థమయ్యే రీతుల్లోనే ప్రత్యేక పద్ధతుల ద్వారా బోధించాలి. అందుకు ఎంతో మంది సుశిక్షితులైన ఉపాధ్యాయులు మనకు అందుబాటులో ఉన్నారు. ఆ ఉపాధ్యాయులను గుర్తించి వారి దగ్గరికి పిల్లలను తీసుకెళ్లి చదువు చెప్పించాలి. చాలా మంది తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లల పట్ల అశ్రద్ధ చూపుతుండటం మనం చూస్తుంటాం. వారికి విద్యాబుద్ధులు చెప్పించకుండా 'వారి ప్రాప్తం ఇలా ఉందని' వదిలేస్తుండటం కూడా గమనిస్తుంటాం. కానీ అది చాలా తప్పు.

ఇతర పిల్లలతో సమానంగా తల్లిదండ్రులు దివ్యాంగ పిల్లలను కూడా చూడాల్సిన అవసరం ఉంది. నిజం చెప్పాలంటే అంతకు మించి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. దివ్యాంగ పిల్లలకు ఎలా చెబితే కొన్ని విషయాలు అర్థం అవుతాయో తల్లిదండ్రులు గుర్తించినంతగా మరెవరూ గుర్తించలేరు. వారి సమస్య ఏమిటో తెలుసుకుని దానికి తగ్గట్టుగా కొంత ఊతమిస్తే దివ్యాంగ పిల్లలు ఎందులోనూ ఇతర పిల్లలకు తీసిపోరు. పైగా తల్లిదండ్రులుగా వారికి జన్మనిచ్చి నందుకు గర్వపడే పరిస్థితులు తీసుకొస్తారు.

అందులోనూ దివ్యాంగ పిల్లలను ఇప్పుడు ఎవరూ ఒక భారంగా భావించాల్సిన అవసరం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికోసం అనేక పథకాలు ప్రవేశ పెడుతున్నాయి. 'సర్వశిక్షా అభియాన్' ద్వారా 'భవిత కేంద్రాలను' నెలకొల్పి 'సహిత విద్య'ను విజయవంతంగా అందిస్తున్నాయి. ఏటా కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.



**సహిత విద్య పొందుతున్న దివ్యాంగ బాలలు**

**షేక్ మహమ్మద్ షరీఫ్,** మీడియా సలహాదారుడు, పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఫోన్ : 96034 29366.

### ఆంధ్రప్రదేశ్‌లో సహిత విద్య :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడిచే అతి ముఖ్యమైన పథకం సర్వశిక్షా అభియాన్. ఈ పథకం కింద నడిచే అనేక కార్యక్రమాల్లో 'సహిత విద్య' ప్రధానమైనది. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను (దివ్యాంగ పిల్లలను) గుర్తించి వారిని బడిలో చేర్పించి, అక్కడ వారికి అవసరమైన సదుపాయాలు కల్పించి, ఇతర పిల్లలతో సమానంగా చదువుకునేందుకు సర్వశిక్షా అభియాన్ ద్వారా అవకాశం కల్పిస్తోంది ప్రభుత్వం. ఇందుకోసం ప్రత్యేకంగా భవిత కేంద్రాలను నెలకొల్పింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయితే ప్రతి మూడు మండలాలకు ఒకటి చొప్పున మొత్తం 226 భవిత కేంద్రాలున్నాయి. 12080 మంది పిల్లలు అక్కడ చదువుకుంటున్నారు. వీరి కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1259మంది ఉపాధ్యాయులను నియమించింది. వీరిని ఐఈఆర్‌టిలు (ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ టీచర్) అంటారు. 226 మంది ఆయాలు భవిత కేంద్రాల్లో పనిచేస్తున్నారు.

నిజానికి 2015-2016 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తమ్మీద 1,02,932 మంది ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించారు అధికారులు. వారిలో 80,977 మందిని సాధారణ పాఠశాలల్లో చేర్చారు. 12080 మందికి ప్రత్యేక శిక్షణ అవసరమని గుర్తించి వారిని భవిత కేంద్రాల్లో చేర్చారు. ఇక 4,828 మంది కనీసం పాఠశాలకు కూడా రాలేని పరిస్థితిలో ఉంటే వారికి ఇంటివద్దనే విద్యను అందించే ఏర్పాటు చేస్తున్నారు. అంటే ఏ దశలోనూ ఏ ఒక్క దివ్యాంగ చిన్నారి కూడా చదువు కోకుండా ఉండేందుకు వీల్లేదన్నమాట.

కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015-2016 సంవత్సరానికి గాను దాదాపు 20 కోట్ల రూపాయలు దివ్యాంగ పిల్లల కోసం కేటాయించింది. దీని కింద పిల్లలకు అనేక సదుపాయాలు కల్పించింది. 276మంది ఫిజియోథెరపిస్టులతో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేకమంది పిల్లలకు వైద్య సేవలు అందించింది. గ్రహణమొర్రి వంటి వాటికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించింది. 5,735 పాఠశాలల్లో దైవాంగ చిన్నారుల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లను నిర్మించింది. 27,710 పాఠశాలల్లో ర్యాంపులు, రైలింగ్స్ ఏర్పాటు చేసింది. ప్రతి మండలంలో చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాలున్న పిల్లల పట్ల సామాజిక బాధ్యతను గుర్తు చేసింది. దివ్యాంగ పిల్లలకు ఇతర పిల్లలతో సమానంగా బడిలో బోధించేందుకు ఉపాధ్యాయులక్కూడా ఎప్పటికప్పుడు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. పిల్లలకు ఊతకర్రలు, మూడు చక్రాల సైకిళ్లు, కళ్లద్దాలు, బ్రెయిలీ వంటి ప్రత్యేకంగా రూపొందించిన పలు పుస్తకాలు అందించింది. 24 స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకుని విజయవంతంగా పిల్లలకు 'సహిత విద్యను' అందిస్తోంది.

### రవాణా మరియు సహాయకుల కోసం ప్రత్యేక భత్యం చెల్లింపు :

దివ్యాంగపిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చడమే కాకుండా వారు రోజూ పాఠశాలకు రావడానికి అనువుగా నెలకు 250 రూపాయల రవాణా భత్యాన్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. ఒక వేళ దివ్యాంగ పిల్లలను పాఠశాలకు తీసుకురావడానికి సహాయకులు అవసరమైతే వారి కోసం కూడా కొంత భత్యాన్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. 2015-16 సంవత్సరానికి గాను ప్రభుత్వం 10, 252 మంది చిన్నారులకు రవాణా భత్యం చెల్లించింది. అలాగే 8012 మంది చిన్నారులకు సహాయకుల భత్యం చెల్లించింది. దీంతో పాఠశాలకు క్రమం తప్పకుండా చిన్నారులు హాజరవుతున్నారు.

### వృత్తివిద్యలో శిక్షణ :

దివ్యాంగ పిల్లలకు చదువుతోపాటు చిన్న చిన్న పనుల్లో కూడా శిక్షణ ఇప్పిస్తోంది ప్రభుత్వం. తద్వారా వారు భవిష్యత్తులో తమ కాళ్లమీద తాము నిలబడ్డానికి అవకాశం ఉంటుంది. కళలు, ఆటల పట్ల ఆసక్తి ఉన్నవారికి వివిధ పోటీలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తోంది.

### ప్రత్యేక అవసరాలు గల ఆడపిల్లల కోసం:

ఇక ప్రత్యేక అవసరాలున్న ఆడపిల్లల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ కింద రాష్ట్రంలో 352 కస్తూర్బాగాంధీ బాలికా పాఠశాలలను నడుపుతోంది. వీటన్నింటిలో ప్రతి స్కూల్లో ప్రత్యేక అవసరాలున్న ఆడపిల్లల కోసం 20 సీట్లను కేటాయించింది ప్రభుత్వం.

కాబట్టి దివ్యాంగ పిల్లలను ఒక భారంగా భావించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సక్రమంగా వినియోగించుకున్నట్లయితే 'సహిత విద్య' ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపొచ్చు.



భవిత కేంద్రాలలో సంరక్షణ పొందుతున్న దివ్యాంగులు ■

# కిశోరబాలల ఆరోగ్యం



**టీనేజర్ల జనాభా సంపూర్ణ వికాసం కోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2014 జనవరి 7న, రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమాన్ని (ఆర్.కె.ఎస్.కె) ప్రారంభించింది. అట్టడుగు మరియు పేద వర్గాలకు చెందినవారిపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, స్త్రీలు మరియు పురుషులు, గ్రామీణులు మరియు పట్టణవాసులు, వివాహితులు మరియు అవివాహితులు, చదువుకుంటున్న మరియు చదువు ఆపేసిన కిశోరబాలలు– మొత్తం 253 మిలియన్ల కిశోరబాలల కోసం ఈ కార్యక్రమం చేపట్టారు.**

జనాభా లెక్కలు 2011 ప్రకారం భారత దేశంలో 10–19 సంవత్సరాల మధ్య కౌమార దశలోని పిల్లలు 253 మిలియన్ల మంది ఉన్నారు. వీరి సంఖ్య మన దేశపు మొత్తం జనాభాలో ఐదో వంతు కన్నా కొద్దిగా ఎక్కువ. ఆరోగ్యవంతులైన వయోజనులుగా మారేం దుకు కావాల్సిన పోషకాహారం, విద్య, సలహా సంప్రదింపులు (కౌన్సిలింగ్) మరియు మార్గదర్శకత్వం అవసరమైన ఒక తాత్కాలిక దశలో ఉన్న పిల్లలు ఈ వయసు వర్గంలో ఉంటారు. అధిక ఆర్థికాభివృద్ధికి ఈ వర్గం జనాభా సంఖ్య దోహదపడుతుందని భావిస్తే, వారి చదువు, ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం ఉపయోగకారిగా ఉంటుంది.

మంచి ఆరోగ్యం పొందడంపై కౌమార దశలోని పిల్లల ఆలోచనలను ప్రభావితం చేయాల్సిన ప్రాముఖ్యతను భారత ప్రభుత్వం గుర్తించింది. భారతదేశం యొక్క సంపూర్ణ ఆరోగ్యం, మరణాలు, అనారోగ్యం, జనాభా పెరుగుదల విధానాలను నిర్ణయించడంలో ఈ వయసు వర్గంవారి ఆరోగ్య పరిస్థితి కీలకం. కాబట్టి, కౌమార పునరుత్పత్తి మరియు లైంగిక ఆరోగ్యంపై పెట్టే పెట్టుబడి వల్ల కొంచెం ఆలస్యంగా వివాహం చేసుకోవడం, చిన్నవయసులోనే గర్భధారణ సంఘటనలను తగ్గించడం, గర్భనిరోధకాల అవసరాలను తెలుసుకోవడం, లైంగిక సంక్రమణ వ్యాధులు మరియు ఎయిడ్స్ (హెచ్.ఐ.వి) వ్యాప్తిని తగ్గించడం వంటి ప్రయోజనాలు కలుగుతాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఆరోగ్యవంతులైన కిశోరబాలలు ఒక ముఖ్యమైన వనరుగా ఉండనున్నారు. దీంతో భారతదేశం తన యువ జనాభావల్ల కలిగే ప్రయోజనాలను పొందడానికి వీలవుతుంది.

## రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం (ఆర్.కె.ఎస్.కె)

టీనేజర్ల జనాభా సంపూర్ణ వికాసం కోసం ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2014 జనవరి 7న, రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమాన్ని (ఆర్.కె.ఎస్.కె) ప్రారంభించింది. అట్టడుగు మరియు పేద వర్గాలకు చెందినవారిపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, స్త్రీలు మరియు పురుషులు, గ్రామీణులు మరియు పట్టణవాసులు, వివాహితులు మరియు అవివాహితులు, చదువుకుంటున్న మరియు చదువు ఆపేసిన కిశోరబాలలు– మొత్తం 253 మిలియన్ల కిశోరబాలల కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. భారతదేశంలోని కిశోరబాలల ఆరోగ్య కార్యక్రమం కేవలం లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబంధించిన అంశాలకే పరిమితం కాకుండా ఆర్.కె.ఎస్.కె దీని పరిధిని పెంచింది. పోషకాహారం, గాయాలు, హింస

**డా. సుష్మా దురేజా,** డిప్యూటీ కమిషనర్, కౌమార బాలల ఆరోగ్య విభాగం, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ. E-mail: sushmadureja@gmail.com

(లైంగిక పరమైన హింసతో పాటు), అంటువ్యాధులు కాని వ్యాధులు, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను ప్రస్తుతం కిశోరబాలల ఆరోగ్య కార్యక్రమంలో చేర్చారు. ఆరోగ్యాభివృద్ధి విధానమే ఈ కార్యక్రమం ప్రధాన బలంగా ఉంటుంది. దీని కోసం ఇప్పటికే ఉన్న ఆసుపత్రుల ద్వారా సేవలను అందిస్తూ, వ్యాధుల నివారణకు కృషి చేయనున్నారు. అదే విధంగా, కిశోరబాలలను వారి స్వంత పరిసరాలు, అంటే పాఠశాలలు, కుటుంబాలు మరియు సంఘాలలో సంఘటితం కావడానికి కూడా ఈ మార్పు తోడ్పతుంది. కౌన్సిలర్లు మరింత ఎక్కువ మందిని కలుసుకోవడం, ప్రత్యా మ్నాయ పరిష్కార ఆధారిత కౌన్సిలింగ్, సామాజిక మరియు ప్రవర్తనల పరివర్తనల వివరాలను తెలియచేయడం, మరియు స్నేహపూర్వకమైన కిశోరబాలల ఆరోగ్య వైద్య కేంద్రాలను అన్ని సంరక్షణ స్థాయిలలో బలోపేతం చేయటం వంటివి ఈ కార్యక్రమం యొక్క ముఖ్యమైన సాధనాలు.

వారి వారి స్వంత నిర్ణయాలు తీసుకోవడానికి కావాల్సిన అధికారం లేదా తెలివితేటలు కిశోరబాలల్లో తరచూ ఉండదు. ఆర్.కె.ఎస్.కె ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇందులో తల్లిదండ్రులను మరియు స్థానిక సమాజాన్ని కూడా కలుపుకుంటుంది.

కిశోరబాలల వివిధ అవసరాలను తీర్చడానికి వీలుగా ప్రస్తుతమున్న ప్రజారోగ్య వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడంపై దృష్టి పెట్టారు. దీని ప్రకారం, నివారణ, అభివృద్ధి, ఆరోగ్యం మరియు కౌన్సిలింగ్ సేవలు, ఆసుపత్రి సమయంలో కిశోరబాలలకు, వివాహితులకు, అవివాహితులకు, బాల బాలికలకు ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ స్థాయి సంరక్షణకు సంబంధించి సాధారణ పరీక్షలు వంటి సేవలు అంద చేయడం జరుగుతుంది.

**ఆర్.కె.ఎస్.కె కార్యక్రమం క్రింద చేపట్టిన చర్యలు**

**(ఎ) సామాజిక చర్యలు :**

- సమస్థాయి విద్య (పీర్ ఎద్యుకేషన్ –పి.ఇ)
- కిశోరబాలల ఆరోగ్య దినోత్సవం
- ప్రతి వారం నిర్వహించే ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమం (డబ్ల్యు.ఐ.ఎఫ్.ఎస్)
- రుతుక్రమంలో పరిశుభ్రత పథకం

**సమస్థాయి విద్య :**

ఆర్.కె.ఎస్.కె కార్యక్రమంలో ఇది ప్రధాన భాగం. ఆర్.కె.ఎస్.కె కార్యాచరణ మేరకు, ఒక్కో గ్రామానికి లేదా ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక్కో గ్రామంలో నలుగురు సమస్థాయి బోధకులు, అంటే ఇద్దరు పురుషులు మరియు ఇద్దరు మహిళలను ఎంపిక చేస్తారు. ఈ నలుగురిలో, గ్రామంలోని బడిలో చదువుకుంటున్న టీనేజర్ల నుండి ఒక మగ మరియు ఒక ఆడ సమస్థాయి బోధకులను మరియు బడికి వెళ్లని వారి నుండి మిగిలిన ఇద్దరిని (వీలయినప్పుడు) ఎంచు కుంటారు.

ప్రతి స్త్రీ మరియు పురుష సమస్థాయి బోధకులు ఈ క్రింద పేర్కొన్న పనులు చేపట్టాల్సి ఉంటుంది.

– వారి వర్గానికి చెందిన 15 నుండి 20 మంది బాలురు మరియు బాలికలతో వేర్వేరు గ్రూపులు ఏర్పాటు చేయడం. పాఠ్యప్రణాళిక మరియు క్రీడల వివరాలతో కూడిన ఒక పి.ఇ కిట్ సహాయంతో వారానికి ఒకటి లేదా రెండు గంటల పాటు వారికి తరగతులు నిర్వహించడం.

–కిశోరబాలల ఆరోగ్య దినోత్సవంలో పాల్గొని, దాని గురించి కిశోరబాలలు లేదా యువతకు వివరాలు తెలియచేయడం మరియు బోధించడం వారి తల్లిదండ్రులను కూడా ఇందులో భాగస్వాములను చేయడం.

– ఆరోగ్య పరీక్షల నిమిత్తం స్నేహపూర్వకమైన కిశోరబాలల ఆరోగ్య కేంద్రాలు (ఎ.ఎఫ్.హెచ్.సిలు) లేదా కిశోరబాలల హెల్ప్‌లైన్ మరియు కిశోరబాలల ఆరోగ్య దినోత్సవం గురించి వారికి వివరించడం.

**కిశోరబాలల ఆరోగ్య దినోత్సవం:**

కిశోరబాలలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, వాటి ప్రాముఖ్యత మరియు వాటిని పరిష్కరించాల్సిన ఆవశ్యకత గురించి టీనేజర్లు, వారి తల్లిదండ్రులు మరియు ఇతర సంరక్షకులకు తెలియ చేసేందుకు ప్రతి గ్రామంలో మూడు నెలల కొకసారి ఈ ఆరోగ్య దినోత్సవాన్ని ఏర్పాటు చేస్తారు. అందుబాటులో ఉన్న స్నేహ పూర్వకమైన కిశోరబాలల ఆరోగ్య సేవలను కూడా ఈ కార్యక్రమం తెలియచేస్తుంది.

**ప్రతి వారం నిర్వహించే ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమం (డబ్ల్యు.ఐ.ఎఫ్.ఎస్) :**

బాల్యం నుంచి యుక్తవయసులోకి మారే మధ్య సమయమే కౌమార దశ. ప్రతి వ్యక్తిలో మానసిక–సామాజిక, ప్రవర్తన మరియు లైంగిక పరిపక్వతకు దారితీసే వేగవంతమైన శారీరక, జీవ మరియు హార్మోన్ల మార్పులు ఈ దశలో చోటుచేసుకుంటాయి.

ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే ఈ మార్పు దశలో పౌష్టికాహారం ముఖ్యంగా ఐరన్ అవసరం పెరుగుతుంది.

పౌష్టికాహార లోపం మరియు ఐరన్ తక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే రక్తహీనత ఒక సర్వసాధారణమైన ప్రజారోగ్య సమస్య. ఈ సమస్య కేవలం గర్భవతులు, పసిపిల్లలు మరియు చిన్న పిల్లల్లోనే కాకుండా కౌమార దశలోని పిల్లలలో కూడా కనిపిస్తుంది. భారతదేశంలో రక్తహీనత ప్రధానంగా ఐరన్ లోపం వలన వస్తుంది. నేడు దేశంలో

శరవేగంగా వ్యాప్తి చెందుతున్న పోషకాహార లోపం రుగ్మత ఇది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక-3 మరియు జాతీయ పోషకాహార పర్యవేక్షణ సంస్థ సర్వే మేరకు, బాలికలలో (హెచ్.బి<12g%) మరియు బాలురలో (హెచ్.బి<13g%) చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా, త్వరగా చోటుచేసుకునే శారీరక ఎదుగుదల మరియు బహిష్టు సమయంలో రక్తస్రావం వలన కౌమార దశలోని అమ్మాయిలు రక్తహీనతకు గురవుతుంటారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక-3 ప్రకారం, 15-19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 56 శాతం మంది కిశోర బాలికలు మరియు 30శాతం కిశోర బాలలు ఏదో ఒక రూపంలో రక్తహీనతతో బాధపడుతుంటారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక-3 ప్రకారం, 39శాతం కన్నా ఎక్కువ కిశోరబాలురుల్లో (15-19 సంవత్సరాలు) రక్తహీనత స్వల్పంగా ఉండగా, 15శాతం మంది స్వల్పంగాను 2శాతం మంది తీవ్ర రక్తహీనతతో బాధపడు తుంటారు. అదే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక-2 అధ్యయనంలో 15-19 సంవత్సరాల వయసు మహిళలలో రక్తహీనత శాతం 41శాతం, 18 శాతం మరియు రెండు శాతంగా ఉన్నట్లు తేలింది. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితిలో పెద్ద మార్పేమీ లేదన్నది ఈ సంఖ్యలను బట్టి తెలుస్తోంది. భారతదేశంలో 12-13 సంవత్సరాల వయసు పిల్లల్లో రక్తహీనత సమస్య అత్యధికంగా ఉన్నట్లు నివేదికలు చెప్తున్నాయి. అయితే అమ్మాయిలు సాధారణంగా ఈ వయస్సులోనే రజస్వల అవుతారు.

## ఐరన్ లోపంవల్ల కలిగే రక్తహీనత-ఇబ్బందులు

ఐరన్ లోపంవల్ల కలిగే రక్తహీనత వల్ల కణజాలాలకు ఆక్సిజన్ రవాణాపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దాంతో పనిసామర్థ్యం మరియు శారీరక పనితీరు తగ్గిపోతుంది.

కౌమార దశలో ఐరన్ లోపం రక్తహీనత శారీరక ఎదుగుదల మందగించడం, సంజ్ఞాత్మక అభివృద్ధి తక్కువగా ఉండటం, శారీరక దారుఢ్యం తగ్గిపోవడం మరియు రోజువారీ విధులలో పనితీరు క్షీణించడం, ఏకాగ్రత సన్నగిల్లడం వంటి వాటికి దారి తీస్తుంది.

కిశోరబాలికల్లో ఐరన్ లోపం మొత్తం జీవిత చక్రాన్నే ప్రభావితం చేస్తుంది. రక్తహీనత ఉన్న అమ్మాయిలలో గర్భం దాల్చడానికి ముందు ఇనుము నిల్వలు తక్కువగా ఉంటాయి. కడుపులో పెరుగుతున్న పిండానికి అనుగుణంగా శరీరంలో ఐరన్ నిల్వలను పెంచుకోవడానికి గర్భధారణ సమయం సరిపోదు.

ఐరన్ లోపం ఉన్న కౌమార దశలోని అమ్మాయిలకు తొమ్మిది నెలలు నిండడానికి ముందే కాన్పు అయ్యే అవకాశం ఎక్కువ. పుట్టే పిల్లలు కూడా తక్కువ బరువుతో పుడతారు. కాబట్టి రక్తహీనత నివారణకు ఐరన్-ఫోలిక్ యాసిడ్ ప్రత్యామ్నాయాలను క్రమం తప్పకుండా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉంది.

వివిధ అధ్యయనాలు చెబుతున్నదారిన ప్రకారం 100 ఎం.జి ఐరన్ మరియు 500 మైక్రోగ్రాములు ఫోలిక్ యాసిడ్‌ను ప్రతి వారంలో ఏదో ఒక రూపంలో తీసుకోవడం వలన కౌమార దశలోని పిల్లల్లో రక్తహీనతను గణనీయంగా తగ్గించవచ్చు.

దేశంలో కౌమార దశలో రక్తహీనత అనేది ఒక క్లిష్టమైన ప్రజారోగ్య సమస్యగా మారడాన్ని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గుర్తించింది. శాస్త్రీయ అధ్యయనాల ద్వారా వెల్లడైన అనుభవపూర్వకమైన రుజువుల ఆధారంగా ఈ మంత్రిత్వ శాఖ కౌమార దశలోని పిల్లలకు ప్రతి వారం నిర్వహించే ఇనుము మరియు పోలిక్ యాసిడ్ భర్తీ (డబ్ల్యు.ఐ.ఎఫ్.ఎస్) కార్యక్రమానికి అనుగుణంగా మార్గ దర్శకాలను రూపొందించింది.

## లక్ష్యం:

కిశోరబాలల జనాభా (10-19 సంవత్సరాల వయసు)లో పోషకాహార రక్తహీనత ప్రాబల్యాన్ని మరియు తీవ్రతను తగ్గించేందుకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, 2012లో ప్రతి వారం నిర్వహించే ఐరన్ మరియు పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని (డబ్ల్యు.ఐ.ఎఫ్.ఎస్) ప్రారంభించింది.

## నిర్దేశిత వర్గాలు:

దేశంలోని 11.2 కోట్ల కౌమార దశలోని వారందరికీ లబ్ది చేకూరేలా, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని రెండు నిర్దేశిత వర్గాల కోసం ప్రతి వారం నిర్వహించే ఇనుము మరియు పోలిక్ యాసిడ్ భర్తీ కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతోంది.

ఎ) బడికి కిశోర బాలికలు, బాలురు మరియు ప్రభుత్వ లేదా మునిసిపల్ పాఠశాలల్లో ఆరు నుండి 12వ తరగతి చదువుతున్న పిల్లలు.

బి) చదువు నిలిపివేసిన కిశోర బాలికలు.

వివాహితులైన గర్భవతులు కాని కిశోర బాలికలు కూడా డబ్ల్యు.ఐ.ఎఫ్.ఎస్ కార్యక్రమం పరిధిలోకి వస్తారు. ఈ అమ్మాయిలలో గర్భధారణకు ముందు ఐరన్ నిల్వలు పెంచేందుకు మరియు గర్భంతో ఉన్న కిశోరబాలికల్లో రక్తహీనతను తగ్గించేందుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. ప్రస్తుత విధానం ప్రకారం, గర్భవతి కాకముందు మరియు ప్రసవానంతరం సంరక్షణకు సంబంధించిన ప్రస్తుత మార్గదర్శకాల మేరకు, గర్భంతో ఉన్న మరియు పిల్లలకు పాలిచ్చే కౌమార దశలో ఉన్న తల్లులకు ఐ.ఎఫ్.ఎ ప్రత్యామ్నాయాలు ఇస్తారు. లేదా రక్తహీనతకు చికిత్స చేస్తారు.

**టీనేజ్ పిల్లలలో రక్తహీనతను తగ్గించేందుకు ప్రణాళిక :**

- నిర్ణీత రోజు ప్రాతిపదికన ఫోలిక్ యాసిడ్ 500 మిల్లీ గ్రాములు వారానికి ఒక రోజు చొప్పున 100 మిల్లీ గ్రాముల మోతాదులో అదనపు ఫోలిక్ యాసిడ్ మాత్రలు.
- కడుపులో క్రిములు, పరాన్న జీవులు వంటి వాటిని పోగొట్టడానికి 6 నెలల కొకసారి ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రలు.
- కొద్దిపాటి / తీవ్రమైన రక్తహీనతకు సంబంధించి నిర్దేశిత వర్గాలను పరీక్షించడం మరియు ఇటువంటి కేసులను సరైన ఆరోగ్య కేంద్రానికి సూచించడం.
- సరైన ఆహారం తగినంతగా తీసుకోవడం గురించి మరియు పేగు పురుగులు రాకుండా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం మరియు సలహాలు ఇవ్వడం.

**గ్రామీణ కిశోర బాలికల్లో రుతుక్రమం పరిశుభ్రత పెంపొందించే పథకం**

కౌమార దశలోని అమ్మాయిలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్న నిర్దుష్ట సూచనతో, గ్రామీణ ప్రాంతాలలోని 10-19 సంవత్సరాల మధ్య వయసులోని కిశోర బాలికల్లో రుతుక్రమము పరిశుభ్రత పెంపొందించే పథకాన్ని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టింది.

**ఈ పథకం ప్రధాన లక్ష్యాలు :**

1. రుతుక్రమం పరిశుభ్రత గురించి కిశోర బాలికల్లో అవగాహన పెంపొందించడం.
2. గ్రామీణ ప్రాంతాలలోని కిశోర బాలికలకు నాణ్యమైన సానిటరీ నాప్‌కిన్లు సులభంగా, ఎక్కువగా అందుబాటులో ఉండేలా చూడడం. మరియు అమ్మాయిలు వాటిని వాడేలా చేయడం.
3. పర్యావరణ అనుకూల పద్ధతిలో సానిటరీ నాప్‌కిన్స్‌ను సురక్షితంగా పారేయడం.

ఈ పథకం మేరకు, ఎన్.ఆర్. హెచ్.ఎం బ్రాండ్ 'ఫ్రీడేస్' క్రింద ఆరు సానిటరీ నాప్‌కిన్ల ప్యాక్‌ను తయారుచేస్తారు. గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్య కర్తలు (ఆశా) గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆరు న్యాప్‌కిన్లు ఉన్న ఈ ప్యాక్‌ను ఆరు రూపాయలకు కిశోర బాలికలకు విక్రయి స్తారు. అంతేకాకుండా, ఆశా వర్కర్లు పాఠశాలలు, మరియు వసతి గృహాలకు కూడా వెళ్లి అమ్మాయిలకు న్యాప్‌కిన్ల ప్యాక్‌లను విక్రయిస్తారు. ఒక్కో ప్యాక్ విక్రయంపై ఆశా వర్కర్‌కు ఒక రూపాయి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వడంతో పాటు నెలకు ఒక ప్యాక్‌ను ఉచితంగా ఇస్తారు.

**బి) సౌకర్యాల ఆధారిత చర్యలు :**

- ప్రస్తుతమున్న స్నేహపూర్వకమైన కిశోర బాలల ఆరోగ్య కేంద్రాలను (ఎ.ఎఫ్.హెచ్.సిలు) బలోపేతం చేయడం.
- ఇలాంటి కేంద్రాలను మరిన్ని నూతనంగా ఏర్పాటు చేయడం.
- ఈ ఎ.ఎఫ్.హెచ్.సిలలో పనిచేసే వారికి (సర్వీస్ ప్రొవైడర్) నిరంతర శిక్షణ ఇవ్వడం.

స్నేహపూర్వకమైన కిశోర బాలల ఆరోగ్య కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన కార్యకర్తలు సలహా, సంప్రదింపులు మరియు నివారణ సేవలను అందచేస్తారు. ఈ సేవలను ఖచ్చితమైన సిఫార్సులతో నిర్ధారిత రోజులు మరియు నిర్ధారిత సమయంలో ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ సంరక్షణ దశలలో అందచేయడం జరుగుతుంది. అందచేసే సేవల వివరాలను గోప్యంగా ఉంచుతారు.

ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు మరియు వైద్యశాలేతర గర్భనిరోధక మాత్రలు వంటివి కూడా ఈ వైద్యశాలలో కిశోర బాలికల కోసం అందుబాటులో ఉంటాయి.

పోషకాహారం, యవ్వనం తొలి దశ ఆర్.టి.ఐ(పునరుత్పాదక సంబంధ ఇన్ఫెక్షన్లు మరియు మూత్ర సంబంధ ఇన్ఫెక్షన్లు/ యూటీఐల నివారణ మరియు గర్భనిరోధకం, వివాహం మరియు గర్భధారణ వీలైనంత ఆలస్యం చేయడం వంటి ముఖ్యమైన ఆరోగ్య సంబంధిత అంశాల గురించి ప్రత్యేకమైన కౌన్సిలర్లు కిశోర బాలికలకు సలహా, సంప్రదింపులు ఇస్తారు.

సెప్టెంబర్, 2015 నాటికి, దేశవ్యాప్తంగా 7,174 ఎ.ఎఫ్.హెచ్.సిలు పనిచేస్తున్నాయి. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణ మరియు ఆర్.టి.ఐ/యూటీఐ రోగులకు చికిత్స చేసేందుకుగాను ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ కేంద్రాలతో (ఐ.సి.టి.సి) ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.

మొత్తం మీద, దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే టీనేజ్ పిల్లలను ఆరోగ్యవంతులైన మరియు ఉత్పాదక వయోజనులుగా మార్చేందుకు గాను పైన పేర్కొన్న రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్.కె.ఎస్.కె) కింద చేపట్టే చర్యలు ఎంతో కీలకమని చెప్పక తప్పదు. ■

**మహిళల భద్రత**

తెలంగాణ పోలీసు విభాగం ఒక కొత్త సేవను ప్రారంభించింది. హైదరాబాద్ నగరంలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు భద్రత కల్పిస్తూ 9969777888 నంబరును ప్రారంభించారు. టాక్సీ లేదా ఆటో ఎక్కేముందు మహిళ దాని నంబరును ఈ నంబరుకు యస్‌యంయస్ చేస్తే వెంటనే ఆన్‌లైన్ రశీదు వస్తుంది. పోలీస్ వారు జిపిఆర్‌యస్ విధానంలో ఈ వాహనం గమ్యం చేరేంత వరకు గమనిస్తారు.

# అభివృద్ధికి సోపానాలు: హెచ్ఐవీ కార్యక్రమం నుంచి కొన్ని పాఠాలు




**ఎయిడ్స్ వంటి అసాధారణ మహమ్మారికి అసాధారణ నియంత్రణ కార్యక్రమం అవసరం ఉంది. హెచ్ఐవీపై పోరులో తీసుకున్న చర్యలు, అవలంభించిన విధనాలు ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలకు కూడా ఎన్నో పాఠాలు నేర్పిస్తాయి. అయితే ఎన్ని విజయాలను సాధించినప్పటికీ ఇంకా అనేక రంగాల్లో సాధించాల్సింది మిగిలే ఉంటుంది.**

హెచ్ఐవీ జాతీయ అంచనాలు 2015, ప్రకారం దేశంలో 21.17 లక్షల మంది వ్యాధిగ్రస్థులున్నారు. ఈ లెక్కల ప్రకారం ప్రపంచంలో హెచ్ఐవీతో బాధపడుతున్న దేశాల్లో మనది మూడో స్థానంలో ఉంది. 1987లో చెన్నైలో తొలిసారిగా హెచ్ఐవీ కేసు బయటపడిన నాటి నుంచి భారత్ అసాధారణ రాజకీయ చిత్తశుద్ధితో, రాబోయే సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అత్యావశ్యకంగా స్పందించింది. ఈ ఏక దృష్టి, అంకితభావం భారత్ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైందిగా తీర్చిదిద్దింది. క్షయ, మలేరియా, కుష్టువ్యాధులతో పోల్చితే హెచ్ఐవీ మహమ్మారి సృష్టించిన నష్టం తక్కువే అయినా ఆ వ్యాధికి ఇచ్చిన నిరంతర ప్రాధాన్యత, రాజకీయ చిత్తశుద్ధి కారణంగా కాలానుగుణంగా నాయకగణం మారినప్పటికీ ప్రభావంతంగా నియంత్రించడం సాధ్యమైంది. దీని ఫలితంగా వ్యాధి వ్యాప్తి, ఇన్ఫెక్షన్ రేటు గణనీయంగా తగ్గుముఖం పట్టింది. గత దశాబ్దిలో 0.41 శాతం ఉండగా అది 2015 నాటికి 0.25శాతానికి పడిపోయింది.

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం ఇప్పటి వరకు మూడు పంచవర్ష ప్రణాళికలను దాటి నాలుగో దశలోకి ప్రవేశించింది. ప్రతి జాతీయ కార్యక్రమం దశలోనూ హెచ్ఐవీ నియంత్రణను తాజా స్థితికి అనుగుణంగా మెరుగుపర్చడం జరిగింది.

భారతదేశ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం (ఎన్ఏసీపీ) వ్యాధి నియంత్రణకు సుస్పష్టమైన మార్గదర్శకాలతో ఒక బలమైన పునాదిని వేసింది. ఈ మార్గదర్శకాలే తరువాతి సంవత్సరాల్లో జాతీయ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో సంస్థాగతంగా బలోపేతం కావడానికి చోదకశక్తిగా పనిచేశాయి. ఈ మార్గదర్శకాల్లో హక్కులు, సమానత్వం, సమీకృతం, బహుళ రంగాల ప్రతిస్పందనతో పాటు అట్టడుగుస్థాయిలోని నిరుపేదలైన వ్యాధిగ్రస్థులకు కలిగించిన గౌరవం, హుందాతనం గురించి తప్పకుండా విశ్లేషించుకోవాల్సి ఉంటుంది.

హెచ్ఐవీకి సంబంధించిన అనేకానేక అంశాలను పరిశీలించడానికి వికేంద్రీకృత దృక్పథాన్ని అవలంభించాలి. రాష్ట్ర స్థాయిలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థలను (ఎస్ఏసీఎస్) ముందుగానే ఏర్పాటు చేయడం జరిగింది. హెచ్ఐవీ వ్యాధి పట్టణ ప్రాంతాల నుంచి

**అల్కా నారంగ్,** ఐక్యరాజ్యసమితి అభివృద్ధి ప్రాజెక్టు (UNDP) **ఎంజెలా చౌదరి,** స్వస్తి, స్వచ్ఛంద సేవా సంస్థ
E-mail: alka.narang@undp.org

గ్రామీణవాసాలకు వ్యాపిస్తున్న తరుణంలో నియంత్రణ కోసం మరింతగా వికేంద్రీకరిస్తూ జిల్లా స్థాయి ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ఏర్పాటుతో పాటు ఈశాన్య ప్రాంత నియంత్రణ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకున్నారు. అందుకోసం అరుదైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ వనరుల లేమి వంటి సవాళ్లకు పరిష్కారాలను కనుగొనే దిశగా కృషి జరిగింది.

హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమంలో అత్యంత కీలకమైన అంశాల్లో ముఖ్యమైంది సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, లింగ మార్పిడి చేసుకున్నవారు, మాదక ద్రవ్యాలను ఇంజెక్షన్ల రూపంలో తీసుకొనే వారిని సాంకేతికంగా కీలక జనాభాగా భావించడం జరిగింది. హెచ్ఐవీ బారిన పడే అవకాశం అధికంగా ఉన్న ఇలాంటి కీలక జనాభా విషయంలో దేశం ఒక నిర్ణయాత్మకం విధానాన్ని అవలంభించింది. అప్పటికే ఉన్న జాతీయ న్యాయవ్యవస్థ పరిమితులను మించి వీరికి సమాన హక్కులు కల్పించడంలో విజయం సాధించింది. వీరి భవిష్యత్తును వీరే నిర్దేశించుకునేలా నిర్ణయాత్మక శక్తిగా తయారు చేస్తూ ఎయిడ్స్ నియంత్రణలో వీరికి కీలక పాత్ర ఇవ్వడమే కాకుండా అందులో భాగస్వాములను చేయడం జరిగింది. ఇలాంటి బాధిత సమూహాలకు విశిష్ట సేవలు అందించడంతో పాటు అందులో మరీ అత్యవసరమైన వారి పట్ల తగిన శ్రద్ధ తీసుకోవడం జరిగింది. ఈ సమూహాలను హెచ్ఐవీ నియంత్రణలో భాగస్వాములను చేయడానికి ఇచ్చిన 'మన కోసం మనమే' నినాదం ఒక మంత్రంలా ప్రతిధ్వనించింది. ఇలాంటి బాధిత సమూహాల సామర్థ్యాలను పెంపొందిం చడానికి, వారికి సాధికారత కల్పించడానికి, నిర్ణయాత్మక ప్రక్రియలో భాగస్వాములను చేయడానికి కూడా ప్రయత్నాలు జరిగాయి. ఈ దిశగా ఈ సమూహాలను బలోపేతం చేసే వ్యవస్థల ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రభుత్వ వ్యూహాత్మక దృక్పథంతో అనేక రంగాలతో సమ్మిళితమైన, సంక్లిష్టమైన హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమం శరవేగంగా ముందుకు సాగింది.

ఈ బహుళ రంగాల దృక్పథం అత్యంత సంక్లిష్టంగా తలెత్తే సవాళ్లను ఎదుర్కోవడంలో కీలక భూమిక పోషించింది. హెచ్ఐవీ నియంత్రణలో అనేక రంగాలను భాగస్వాములను చేయాలని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం లోనే అత్యున్నతస్థాయి నాయకత్వం ముందుగానే అర్థం చేసుకున్నారు. ఈ అంశాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ విధానంలో పేర్కొనడమే కాకుండా దాదాపు ఇరవై రెండు మంత్రిత్వశాఖలు అందులోనూ గ్రామీణాభివృద్ధి, కార్మిక, మహిళా శిశు అభివృద్ధి, మానవ వనరులు, సామాజిక న్యాయం, సాధికారత వంటి కీలక మంత్రిత్వశాఖలను భాగస్వాములను చేస్తూ అమలు చేయడం జరిగింది. 2005లో ఎయిడ్స్ నియంత్రణకి జాతీయ మండలిని ఏర్పాటు చేశారు. ఈ మహమ్మారిని ఎదుర్కొన డానికి వివిధ రంగాలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ఎయిడ్స్ నియంత్రణ జతీయ మండలిలో వివిధ మంత్రిత్వశాఖలకు ప్రాతినిథ్యం కల్పించారు. ఇక ఎయిడ్స్ నియంత్రణను మరింత వేగవంతం చేయడానికి తాజాగా నాలుగో దశలో వ్యూహాత్మకంగా ప్రధాన జనజీవన స్రవంతిని, వివిధ రంగాల నుంచి భాగస్వాములను చేర్చుకోవడం జరిగింది. ఈ వ్యూహాత్మక చర్యలతో హెచ్ఐవీ నియంత్రణలో ఇతర ప్రభుత్వ విభాగాలు, శాఖలతో పాటు ప్రయివేటు భాగస్వామం మరింతగా పెరిగింది. ఉదాహరణకి, వివిధ మంత్రిత్వశాఖల ద్వారా హెచ్ఐవీతో బాధపడేవారికి సామాజిక భద్రతా పథకాలను అందించడం జరుగు తోంది. హెచ్ఐవీ నియంత్రణను ప్రధాన స్రవంతిలోకి తీసుకొని రావడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ మరో పద్నాలుగు కేంద్ర మంత్రిత్వశాఖలతో అవగాహన రూపంలో ఒప్పందాలపై సంతకాలు చేయడం జరిగింది.


హెచ్ఐవీ నియంత్రణలో జరుగుతున్న అభివృద్ధి అంశాల్లో ఆసక్తి పెంపొందించడానికి రాజకీయ మద్దతు కూడగట్టడానికి నిరంతర రాజకీయ కృషి కీలకంగా మారింది. హెచ్ఐవీపై పోరులో దేశంలోని అన్ని స్థాయిల విధాన నిర్ణేతలు, రాజకీయ నాయకుల నుంచి సమగ్రమైన, సంపూర్ణ మద్దతు లభించింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలికి అన్ని రాజకీయ పార్టీల నుంచి అనూహ్యమైన మద్దతు లభించింది. ఎయిడ్స్ నియంత్రణ కోసం జాతీయ మండలి ఏర్పాటు, హెచ్ఐవీ విధాన నిర్ణయాలను ప్రభావంతం చేయడానికి పార్లమెంటరీ కమిటీ, దీనికి పంచ వర్ష ప్రణాళికలో భాగస్వామ్యం కల్పించడం వంటి చర్యలు హెచ్ఐవీ లేదా ఎయిడ్స్‌పై పోరాటం చేయడంలో భారత ప్రభుత్వ చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతున్నాయి. కేవలం భాగ స్వాములు కావడమే కాకుండా, అనేకానేక మార్గాల్లో క్రియాశీల ఆచరణాత్మక చర్యలు వ్యాధి నియంత్రణకు తోడ్పడ్డాయి.

ఇక వ్యూహాత్మక సమాచారంలో పర్యవేక్షణ, మూల్యాంకనం, నిరంతర నిఘా, పరిశోధన వంటివి కీలక పాత్ర పోషిస్తూ సకారాత్మక కార్యక్రమంగా ఎయిడ్స్ నియంత్రణ జాతీయ కార్యక్రమాన్ని తీర్చిదిద్దాయి. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి హెచ్ఐవీ నిఘా వ్యవస్థ (HSS)ని ఏర్పాటు చేసి ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన హెచ్ఐవీ నిఘా వ్యవస్థగా తీర్చి దిద్దింది. దేశంలోని వివిధ గ్రూపులు, భౌగోళిక ప్రాంతాల్లో హెచ్ఐవీ వ్యాప్తిని గమనిం చడానికి ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమానికి ఈ హెచ్ఐవీ నిఘా వ్యవస్థ ఎంతగానో దోహ దపడింది. వీటితో పాటు ప్రవర్తనాపరమైన నిఘా వ్యవస్థ (BSS)ను, సమగ్రమైన జీవ మరియు ప్రవర్తనా నిఘా వ్యవస్థ వంటి అనేక

చర్యలు కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి సహాయ పడ్డాయి.

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి.. విజయాలు, పరాజయాల నుంచి నేర్చుకుంటూ తదనుగుణంగా ప్రయోగాత్మకంగా అమలు చేయాలని బలంగా విశ్వసించింది. అందులో భాగంగా, జ్ఞాన నిర్వహణ, అధ్యయనంపై దృష్టి పెట్టడంతో దాన్నుంచి ఎన్నో ఫలితాలు లభించాయి. ఇవి విధాన రూపకల్పనకు హెచ్ఐవీ నియంత్రణ కార్య క్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉపయోగపడ్డాయి. దేశవ్యాప్తంగా అధ్యయన కేంద్రాలను, చక్కటి ఆచరణాత్మక కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సభలు, సమావేశాలు, వర్క్‌షాపులు, ఈ-ఫోరమ్‌లు, సెమినార్లు ఏర్పాటు చేస్తూ ఎయిడ్స్ నియం త్రణలో నిరంతరం జ్ఞాన సంచయానికి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వెసులు బాటు కల్పించింది. అందువలన, క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరిస్తూ హెచ్ఐవీ నియంత్రణ విధాన రూపకల్పనలో నాణ్యత సాధించడం జరిగింది.

హెచ్ఐవీ నియంత్రణకి గ్లోబల్ ఫండ్, గేట్స్ ఫౌండేషన్, వరల్డ్ బ్యాంకు, యూఎన్, డీఎఫ్ఐడి, యుఎస్ఎఐడి వంటి అనేకానేక సంస్థలు నిధులు అందించడానికి ముందుకొచ్చాయి. ఎయిడ్స్ వంటి అసాధారణ మహమ్మారికి అసాధారణ నియంత్రణ కార్యక్రమం అవసరం ఉంది. హెచ్ఐవీపై పోరులో తీసుకున్న చర్యలు, అవలంభించిన విధానాలు ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలకు కూడా ఎన్నో పాఠాలు నేర్పిస్తాయి. అయితే ఎన్ని విజయాలను సాధించినప్పటికీ ఇంకా అనేక రంగాల్లో సాధించాల్సింది మిగిలే ఉంటుంది, ఇతర అంతరాలను భర్తీ చేయాల్సి ఉంది. భారతదేశ కృషి వినూత్నంగా ముందుకు సాగుతూ 2020 నాటికి 90-90-90 లక్ష్యాన్ని సాధించడానికి అనితరమైన అన్వేషణ కొనసాగించాల్సి ఉంది. ■



"ఆత్మ విశ్వాసం ముందు వైకల్యం తెల్లబోయింది"

## యోజన చందా ఆన్-లైన్ లో.

ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్-లైన్‌లో చెల్లించవచ్చు. bharatkosh.gov.in వెబ్ సైట్‌లో పబ్లికేషన్స్ డివిజన్ వారి లింక్‌ను క్లిక్ చేసి సూచనలను అనుసరించి నెట్ బ్యాంకింగ్ /క్రెడిట్ కార్డ్ /డెబిట్ కార్డ్ ద్వారా చందా చెల్లించవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/-, రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ. 610/- వివరాలకు సంప్రదించండి: yojana.telugu@nic.in

## గమనిక

**వ్యాస కర్తలకు సూచన** యోజన మాస పత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్ కాపీని పేజ్ మేకర్ 6.5 లేదా 7 మరియు 'అను 7' ఫాంట్‌లో పంపుతూ వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీ పత్రంతో జత చేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, పుస్తకంగా ప్రచురించలేదనీ పేర్కొనాలి. వ్యాసాలను పేజ్ మేకర్, పిడిఎఫ్ ఫార్మాట్‌లలోనూ, యూనికోడ్‌లో టైప్ చేసి వర్డ్ ఫార్మాట్‌లోనూ, పంపాలి. రచనలు 15వ తేదీ లోపు యోజన కార్యాలయానికి పంపాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వ్యాసకర్తలు గమనించ గలరు.

– సీనియర్ ఎడిటర్, యోజన తెలుగు,
205-రెండవ అంతస్తు, సిజిఓ టవర్స్,
కవాడిగూడ, హైదరాబాద్-500080.

*మీకు తెలుసా?*

## ఇంచియాన్ వ్యూహం.


ఇంచియాన్ వ్యూహం అంటే, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మొత్తం ప్రపంచానికి దివ్యాంగులకు ఆటంకాలు లేని భవిష్యత్తును కల్పించే వ్యూహం. ఈ వ్యూహంలో మొదటగా ప్రాంతీయంగా అంగీకరించిన లక్ష్యాలను అమలు చేస్తారు. కొరియన్ రిపబ్లిక్‌లోని ఇంచియాన్‌లో అక్టోబర్ 29 నుండి నవంబర్ 02, 2012న జరిగిన ఐక్యరాజ్యసమితివారి ఆసియా-పసిఫిక్ ఆర్థిక, సామాజిక మండలి (United Nations' Economic and Social Commission for Asia and Pacific, ESCAP) సమావేశంలో 2013 నుండి 2022 వరకు దివ్యాంగుల దశాబ్దం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సభ్య దేశాలలోని ప్రముఖ దివ్యాంగుల ప్రతినిధులు, వారి సంక్షేమానికి కృషి చేస్తున్న స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. దివ్యాంగులకిచ్చినట్లు చెపుతున్న హక్కులను యదార్ధంగా వారు అనుభవించేటట్లు చేయాలని తీర్మానించారు. పది లక్ష్యాలు – (పేదరికాన్ని తగ్గించి, ఉపాధి అవకాశాలను పెంచడం, రాజకీయాలలోనూ, విధాన నిర్ణయాలలోనూ వారి పాత్రను ప్రోత్సహించాలి, ప్రజా రవాణా, ఇతర సాధారణ సౌకర్యాలు వారికి అందుబాటులో ఉండేలా చూడాలి, సమాజంలో వారి పాత్రను మరింత ప్రోత్సహించి, తగిన రక్షణ కల్పించాలి, వారి వైకల్యాలు అడ్డురాకుండా వుండేటట్లు తగిన విధమగా విద్యా సౌకర్యాలు కల్పించాలి, లింగ వివక్షతకు స్వస్తి చెప్పి, మహిళల సశక్తీకరణ ప్రోత్సహించాలి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు వీరిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి, ఆయా వ్యక్తులకు సంబంధించిన వైకల్య సమాచారం సరిగ్గా ఉండేటట్లు చూడాలి, ఇంచియాన్ తీర్మానాన్ని త్వరగా అమలుచేసేటట్లు చూడాలి మరియు ఈ తీర్మానం అమలుకు ప్రాంతీయ స్థాయిలో ఆట్టడుగు స్థాయి నుండి తగిన యంత్రాంగ ఏర్పాటు.) 67 సూచికలతో ఈ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఉన్న 650 మిలియన్ల మంది దివ్యాంగులకు అందునా అతి పేదవారికి అమలుచేస్తున్న యదార్ధ సంక్షేమ కార్యక్రమాలను గూర్చిన నివేదికను ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి ఈ దశాబ్దం ముగిసే వరకు, అంటే 2022 వరకు ప్రతి సభ్య దేశమూ సమర్పించాలి. దీనికోసం ప్రతి ప్రభుత్వమూ, తన దేశంలో ఉన్న వికలాంగుల సంఖ్యను ఖచ్చితంగా అంచనా వేసి, వారికి అందిస్తున్న సౌకర్యాల గురించి తరచుగా తనిఖీ చేస్తుండాలి. మొత్తం మీద లక్ష్యం ఏమంటే, ఈ ప్రాంతంలోని దివ్యాంగులకు సమాజంలో తగిన గౌరవం దక్కాలి. వారికి మిగతా సాధారణ ఆరోగ్యవంతమైన ప్రజల లాగా పనులు చేసుకోలేరు కనుక, వారికి ప్రత్యేక వసతులు/సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలి. సాధారణ జన జీవన స్రవంతి లో వారు స్వేచ్ఛగా కలిసిపోయి, వారి ప్రతిభను సమాజాభివృద్ధికి లేదా దేశాభివృద్ధికి ఉపయోగపడేలా అవకాశాలు కల్పించాలి. వారికి కావలసింది సానుభూతి కాదు, అవకాశం మాత్రమే!

*36వ పేజీ తరువాయి...*

## సుగమ్యం అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి బాట


పలువురు నిస్సహాయులైన వారిలో కూడా కొత్త ఆశలు నింపింది. అభివృద్ధి చెందిన భవిష్యత్తు భారత దేశపు స్పందన కోసం వేచి ఉంది. ఎలాంటి తేడా లేకుండా వికలాంగులతో సహా మానవులందరికీ సమానమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని చాటేలా అభివృద్ధి మార్గాన్ని సృష్టించి చూపడం ద్వారా స్పష్టమైన సమాధానమివ్వాలి.

జనాభా పెరుగుదల నేపథ్యంలో కొత్తగా తలెత్తే సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కోనేందుకు వీలుగా భారతదేశం అందరకీ అందుబాటులో ఉండాలన్న విశ్వజనీనమైన సిద్ధాంతంతో అనుకూలమైన పరిసరాలను రూపొందించడమే అన్నింటికంటే ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నాం. భారతదేశపు పట్టణాభివృద్ధి క్రమంలో సాన్నిహిత్య సూచిక అభివృద్ధితోబాటు దాని అత్యాధునిక ప్రమాణాల వినియోగంవల్ల అభివృద్ధి గణాంకాలను ఎప్పటికప్పుడు కొలత వేయడానికి వీలుంటుంది. భారతదేశంలో అత్యధిక జనాభా ఉండే పట్టణ శివారు గ్రామాల్లో కూడా సమస్య భావన విస్తరించాలి. మౌలిక వసతులు, సమాచార వ్యవస్థ, పరిసరాలవైపు దృష్టిసారించి వివిధ రుగ్మతులతో నిస్సహాయులైన వారి ప్రవేశానికి దోహదపడే అవకాశాలను, అడ్డుకునే అంశాలను బేరీజువేసుకుందాం. దీంతో వికలాంగులకేగాకుండా అందరికీ అందుబాటులో ఉండేలా మౌలిక వసతులను సృష్టిద్దాం. ఫలితంగా మన సొమ్ము వృధాగా ఖర్చు కాకుండా లాభదాయకమైన పెట్టుబడిగా నిరూపించుకుందాం. అలా భవిష్యత్తులో అందుబాటులో ఉండేలా "సుగమ్య భారత్ అభియాన్" ద్వారా భవిష్య భారత్ నిర్మాణపు కలను సాకారం చేసుకుందాం. ■



ప్రచురణల విభాగం
సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం
వెబ్‌సైట్ : publicationsdivision.nic.in
प्रतिष्ठात्मक
ప్రతిష్టాత్మక
ఇండియా 2016
వార్షిక సంకలనం
ఇప్పుడు ఆన్‌లైన్‌లో కూడ
లభిస్తుంది.
flipkart.com లో కొనండి
www.flipkart.com
'కోబో'లో ఈ-పుస్తకాలు కొనండి
www.kobo.com
भारत 2016
INDIA 2016
MAKE IN INDIA

Publishing date 1st May 2016, Posted on 2-3 May 2016
Yojana (Telugu) May 2016 RNI Regd. No 37729/80 Regd. No. H/HD-663/2015-17


# GANDHIAN LITERATURE




## Now Available For Sale




## మహాత్మాగాంధీ రచనల సంకలనం 100 సంపుటాలు లభ్యమవుతున్నాయి.

కొత్త సంపుటాలు ₹ 100/- | పాత సంపుటాలు ₹ 25/-

**ప్రచురణల విభాగం**
సమాచార ప్రసార మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం
website: publicationsdivision.nic.in

**సేల్స్ ఎంపోరియం**
రూం. నెంబర్ - 204, రెండవ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్,
కవాడిగూడ, హైదరాబాద్ - 500 080.
ఫోన్ : 040-2753 5383
E-mail : bmsehyd@gmail.com


Printed & Published by Mrs. Sadhana Rout, Additional Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India. and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314